మనం జాగరూకతో కనిపెడుతూ వుండాలి. మన దేశంలో అన్ని సరిహద్దులను కూడా రక్షించవలసిన అవసరం ఎంతయినా వున్నదని మనవిచేస్తున్నాను. అంతే గాక, ముఖ్యంగా మన ఆంధ్రప్రదేశ్‌లో వున్న ప్రజానీకానికి నేనొక విజ్ఞప్తి చేయదలచుకున్నాను. మాతృదేశ రక్షణకు, మన స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకొనుటకు ఎటువంటి త్యాగాలకైనా సంసిద్ధంగా వుండాలి. ఈ విషయంలో అన్ని పార్టీలు ఒకే అభిప్రాయంతో వుండాలి. మనసైనికులు ఎన్ని యిబ్బందులకైన జంకక విరోచితంగా మంచుకొండలలో పోరాడుతున్నారు. మన జాతి పౌరుషవంతమైన జాతి, ప్రపంచంలో ఏ సైనికుడూ కూడా భారతీయ సైనికుడితో సరిసమానం కాదు అని రుజువుచేయడమేగాక, మాతృదేశ రక్షణకై వారు చేస్తున్న త్యాగాలకు మనజోహార్లు అర్పించాలి. వారి క్షేమానికి, వారి కుటుంబాల క్షేమానికి మనం యిక్కడ ఎన్ని త్యాగాలకైనా సిద్ధంగావుండాలని మనవిచేస్తూ, ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ పంకా సత్యనారాయణ.—అధ్యక్షా, ఈ తీర్మానాన్ని మా పార్టీ బలపరుస్తున్నది. కాశ్మీర్ సమస్య కాంప్లికేటెడ్‌గా తయారయి, ఇవాళ పాకిస్తాన్ సైన్యంగాని, పాకిస్థాన్ ముసుగుతో కొంతమంది ప్రజావ్యతిరేకులుగాని మన దేశంమీద మాటి మాటికి పడుతున్నారంటే, దానికి కారణం యీ సమస్యను తీసుకువచ్చి యు ఎన్ ఒ. చేతిలో పెట్టటమేనన్నది. మనం యీ సందర్భంలో గుర్తుంచుకోవలసిఉన్నది మన గవర్నమెంట్‌కు ఆంగ్లో అమెరికన్ రాజ్యాలమీద ఎందుకు నమ్మకం ఉంటున్నదో అర్థం కావటంలేదు. చైనా దండయాత్ర చేసినపుడు మనదేశ రక్షణకొరకు, మనకు ఎవరు ఆయుధసహాయం చేసినా పుచ్చుకోటానికి మనం నిర్ణయించుకొని ముందు ఇంగ్లీషువారిని అడిగాము. సప్ మెరిన్స్ మీరు ఇస్తారా అని. తర్వాత అమెరికా వారిని అడిగాము. వారెవరూ ఇవ్వలేమని అన్నారు. కాని సోవియట్ యూనియన్ సప్ మెరిన్స్ ఇస్తామంటే ఆంగ్లీషు వారికి చాలా కినుకవచ్చింది అంటే మనదేశాన్ని స్వతంత్రంగా మన కాళ్ళమీద నిలబెట్టుకొని రక్షించుకోవటం కోసం మన ప్రభుత్వం ఏ చర్య తీసుకొన్నప్పటికి ఆ చర్య చూడగానే అమెరికా వారికి ఇంగ్లీషువారికి కంటకం పుడుతుంది మన రక్షణకు చర్యలు తీసుకోవటం వారికి ఇష్టంలేదని దీనివిబట్టి అర్థం అవుతుంది. కాని ఆచరణలో అమెరికా ఇంగ్లీషువారి కక్ష్రు అనేక విషయాలలో సమస్యలలో అర్థం అవుతున్నప్పుడు మన ప్రభుత్వం ఎందుచేతనో అమెరికా ఇంగ్లండు ఎడల తీరని మక్కువ కలిగిఉన్నది. ఈ సరిహద్దులలో, యుద్ధవిరమణ రేఖవద్ద ఎవరు ఉన్నారు? అక్కడ అమెరికా ఇంగ్లండ్ యొక్క కాశేదారులు ఉన్నారు. వారియొక్క కుట్ర, సైగ, తోకుండా పాకిస్థాన్ యొక్క దుండగులు భారతదేశంపై దండయాత్ర చేశారని ప్రభుత్వం అనుకుంటున్నదా? వారితో కొలైడ్ అయినారు, వారితో కుమ్మక్ అయినారు. అందువల్ల వారు మాటి మాటికి, మనపైన దాడిచేస్తున్నారు. అయినప్పటికి మన ప్రభుత్వంయొక్క

విధానం అర్థముకాలేదు. కాశ్మీర్ మన ఇండియాయొక్క భూభాగమని ఏనాడో తేల్చుకొన్నాము ఇప్పుడు అది క్వశ్చన్ చేసే ప్రసక్తిగాని, అధికారంగానిలేదు. దానిని గురించి చర్చించే సమస్యయేలేదు. అటువంటప్పుడు సరిహద్దులలో అమెరికన్, ఇంగ్లీషువారిని పెట్టుకొని, వారు పాకిస్థాన్ కలిసి కుట్ర పన్ని మన దేశంమీద దండయాత్ర చేస్తున్నప్పుడల్లా, మన ప్రభుత్వం మాత్రం ఇంగ్లండ్ అమెరికా ఎడల ఏమిటో-అవ్యాజమైన ప్రేమ ఒలకబోస్తున్నది. సబ్ మెరీన్స్ విషయం, మన దేశరక్షణ విషయం వచ్చినపుడు వారి అసలు రంగు బయట పడింది ఆటోమేటిక్ రైఫల్స్ విషయంలోగాని, టాంక్స్‌కట్టుకొనే విషయం లోగాని రష్యాముందుకు వచ్చి మనకు దేశరక్షణకు కీలకమైన అవకాశాన్ని వారు ఇస్తుంటే దానిని స్వీకరించటానికి మనదేశంలో కొంతమంది వెనకాముందు ఆడుతున్నారు. ఈనాడు మనం రష్యాబ్లాకులో ఉండటమా, అమెరికన్ బ్లాకులో ఉండటమా, అన్న సమస్య కానేకాదు మనది తటస్థ విధానము మన ఆత్మ గౌరవానికి భంగకరం కాకుండా ఉండేవిధంగా ఎవరైనా ఆయుధాలు సహాయం చేస్తామంటే, అవి తీసుకొని మన దేశాన్ని రక్షించుకోవటం ముఖ్యము. సోవియట్ రష్యానుండి ఆయుధాలు తీసుకొంటే అమెరికాకు ఏమికోపం వస్తుందో నని, మన పి.ఎల్.480లో ఏమైనా తగ్గిస్తారేమోనని, మన ప్రధానికకు డబ్బు అప్పు ఇవ్వరేమోననే భయంతో కూర్చుంటే, మన దేశరక్షణ విషయం వచ్చేటప్పటికి– అవకాశం వచ్చినప్పుడల్లా సామ్రాజ్యవాదులు చిక్కులు పెడుతున్నారు మొన్న సబ్ మెరీన్స్ తీసుకోన్నాము అని ఇండియన్ గవర్నమెంటు ప్రకటించినప్పుడు ఇంగ్లీషువారి యొక్క ధృక్పథం నైజం బట్టబయలు అయింది చరిత్ర ఏమి చెబుతున్నదంటే–దేశరక్షణ కోసం సామ్రాజ్యవాదుల మీద ఆధారపడితే ప్రమాదమని తెలియజేస్తున్నది. అదే యీనాడు మన కాశ్మీరు సమస్యలో కూడ స్పష్టంగా అగుపడింది. దీనిని దృష్టిలో పెట్టుకొని మన విదేశాంగ విధానము జాగ్రత్తగా రూపొందించుకోవాలి. మన దేశ స్వాతంత్రమును కాపాడటానికి, ఏవిధంగామ నష్టకరము కానటువంటి తోడ్పాటు ఇవ్వటానికి ఏ దేశము ముందుకు వచ్చినా, అది కమ్యూనిస్టు బ్లాకు కానివ్వండి, న్యూట్రల్ బ్లాక్ కానివ్వండి–దాని సహాయం తీసుకోవటానికి సిద్ధంగా ఉండాలి. అదే సమయంలో ఆంగ్లో అమెరికన్ సామాజ్యవాదుల కుట్రలను ఒకకంట కనిపెడితేగాని, మన దేశంపై దండయాత్ర చేసేవారిని ఎదుర్కోలేమని మనవిచేస్తున్నాను. చైనా భారతదేశంపై దండయాత్ర చేసినప్పటినుండి నేటివరకు మనఎడల సామాజ్యవాదుల యొక్క వ్యతిరేక ధృక్పథం–పాకిస్తాన్ అనుకూల ధృక్పథం ఎప్పటికప్పుడు సమస్యలలో బట్టబయలు అవుతున్నది. ఇది ఏదో పార్టీ సమస్య కాదు. నా ఉద్దేశ్యం-ప్రభుత్వమే అఫీషియల్ గా యీ రెజల్యూషన్ మూవ్ చేసి ఉండవలసినది. ఏదో ఒక పార్టీ సభ్యులు ఇద్దరు మూవ్ చేసే సమస్యకాదు ఇది. దేశ రక్షణ యావత్ భారత ప్రజల సమస్య. ఇందులో పార్టీ విభేదాలు లేవు. దేశంలోని ఒక్క అంగుళం భూమి కూడ ఏ విదేశస్థుడు ఆక్రమించటానికి వీలులేదు. దాని కొరకు యావన్మంది

భారత ప్రజలు నిలబడి పోరాడుతున్నారు. అయితే మనమీద ఒక కర్తవ్యం ఉన్నది. చైనా దండయాత్ర చేసినప్పుడు దేశంలో అన్ని పార్టీలు—ప్రధానంగా కార్మికవర్గం, రైతాంగం, ఎన్ని బాధలు ఉన్నప్పటికీ ఎనలేని త్యాగం చేసి చూపించారు. మరల ఇప్పుడు దేశానికి ప్రమాదం వచ్చింది. ప్రజలు త్యాగాలు చేయటానికి వెనుదీయరు కాని, దేశాన్ని రక్షించేది ప్రజలు అని మరచిపోవద్దు. ఆ ప్రజల యొక్క రక్షణ విషయంలో కూడ ప్రభుత్వం ఎప్పటికప్పుడు జాగ్రత్త పడాలి. దేశరక్షణ వచ్చినప్పుడు ప్రజలు, ప్రజలు, అని కేకలువేసి కరువు మండుతుండగా, ఆకలితోటి, తక్కువ జీతాలతోటి బాధపడుతున్నటువంటి వారి యొక్క విషయం ప్రభుత్వం గమనించకపోవటం విచారకరము. వారు దేశాన్ని రక్షించటానికి ముందుకు వస్తారు. అందుకు సందేహం లేదు. వారి దేశభక్తిని శంకించటానికి ఎవరికి హక్కు లేదు. ఎప్పటికప్పుడు ముందుకు వస్తున్నారు. కాని, మామూలు టైమ్‌లో యీ ప్రణాళిక ద్వారా వాస్తవమైన సోషలిజాన్ని ప్రజలకు అమలుజరిపేటప్పుడు తప్పనిసరిగా మన దేశరక్షణలో ఏ దేశం యొక్క సహాయాన్ని తీసుకోవలసిన అవసరం లేదు. ఈనాడు సోవియట్ దేశరక్షణగాని, కమ్యూనిస్టుదేశాలయొక్క దేశరక్షణకాని పటిష్ఠంగా ఉండి; ప్రపంచంలో వారు ముందుకు పోవటానికి కారణం ఏమిటంటే, వారికి ఉన్న ఆర్థిక స్థోమత, ప్రజలకు ఇచ్చినటువంటి చైతన్యం, ఆహారం, విద్య, దేశభక్తి— అవే కారణములు అని నేను మనవిచేస్తున్నాను. మనయొక్క విధానము కూడా సోషలిజమే. మనం సోషలిజం అమలుజరిపేటప్పుడు దేశంలో పెట్టుబడిదారులు పెరుగుతున్నారు. వేదవారి యొక్క కడుపులు మండుతున్నవి. కడుపు మండుతున్నా, దేశరక్షణకు దేశభక్తుడుగా రైతు, కూలి ముందుకు వస్తున్నాడు. చైనా దాడి చేసినపుడు రైతాంగం, కార్మికవర్గం ఎటువంటి త్యాగం చేసింది అమోఘంగా మనకు రుజువు అయినది అవి దృష్టిలో పెట్టుకొని ప్రజల ఆర్థికస్థితి పాగుచేయటానికి, ప్రజల సమస్యలు వచ్చినపుడు, ప్రజలకు అనుకూలంగా ప్రభుత్వం యాక్ట్ చేయవలసిన అవసరం ఉన్నది. ఆకలి అవుతున్నది కాబట్టి దేశరక్షణ చేయరాదే సమస్యలేనే లేదు. అన్నింటికంటె గొప్పది దేశభక్తి. దేశభక్తి సమస్య వచ్చే టప్పటికి పెద్దపెద్ద భూస్వాములకంటె, పెట్టుబడిదారులకంటె, సామాన్య ప్రజలు బ్రిటీష్ సామ్రాజ్యవాదుల కాలంనాటినుంచీ కూడ త్యాగాలు చేసి చూపించారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదులతో పోరాడారు, జైలుకు పోయారు. ప్రాణాలు ఇచ్చారు. దేశరక్షణ విషయం వచ్చినపుడల్లా ప్రజలు త్యాగాలు చేస్తున్నారు. వారిచేత అటువంటి త్యాగం చేయించడానికి మనమందరం సిద్ధంగా ఉన్నాము. మన సరిహద్దులలో అమెరికన్, బ్రిటిష్ సామ్రాజ్యవాదుల యొక్క కుట్రలను మనం ఒక కంట కనిపెడుతూ ఉండవలెనని మనవి చేస్తున్నాను. దేశంలోని ప్రజలమీద ఒకే క్రాటిమీద తీసుకురావలసిన కార్యక్రమం యీవాడు పరిస్థితిని చేస్తున్న యీ పరిపాలకులది. వీరో చిన్న చిన్న విషయాలు — కాంగ్రెసు పార్టీలోని, కమ్యూనిస్టు పార్టీలోని టపాకాయలు చేస్తున్నారు. దీనితో

బాంబులు అంటూ మొదలుపెట్టి ఒక స్కేర్ క్రియేట్ చేయటం జరుగుతున్నది ఈనాటి పరిస్థితిలో ఎవరూ కూడ దేశంలో స్కేర్ క్రియేట్ చేయటానికి వీలు లేదు. దేశం అంతా ఒకటే. ఎంత బలాడ్యుడైన శత్రువు వచ్చినప్పటికి—వారు అమెరికా సామ్రాజ్యవాదుల యొక్క బాంబులు తీసుకోనివ్వండి, బ్రిటీష్ సామ్రాజ్యవాదులయొక్క ఆయుధాలు తీసుకోనివ్వండి— భారత దేశం లోని ప్రజలు ఎప్పటికీ లొంగరు, ఎంతబలాడ్యుడైనా సరే ఓడిస్తారు అనే చైతన్యాన్ని మనం మనదేశంలో చూపించాలంటే, చిన్నచిన్న సమస్యలను పెద్ద సమస్యలను చేసి ప్రచారంచేసి దేశంలో స్కేర్ క్రియేట్ చేయటం సరైనదికాదని మనవి చేస్తున్నాను. ఈనాడు దేశంలోని ముస్లిములలో నూటికి 90 మంది దేశభక్తులు, స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారు. మనతోబాటు సమానంగా త్యాగాలు చేసినారు. ఎక్కడో అక్కడక్కడ తిక్కశంకరులు కొంతమంది ఉండవచ్చును. వారిని ప్రజలమండి వేరుచేయవలసిన బాధ్యత అందరిపైన ఉంది. వారిని ఆధారంచేసుకొని ముస్లిమ్‌లందరు దేశభక్తులు కారని అభిప్రాయానికి వస్తే చాలా నష్టమని మనవి చేస్తున్నాను. అటువంటి అభిప్రాయం ఉన్నదని కాదు నా అభిప్రాయం. కాని, మనం ఆ విషయంలోకూడ జాగ్రత్తగా ఉండి దేశంలో ప్రజలందరిని, హిందువులను ముస్లిమ్‌లను ఏకప్రాంతమీద తీసుకు వెళ్ళటంకోసం, శ్రామికాంగాన్ని కార్మిక వర్గాన్ని యావన్మందినీ ఒక ప్రాంతమీద తీసుకువెళ్ళటం కోసం ప్రభుత్వ పక్షం చాల జాగ్రత్తగా ఎటువంటి స్కేర్ క్రియేట్ చేయకుండా త్యాగాన్ని ప్రబోధిస్తూ ప్రజలకు తిండిపెడుతూ ప్రజలలో ఐక్యతను తీసుకువచ్చి ఎటువంటి శక్తులనైనా ఎదుర్కోటానికి సిద్ధపరచినపుడు మనదేశాన్ని మనం రక్షించుకోగలము. దేశరక్షణ విషయంలో మా పార్టీ సర్వవిధాలా సహకరిస్తుందని, మనదేశంమీద దండయాత్ర చేసినటువంటి పాకిస్తాన్ కుట్రలను ఎదుర్కోటానికి మేము సహాయం చేస్తామని చెబుతూ, ఆదే సందర్భంలో అమెరికన్ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కుట్రలను ఒక కంట కనిపెట్టమని కోరుతూ యీ రిజల్యూషన్‌ను నేను బలపరుస్తున్నాను.

(శ్రీ జి. లచ్చన్న:—అధ్యక్షా, ఈ తీర్మానమును నేను బలపరుస్తూ, యీ తీర్మాన ప్రతిపాదకులు, యీ తీర్మానాన్ని బలపరచిన సభ్యులు చెప్పినవిషయాలు వీక్షించలేనివారు సాధారణంగా ఉండరని నా నమ్మకము దేశరక్షణ విషయంలో ప్రజలు ఏనాడు వెనుదీయలేదన్న విషయం చైనా సేనలు భారతదేశంపై దాడి చల్పాయని రేడియోలో వార్తలు విన్న వెంటనే ఆహిమహిమాచల పర్యంతం దేశంలో ఉన్నటువంటి ప్రజలేకాకుండా, విద్యార్థులు, బాలురు బాలికలు కూడ ఉద్రూతులుగా ఉద్రేకంతో దేశరక్షణకు మేము ఎంతటి త్యాగాల యినా చేయడానికి సిద్ధంగా ఉన్నామని చేసిన ప్రదర్శనలే మనకు ప్రబల కారణము. అవాడు ప్రజలలో వచ్చిన ఉద్రేకము, ఉద్వేగము చూసి స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూగారు—ఉద్రేకంవల్ల ప్రదర్శనలవల్ల మన దేశాన్ని రక్షించుకోలేము. యీ ప్రదర్శనలవల్ల మేమ అంతగా సంతోషపడలేను—అని చెప్పి

దానిని తగ్గించుకోవటానికి ప్రయత్నం జరిగిన సంఘటన మనకు ప్రత్యక్ష తార్కాణంగా ఉన్నది దేశం మీద ఎవరు ఏ యొక్క పరిస్థితులలో ఏ రూపంలో దండయాత్ర చేసినా భారతజాతి సహించలేదు. అయితే దురదృష్టవశాత్తు ఇప్పటికీ మన భారత ప్రభుత్వము దీనిని infiltration అనే పేరుతోనే సంబోధిస్తూ ఉన్నది. వార్తలు, వివరాలు చూస్తే పాకిస్తాన్ సిపాయిలు కాశ్మీరు పౌరుల వేషాలతో మారణాయుధాలతో మందుగుండు సామానులతో, మరఫిరంగులతో వచ్చి దాడి చేస్తున్నారని, కాశ్మీరు నగరంలో ఉన్న Radio Station మీద దండయాత్ర పాగే ప్రయత్నం జరిగిందని దానిని మన సేనలు జయప్రదంగా ప్రతిఘటించగలిగినాయి అనే వార్తలు మనం వింటున్నాము. దీనినిబట్టి చూస్తే ఈ ప్రమాదం ఎంత లోతుగా ఎంత విస్తారంగా కాశ్మీరులో ప్రాకిపోయిందనే విషయం అన్ని వార్తలు మనకు స్పష్టంగా బుజువు చేస్తున్నాయి భారత భూభాగంగా ఉంటున్న కాశ్మీరు ప్రాంతంలో రాజధాని ప్రాంతంలో అయితే ఏమి యావత్తు అన్ని ప్రాంతాలలో అయితే ఏమి పౌరులలో పౌరులుగా పాకిస్తానీ సిపాయిలు వచ్చి సర్దుకొన్నంతవరకుకూడ మన ప్రభుత్వం ఏమరుపాటుతో ఉన్నదని ప్రత్యక్షంగా బుజువు అవుతున్నది. ఇక్కడ మన ప్రశ్నోత్తరాల సమయంలో underground లో ఉన్న member వచ్చి సంతకం పెట్టారు అంటే ఎవరో వచ్చి వారి తరపున పెట్టారులెండి అని సమాధానం చెప్పారు అంతకంటె ఎక్కువ చెప్పే అవసరంలేదు ప్రభుత్వానికి. వారే వచ్చి సంతకం పెట్టారు అని అంగీకరిస్తే ఏమి చేస్తున్నారుఅనే మాట వెంటనే వస్తుంది. ఇది యిక్కడ ఎలాంటిది జరిగిందో అదేరూపంగా ఈనాడు దేశంలో జరుగుతున్నటువంటి పరిస్థితి ఇప్పుడు విదేశాలమంచి ఎవరు రక్షిస్తారు? అమెరికా మనకు స్నేహితులా? బ్రిటన్ స్నేహితులా? రష్యా స్నేహితులా? ఎవరు మనకు స్నేహితులు? చీనావాడు దండయాత్ర ఎత్తకుముందు కూడ చీనీ, హిందీ భాయి భాయి అనే పాటలు ప్రభుత్వం మనచేత పాడించిన సంగతికూడ మనకు అనుభవమే అందువల్ల ఎవరు మనకు స్నేహితులు? గత యుద్ధానంతరం మనకు బ్రిటన్‌వారు సబ్ మెరిన్‌లు అడిగితే యివ్వలేదు. రష్యావారు యిస్తాము అన్నారని మన మిత్రులు చెప్పారు రష్యా వారు యిస్తాము అన్న మిగ్ విమానాలు ఎన్నాళ్ళు ప్రయాణంచేసి హిమాలయ పర్వతాలు దాటివచ్చాయో ఆ చరిత్రకూడ ఉన్నది. అందువల్ల ఎవరు మనకు సహకరిస్తారు? ఎవరివల్ల వస్తుందని కాదు. మనయొక్క రక్షణగురించి మనం ఏమి చేసుకొన్నాము అనేది మనకు సమస్య ఈనాడు ఉన్నటువంటి పరిస్థితిలో యిప్పుడు కమ్యూనిస్టు దేశాలు సహకరిస్తాయా, లేక ప్రజాస్వామిక దేశాలు సహకరిస్తాయా అన్న విషయాన్ని మనం మూర్ఖంగా దూరదృష్టితో పరిశీలించకుంటే ప్రకాస్వామ్య సిద్ధాంతాలపైన పడుతున్నటువంటి ఏ దేశాన్నిఅయినా ప్రజాస్వామిక శక్తులు సహకరించడానికి అవకాశం ఉంటుంది. నియంతృత్వ శక్తులు సహకరించడానికి అవకాశం ఉంటుంది అనేటంతో ఆగిపోవ్వ

వాడిది పొరపాటు అవుతుంది గాని దండయాత్ర చేసినవాడిది మాత్రం ఎప్పుడూ పొరపాటు కానేకాదు. అందువల్ల ఈ విషయాన్ని మనం దృష్టిలో పెట్టుకొని ఈనాడు మనకు ప్రపంచంలో స్నేహితులు ఎవరు, స్నేహితులు కానివారు ఎవరు అనేది తేల్చుకోలేని సంధిగ్ధస్థితిలో వుంటూ మన దేశాన్ని మనం రక్షించుకోలేక ఆఖరికి ఈనాడు infiltration అనే పేరుతో — ప్రపంచంలో ఎవరైనసరే సూర్య చంద్రాదులు సహితంగా భారతదేశాన్ని ఉత్తర సరిహద్దులమీదుగా కన్నెత్తి చూడడానికి వీలులేదు అని చరిత్రకారులు వ్రాసిన చరిత్రలన్నీ కూడి వమ్ము అయిపోయినాయి. మనకు స్వతంత్రం వచ్చినతరువాత 6 మైళ్లు ఎత్తుగా వున్న హిమాలయ పర్వతాలమీదుగానే లక్షలకొలది చైనా సిపాయిలు వచ్చి లక్షల కొలది భారత సిపాయిలను బలికొన్న చరిత్ర మనయెదుట వున్నది. ఇంతవరకు పాకిస్తాన్ మిత్రులు అనుకొన్నాము. చెంపదెబ్బ కొట్టనంతవరకు మిత్రులుగానే వరిగణిస్తున్నాము. చెంపదెబ్బ తగిలినతరువాతనే శత్రువులు అని చెప్పుకొనే పద్ధతిని మనం అనుసరిస్తున్నాము; ఇప్పుడు దేశాన్ని రక్షించడం విషయంలో ప్రజల సహకారాన్ని కోరడంలో తప్పు ఏమిలేదు. తప్పనిసరిగా ప్రజలు సహకారం కోరినా కోరకపోయినా సిద్ధంగావున్నారు అని మాత్రమే నేను మనవిచేస్తున్నాను. కాని ప్రజలతో సహకరించే వద్ధతి కూడ ప్రభుత్వాలు వేర్చుకోవాలి. అది ఈనాడు తోటుగా ఉన్నది. ఈరోజు పత్రికలలో వార్తలు చూస్తూ ఉంటే నిన్ననే 167 కోట్ల రూపాయలు బహుమతి ప్రజలకు అందజేసినది. పార్లమెంటులో supplementary demand వల్ల ఒక budget ప్రకిపాదన చేశారు ఇట్లాంటి పరిస్థితులలో ప్రజలమ నిస్పృహావరచి, నిరుత్సాహావరచి, అసంతృప్తి, ఆందోళన కలిగించే సంఘటనలు చేసే చానికంటె ప్రజలను సంఘటిత పరుచుకొని ముందు దేశాన్ని రక్షించుకోడానికి మనం ఏదైన ఒక స్థిరమైన కార్యక్రమాన్ని పెట్టుకుందామా లేదా అనే విషయంలో ప్రభుత్వం యిదమిద్ధంగా ఒక నిర్ణయానికి రావడం అనేది యింతవరకు జరగడంలేదు. ఇప్పుడు పాకిస్తాను వారు అదనుచూచి infiltration ప్రారంభించారు. ఈ 18 ఏళ్ళనుంచి రాజీలు రాయబారాలు, సంధులు, సంప్రతింపులు అంటూనే చైనావారు వచ్చి ఒక ప్రక్కన నెత్తిమీద కూర్చున్నారు. వారు మన ప్రాంతాలను అదనంగా ఆక్రమించుకుంటున్నారేగాని ఊరకనే మౌనంగా ఉండలేదు అనే విషయం మనకు స్పష్టంగా తెలుస్తున్నది. అంతే కాకుండా ఆక్రమిత ప్రాంతాలలో చైనావారు భూములన్నీ వంపకాలు చేసుకొని పెళ్ళిళ్ళు పేరంటాలు చేసుకొని కుటుంబాలతో సంసారాలు చేసుకొని స్థిర నివాసాలు ఏర్పరచుకొని టిబెట్‌లోనే కాకుండా భారత భూభాగం అయిన ఆక్రమిత ప్రాంతాలలోకూడా వారు స్థిర నివాసం అయినారు అంటే మనతో వియ్యమందడానికి కాదనే సంగతి మేము ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు. సమయం చూచి మనకు చేయవలసిన సంస్కారం చేయడానికి సిద్ధంగా వారు బలాలన్నీ అధికం చేసుకుంటున్నారని మన చవాన్‌గారు పదే పదే ప్రకటనలు చేస్తున్నారు.

కాలయాపన చేసినకొలది కేంద్ర ప్రభుత్వం యొక్క దేశ రక్షణ సమస్య ఎట్లా ఉన్నది అంటే - యిల్లు కాలుతున్నది అంటే మాకు పొరిగింటివారి సీరు అక్కర లేదు. మేము నుయ్యి త్రవ్వుకొంటాము మా సీరు తెచ్చుకుంటాము. ఆ సీరుతోనే మా యిల్లు ఆర్పుకుంటాము అనే పద్ధతిలో యింకా ఈనాడు ఆయుధసర్మా గారాలు అక్కడ పెట్టాలా, యిక్కడ పెట్టాలా అనే ఆలోచనలోనే కాలయాపన అయిపోతున్నది. దానికి తగినటువంటి శ్రద్ధగాని జాగ్రత్తగాని మనం పొందడం లేదు. ఈనాడు దేశానికి పాకిస్తాన్ ద్వారా వర్పడిన ప్రమాదం ఒక్క పాకిస్తాన్ యొక్క infiltration పద్ధతితోనే అంతమయ్యేది కాదు అది తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది కాబట్టి ఈ సమస్య పరిష్కారానికి వెంటనే కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉన్న పెద్దలందరితో సంప్రదించుకొని గట్టి నిర్ణయం చేసి ముందడుగు వేయవలసిన అగత్యం ఉన్నదని మనవిచేస్తూ ఈ తీర్మానాన్ని మా పార్టి తరఫున నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను.

(శ్రీ జి. సి. కొండయ్య — అధ్యక్షా, ఈ తీర్మానాన్ని బలపరుస్తూ భారత ప్రధాని ఈమధ్యన ప్రతి పక్షాలతో సంప్రదిస్తూ ఈ విషయమైచేసిన హెచ్చరికతో నేను ప్రారంభిస్తున్నాను. ఆయన Pakistan infiltraters వారు చేస్తున్న విధ్వంసక కృత్యాల గురించి చెపుతూ పాకిస్తాన్ ఒంటరిగా లేదని దీని వెనుక చైనా గుప్తహస్తమే కాకుండా బహిరంగ హస్తమే ప్రధానంగా ఉన్నదని వారు direct చేసిన పద్ధతులలో Pakistan forces కాశ్మీరులో గల్లంతులు చేస్తున్నాయని, అందుకని మనకక్తినంతా Pakistan front లో కేటాయిస్తే తూర్పు రంగంలోనో, ఉత్తర రంగంలోనో Chinese armies break in అయి country లోకి వస్తాయనే భయంకూడ ఉన్నదని ఆయన express చేసినట్లు ఢిల్లీ పత్రికలు వ్రాశాయి. అందువల్ల యివ్వాళ కాశ్మీరులో జరుగుతున్నది. పాకిస్తాన్ మొహాజిర్స్ అనే పేరుతో గోరిల్లా చర్యలు చేస్తున్నది. కేవలం పదో పరివార్దు తకరారు అని లేక చిన్న చిన్న వివాదంతో ఈరకంగా చేస్తున్నారని భ్రమించడం మాత్రం సరైనది కాదని నేను అభిప్రాయపడుతున్నాను ఇవ్వాళ కాశ్మీరులో జరుగుతున్న ఈ గందరగోళం వెనుక ఒక దీర్ఘమైన ప్రణాళిక ఉన్నదని, దీని వెనుక ఒక రాజకీయ కుట్ర ఉన్నదని నేను అభిప్రాయపడుతున్నాను. గత 6 మాసాలుగా జరిగిన సంఘటనలు క్షుణ్ణంగా చైనా చూసినట్లయితే యివ్వాళ పాకిస్తాన్‌లో జరుగుతున్న అల్లరివెనుక ఎంత రాజకీయకుట్ర గర్భితమై ఉన్నదో మనకు అర్థం అవుతుంది ఫిబ్రవరిలో చౌ-ఎన్-లై పాకిస్తాన్‌లో tour చేసినప్పుడు ఆజాద్ కాశ్మీరుకూడ రావడం జరిగింది. ఆజాద్ కాశ్మీరులో కొంతమంది మేము కాశ్మీరును విముక్తి చేయడంకొరకు ప్రయత్నం చేస్తున్నాము. ఆ ప్రయత్నానికి చైనా ప్రభుత్వం మాకు సహాయం చేయాలని కోరినప్పుడు ఒక memorandum సమర్పించారు. ఆ memorandum వకు సమాధానం చెపుతూ కాశ్మీరు ప్రజల విముక్తికి ఏ పద్ధతులు అవలంబించినా పరోక్షంగా ప్రత్యక్షంగా చైనా సహాయం చేయడంకొరకు సిద్ధంగా ఉన్నదని చౌ-ఎన్-లై ప్రకటించిన

విషయాన్ని మనం విస్మరించకూడదు. ఏప్రిల్‌లో కచ్‌మీద దాడి అయిపోయింది. ఇది అయిన తరువాత విదేశాంగ ఉపప్రధాని చెన్-యీ కరాచీలో మట్లాడుతూ పాకిస్తాన్‌మీద ఎవరుచెయ్యి వేసినాసరే పాకిస్తాన్ తనకు రావలసిన న్యాయమైన భూభాగాన్ని విడుదలచేయడానికి ఎట్లా ప్రయత్నించినా సరే చైనా సైన్యం, చైనా శక్తి అంతా పాకిస్తాన్ వెనుక ఉంటుందని చెప్పిన statement ను కూడ మనం విస్మరించరాదు. అంతేకాదు అబ్దుల్లా కొన్ని European capitals, middle east countries తిరిగి ఆయన కైరో చేరినప్పుడు ఒక foreign correspondent, లామోండ్ పత్రిక correspondent Paris అనుకుంటాను. కాశ్మీరులో నీ కార్యక్రమం ఏమిటి ఆయనను అడిగినప్పుడు, కాశ్మీరును విముక్తి చేయడం కొరకు ఏదేశం అయినా మాకు తుపాకులు యిచ్చినట్లయితే అవి తీసుకొని కాశ్మీరును విముక్తి చేయడం కొరకు మేము సిద్ధంగా ఉన్నామని ఆయన statement యిచ్చారు. అంతటితోపోదు యిది. ఈ మధ్యనే May మాసంలో అయూబ్ ఖాన్ Christian Science Monitor అనే ఒక American paper Correspondent కు చెపుతూ సాధ్యం అయితే వియత్నాం model లోనో లేకపోతే ఆల్జీరియాలో జరిగిన తిరుగుబాటు పద్ధతిలోనో కాశ్మీర్‌లో మేము తిరుగుబాటు తీసుకురావటానికి కొరకు ప్రయత్నం చేస్తున్నాము అని బహిరంగంగా చెప్పారు. అంతే కాకుండ June లో 1½ లక్షల రహస్య గోరిల్లాలను కాశ్మీరుకు, చైనాకు, మన ఆక్రమిత ప్రాంతంలో ఉన్న భూభాగాన్ని 8 వేల చదరపు మైళ్ళను చైనా పాకిస్తాన్ agreement లో చైనాకు దత్తమైన విషయాన్ని మరిచి పోకూడదు. రెండు Air raid centres పెట్టి చైనా వారు ఆజాద్ కాశ్మీరులో ఒక సెంటరు ఈ ప్రాంతంలో రెండు గోరిల్లా centres ను పెట్టి 1,60,000 మందికి training యిస్తున్నారు. ఇది మూడు నెలల course తీసి, ఈ మూడు నెలల training అయిన తరువాత వీరు bridges పగలగొట్టడం Army deposits ను break చేయడం, కీలకమైన కేంద్రరహదారులను విచ్ఛిన్నం చేయడం వీటిలో తరఫీదు యిస్తున్నారని, వీళ్ళకు కాశ్మీరు మీదకు పంపించ బోతున్నారని, cease fire line cross చేసి కాశ్మీర్‌లో centre అవుతున్న వార్తలు కూడ మనకు 2,3 మాసాల క్రింద వచ్చాయి. ఈ వార్తలకుతోడుగా పాకిస్తాన్ ప్రభుత్వం జూన్ ఒకటవతేదీన ఒక ఆర్డినెన్స్ జారీ చేసినది అందులో, యూ లజా యూ భైవేల గోరిల్లాస్‌ను సైన్యంలోకి తీసుకుపోయారని, సైన్యానికి ఎటువంటి హక్కులు, అవకాశాలు వుంటాయో అవన్నీ వీరికి కూడా వుంటాయని, తెలియపరచబడింది. ఆ ఆర్టికల్స్‌ను రిలీజ్‌చేస్తూ పాకిస్తాన్ విదేశాంగమంత్రి భుట్టో ఒక స్టేట్‌మెంటుయిచ్చాడు అందులో ఆయన కాశ్మీర్ యొక్క ప్రాముఖ్యత ఎంతో కాలంలో లేదని, వియత్నాంలో ఏమి జరుగుతున్నదో కాశ్మీర్‌లోకూడా

అదేజరిపితీరతామని, అందుకు అక్కడి ప్రజలు సిద్ధంగావున్నారని బహిరంగంగా ఆ స్టేట్ మెంటులో చెప్పాడు. దీనిని ఇండియన్ పత్రికలుకూడా ప్రచురించాయి. అంతకుముందు ఒకటిన్నరనెలలక్రిందట కాశ్మీర్ లో ఎక్కడనో 'అజాదీ కాశ్మీర్ రేడియో' అని పాకిస్తాన్ ప్రభుత్వం ఒక రహస్య రేడియో కేంద్రాన్ని పెట్టిందని, ఇండియన్ రేడియో ప్రకటించే న్యూస్‌ను జామ్ చెయ్యడమేగాక, ప్రజలు తిరుగు బాటు లేవదియ్యడానికి సిద్ధంగా వున్నారని ప్రేరేపణచేస్తూ, కల్లోలం రేపడానికి గాను యీ దొంగ రేడియోను ఏర్పాటుచేసినట్లు మనకు వార్తలు వచ్చాయి. అంతేకాదు, 'అజాదీ కాశ్మీరి ప్రింటింగ్ అండ్ పబ్లిషింగ్ హౌస్' అనే ఒక ముద్రణాలయాన్ని పెట్టారని, దానికితోడుగా 'కాశ్మీర్ లిబరేషన్ రివల్యూషనరీ కౌన్సిల్' అనే ఒకదానిని పెట్టారని తెలుస్తున్నది. అందులో ఎవరున్నారు. అనేవిషయం వచ్చినప్పుడు— ముసాదిక్ అనే ప్లెబిసైట్ ప్రభుత్వనాయకుడు ఒకడు యిందులో సభ్యుడుగా వున్నాడని పాకిస్తాన్ రేడియో ప్రకటించింది. 'నాకు ఆ సంస్థతో సంబంధంలేదు' అని అయన నిన్న స్టేటుమెంటు యిచ్చినట్లు యివ్వాళ పేపర్సులో నేను చూశాను. కాశ్మీర్ లో జరుగుతున్న వ్యవహార మంతా చాల ఆర్గనైజ్డ్‌గా పొంచివుండి దురాక్రమణ జరపడానికి సిద్ధమవడం అనే విషయం విస్మరించకూడదు. దీనివేమీ ఆపామాషీగా తీసుకోవడానికి వీలు లేదు. నేనావిధంగా భావించడంలేదు. ఎందుకంటే—నిజంగా పాకిస్తాన్ తో సైనిక పద్ధతులతో న్యాయంగా యుద్ధంచేసి వాళ్లను చిదగ్గొట్టి, మనలను మనం రక్షించుకోవడం పెద్ద పనేమికాదు. పాకిస్తాన్‌కున్నది 5 లక్షల సైన్యం. మన 15 లక్షల సైన్యం తలపడితే వారెవరూ చేతికి దొరకకపోదని మనకు తెలిసిందే. కాని వారు ఏవిధంగా వస్తారో గమనించాలి.

లధక్ లో చైనా దురాక్రమణ జరుపుతున్న సమయంలో, ఇంతకుముందు ఆక్రమిత కాశ్మీర్ నుండి మనకు ఒక రోడ్డు వుంటూ వచ్చింది కాశ్మీర్ లోవున్న ఆ ప్రాంతాన్ని పాకిస్తాన్ ఆక్రమించిన తరువాత, ఆ రోడ్డు మనకు కట్ ఆఫ్ అయిపోయింది లధక్ లో వున్న మన సైనికులు వీరోచితంగా చైనా మూక లతో పోరాడుతున్నప్పుడు వారికి కావలసిన సహాయం మనం విమానాలద్వారా చేసుకోవలసివచ్చింది. అతి ప్రమాదకరమైన పరిస్థితులలో ఆ భాగాన్ని మనం రక్షించుకున్నాం. అది అయిపోయిన తరువాత, లధక్ లో ఒక చిన్న రోడ్డు, 5 లేదా 6 అడుగుల వెడల్పుగల రోడ్డును వేసుకోవడానికి మనం ప్రయత్నిస్తే— ఇది బోర్డర్ తగువే అయినట్లయితే ఆ రోడ్డును కట్ ఆఫ్ చేయడం ప్రయత్నించ వలసిన అవసరంలేదు, అప్పుడు పాకిస్తాన్ ఆర్మీ ఓపెన్ చేయడం మన ఆర్మీ వెళ్ళి చిదగగొట్టడం, ఆ కేంద్రాన్ని స్వాధీనం చేసుకొని ఆరోడ్డును రక్షించుకొనే ప్రయత్నంచేసిన విషయం మనకు తెలిసినదే. ఇవాళ తిరిగి ఆ రోడ్డును కట్ ఆఫ్ చేయడానికి పాకిస్తాన్ ఆర్మీ మోబిలైజ్ అయినట్లు వార్తలు వస్తున్నవి. ఇదంతా చూస్తున్నప్పుడు మనకు అర్థం అయ్యేదేమిటో ఇదంతా పాకిస్తాన్ కేవలం హిందూదేశాన్ని ఆక్రమించుకోగలమనే ఉద్దేశంతో చేసినదని తేలు అర్థమౌతు

పడడంలేదు దానివెనక చైనా సామ్రాజ్య విస్తరణకాంక్ష వున్నదనే విషయం మనం అర్థంచేసుకోలేకపోతే యివాళ యీ పోరాటాన్ని ఎదుర్కొనడానికి, యీ విపత్తును ఎదుర్కొనడానికి, దేశాన్ని రక్షించడానికి అవసరమైన అసెస్‌మెంటు వేసుకోలేమని, పాలసీని రూపొందించుకోలేమని నేను అభిప్రాయపడుతున్నాను. పాకిస్తాన్ మనలనుండి పంచుకున్న అన్నదమ్ముల రాజ్యం. ఇవాళ భారతదేశం ఒక విశాలమైన భూఖండం పాకిస్తాన్‌తో పోరుపెట్టుకుని మనం మనం పోరాడుకుంటూపోతే మనకు నష్టం, అంతేగాక, తరువాత పాకిస్తాన్ స్వాతంత్ర్యాన్ని కోల్పోతుంది. ఆ తరువాత అది శత్రుయుద్ధ కేంద్రంగా మారి భారతదేశపు భవిష్యత్తుకు నష్టకరంగా తయారవుతుందనే ఉద్దేశంతో మొన్న కచ్‌లో ఒడంబడిక చేసుకున్నాం. నిజానికి కచ్‌లో వివాదమేలేదు, కచ్‌లో టెరిటోరియల్ డిస్‌ప్యూట్ లేనేలేదు. భారత ప్రధాని ఎన్నోసార్లు ప్రకటించారు, నిన్నకూడా పార్లమెంటులో ప్రకటించారు. It is not a question of territorial dispute at all. ఏదయినా వున్నట్లయితే, బోర్డర్‌లో ఎక్కడయినా డిమార్కేషన్స్‌లో వివాదం వున్నట్లయితే మార్పు చేసుకుందామనేసదుద్దేశంతో మనం వున్నాం ఎందుకంటే— పాకిస్తాన్‌తో యిటువంటి చిన్నచిన్న విషయాలలో పేచీపడితే నష్టం వస్తుందనే సదుద్దేశంతో మనం ఆవిధంగా చేసుకున్నాం అయితే పాకిస్తాన్ మాత్రం యివాళ యిటువంటి సదుద్దేశాలను అంగీకరించడానికి సిద్ధంగాలేదు, ఒకవేళ అంగీకరించే పరిస్థితి వచ్చినా, అంగీకరించకుండా చేయడానికి తీవ్రమైన శక్తులు దానివెనక వున్నవని మనం అంగీకరించవలసి వున్నది. అందువల్లనే, ఎప్పుడైతే కచ్‌లో వివాదం సామరస్య పూర్వకంగా పరిష్కరించుకుందామనుకునే సమయంలో దానిని అవకాశంగా తీసుకుని వారు లోపలకివచ్చారు. ఈ మధ్యనే ట్యునీషియా ప్రెసిడెంటు ఆఫ్రోఏసియాలలో చైనీస్ యాక్టివిటీస్ గురించి ఒక డాక్యుమెంటును ఆయన దేశంలో తిరుగుతున్న రహస్య డాక్యుమెంటును పట్టుకున్నారని తెలుస్తున్నది. ఆ డాక్యుమెంటును గూర్చి ఆయన చెబుతూ, భారత దేశాన్ని విముక్తి చేయడం కొరకు పాకిస్తాన్ను ఒక పాచికగా ఉపయోగించి, అదేవనిగా హిమాలియన్ కింగ్‌డమ్‌లోవున్న భూటాన్, సిక్కింలను కూడా స్వాధీన పరుచుకుని ఈస్ట్ పాకిస్తాన్‌ను ఒక బేస్‌గా పెట్టుకుని ఉత్తర సరిహద్దులలోను, పశ్చిమ సరిహద్దులలోను ఒక బ్రహ్మాండమైన కల్లోలాన్ని క్రియేట్ చేయడానికి చైనా ప్రయత్నిస్తున్నదని బహిరంగంగా ప్రకటించడం జరిగింది. దానిపై ఇండియన్ స్పోక్స్‌మన్‌ను ఎవరో కరెస్పాండెంట్ అడిగితే ఈ డాక్యుమెంటు మాకుకూడా వచ్చింది, దానిని మేము స్టడీ చేస్తున్నాం అని చెప్పారు. ఇవాళ కొంతమంది మిత్రులు మాట్లాడుతూ యీదేదో ఆంగ్లో అమెరికన్ కుట్రవలన పాకిస్తాన్ మూకలు కాశ్మీర్‌లోకి వస్తున్నవని అన్నారు. ఇది వారి కుట్ర కాదా. బహుశా ఆంగ్లో-అమెరికన్స్ కూడా మనవలెనే ఆలోచిస్తున్నట్లు నేను అభిప్రాయపడుతున్నాను. నిన్న మన ప్రధాని అన్నారు. మన సైనిక శక్తినంతా కాశ్మీర్ వైపు కేంద్రీకరిస్తే, తూర్పు

రంగంలో, ఉత్తర రంగంలో ఏమిజరుగుతున్నదో కూడా ఆలోచించవలసి వుంటుంది. మన సైనికశక్తి అంతా పాకిస్తాన్ వైపు కేంద్రీకరిస్తే యివతల తూర్పు రంగంలో చైనా మూకలు రావడం సులభం అవుతుంది. అందువలన, శాంతియుతమైన పద్ధతిలో యీ సమస్యను పరిష్కరించుకోగలిగినట్లయితే సౌత్ యీస్టు ఏసియాను ఆక్రమించుకోవడం కొరకు చైనా చేస్తున్న కుట్రను యునైటెడ్ గా వ్యతిరేకించడానికి, పోరాడడానికి వీలవుతుంది. అందువలన, యిది ఆంగ్లో-అమెరికన్ కుట్రకాదు. ఎవరి కుట్రో కచ్ లో బుజువు అయిపోయింది. ఇవాళ కాశ్మీర్ లో బుజువు అయిపోయింది. అందువలన ఇవాళ పాకిస్తాన్ ఆంగ్లో-అమెరికన్స్ మాటలను కూడా వినడంలేదు. అందువలన వారు పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా స్పష్టమైన అభిప్రాయాన్ని ప్రకటించి, పాకిస్తాన్‌కుచేస్తున్న ఆయుధసహాయాన్ని ఆపుజేసి భారతదేశం వెనకనిలబడితే అభిప్రాయపడుతున్నది కూడా నెరవేరుతుంది. ఈ సంవత్సరం డిసెంబరు ఆఖరుకు దేశమంతాకూడా ఆహారకొరతలో వుంటుందని, అదేవిధంగా వచ్చే సంవత్సరం విపరీత పరిస్థితులు ఏర్పడతాయని మనకు తెలుసు. భారతదేశం డెమొక్రటిక్ కంట్రీ. ఈ దేశంలో మనం ఏమి దాచిపెట్టాలనుకున్నా దాచిపెట్టడానికి వీల్లేదు. పత్రికలు వున్నాయి, రేడియోలువున్నవి. అందరూ బహిరంగంగా ప్రచారంచేస్తూ వుంటారు. ఎలక్షన్లు వస్తున్నాయి. దేశంలోవున్న పరిస్థితులను అవకాశంగా తీసుకొని అందోళనలు లేవదీస్తూ వుంటారు. దానివాధారంగా తీసుకుని కాశ్మీర్ లో ఇన్‌ఫిల్ట్రేటర్స్ ఆపరేషన్ చేస్తే దానిని ఎదుర్కొనడానికిగాను భారతప్రభుత్వం ప్లాన్‌ను కొంత కట్ చేసుకోవలసివస్తుంది. ఈ విధంగా ముందు యీ దేశ ఆర్థికపరిస్థితిపై దెబ్బతీసి, తరువాత సైనిక పోరాటంలో ముందుకు వెళ్లవచ్చునని ఆలోచించారేమో, తెలియదుగాని, ఇవాళ పాకిస్తాన్ ఇన్‌ఫిల్టర్స్ వస్తున్న పద్ధతి, పథకం ప్రకారంగా చూస్తేమాత్రం మనం చాలా జాగ్రత్తపడవలసి వుంటుంది దేశంలోవున్న ప్రజలందరిలోనూ జాతీయోత్కృతగల మనస్తత్వమును తీసుకురావలసి వుంటుంది అంతేగాని, 'అందరం ఐక్యమవుదాం, ఎదిరిద్దాం' అని వున్న సమస్యలేమిటో తెలియకుండా, ఊరికే ప్రభుత్వంపడి మాట్లాడితే మాత్రం దానివలన మంచి ఏమీవుండదని నేను అభిప్రాయపడుతున్నాను. ఈ సందర్భంలో ఒక చిన్న విషయం నేను చెబుతాను ఈ నెల ఎనిమిదవ తేదీన సీజ్‌ఫైర్ లైన్ వద్ద మన వైర్‌లెస్ లైన్‌ను మెయిన్‌టెయిన్ చేస్తున్న మన మనిషి మన రక్షణ ఆర్మీ ఎక్కడవున్నదో, ఆ వివరాలు పాకిస్తాన్‌కు అందజేయబట్టే అక్కడ మండి ప్రత్యేకమైన సూట్‌లోవారు వచ్చి ఆ పోలీసు స్టేషన్‌ను ఎటాక్ చేశారని, ఆ విద్రోహిని భారతప్రభుత్వం అరెస్టు చేసిందని, అరెస్టుచేసిన తరువాత అడిగితే 'వాకు రెండు పూటలపాయిల జీతం. యీ జీతం వాకు చాలదు కాబట్టి నేను యీ పనిచేశాను' అని ఆవిద్రోహి స్టేటుమెంటు యిచ్చాడట. అందువలన ఇవాళ దేశంలోవున్న పరిస్థితులేమిటో గమనించాలని చెబుతున్నాను. 'వాకు కూతురేదని, భవిష్యత్తులో జీవితాన్ని ప్రోవుచేసుకోవడం కోసం [illegible]

రావడానికి ప్రయత్నించడంలేదా? ఒక వైపున దేశభక్తి, దేశాన్ని రక్షించండి అని చెబుతున్నారు. మరొకవైపున దేశరక్షణకు ముప్పుతెచ్చే విధంగా ప్రజల మనస్తత్వాన్ని తయారుచేయడానికి ప్రయత్నిస్తున్నారు నిజమే ఇవాళ మనం కష్టాల్లోవున్నమాట నిజమే. హిట్లర్ లండన్‌పై బాంబ్ వేస్తున్నప్పుడు జరిగింది ఏమిటి? రోజూ వెయ్యిబాంబులకుపైగా వర్షిస్తున్నప్పుడు జరిగింది ఏమిటి? ఎనిమిది ఔన్సుల రేషన్‌తో బ్రిటిష్ ప్రజలు అనేక కష్టనష్టాలను ఎదుర్కొని వీరోచితంగా తమ దేశాన్ని రక్షించుకొనడానికి ప్రయత్నించలేదా?

ఈవేళ దేశంలో తిండికొరత వున్నమాట నిజం. దేశంలో ప్లానుల, ప్రోగ్రాములు ముందుకు తీసుకువెళ్ళడానికి ప్రయత్నం చేస్తుంటే అనేక అవకతవకలు వస్తున్నాయి, అనేక రకాల కష్టాలు వస్తున్నాయి వీటన్నింటినీ వారు వుపయోగించుకొని బందులని ప్రారంభిస్తే – కొల్హాపూర్‌లో నిన్న ఇళ్లు, ఆహారధాన్యాల కోట్లను దోపించడం ఏమిటి? అమాయక ప్రజలను కాశ్మీరులో జరుగుతున్న – దేశ సరిహద్దులలో దేశం మొత్తంమీద జరుగుతున్న వుపద్రవాన్ని విస్మరింపజేసి, మేముకూడ దేశభక్తులమే, దేశాన్ని రక్షించడానికి సిద్ధంగా వున్నాము అని ఒకప్రక్క చెబుతూ యీవిధంగా చేయడం, జీతాలు ఎక్కువ కావడంకోసం వీధులలోకి రండి అని, తిండి లేదని వున్న తిండినే సగ్గకోడానికి ప్రయత్నం చేయాలని తెలిసిన పార్టీల నాయకులు, రాజకీయవాదులే 16ఔన్సులు కోరండి, 18 ఔన్సులు కోరండి, జీతాలు 200-300 రూ. లు కోరండి, బందులు చేయండి, సమ్మెలు చేయండి, ప్రదర్శనలు చేయండి అని రెచ్చగొట్టి వీధులలోకి తీసుకురావడం దేశభక్తి అవుతుందా అని ప్రశ్నిస్తున్నాను వారిని గుండెమీద చేయివేసుకొని చూడమని మనవిచేస్తున్నాను. ఇటువంటి పరీక్షా సమయంలో ఆర్థికమైన కోర్కెలను సాధించుకోడానికి, రక్షించుకోడానికి మనుష్యులకు వీధులలోకి వచ్చే అవస్థత్వం సృష్టించినప్పుడు, యీ పరిస్థితులలో ఆర్థిక కోరికలు చాల వేరకు తీరవని తెలిసికూడ వారిని ప్రవోక్ చేసి, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సంఘర్షణ ఏర్పడేటట్లు చేసేవప్పుడు ఏమవుతుంది? మొన్న ఒక మిత్రుడు మాట్లాడుతూ, మా వూరిలో ప్రజలనుకుంటున్నారు – చైనావారిని రానీయి, వారు వస్తే 20 ఔన్సుల రేషను యిస్తారట— అని చెప్పారు ఇది సరైనదా? ఇటువంటి పరిస్థితి వారే కలుగజేశారని చెప్పడానికి—పాకిస్తానుకు, చైనాకు తెలుసు యీవాడు మిడిల్ ఈస్ట్ అంతా మహమ్మదీయదేశమని ఆఫ్రికాలో అధికసంఖ్యాకులు మహమ్మదీయులున్నారని. పాకిస్తానును ప్రవోక్ చేసి తన సామ్రాజ్య విస్తరణ చదరంగంలో చైనా ఒక పాచికగా ఉపయోగించి భారతదేశంమీదకు తోలడం, భారతదేశంలో 8 కోట్ల మహమ్మదీయులున్నారని, భారతదేశంలో పక్కాగా చైనా ఏజంట్స్ పార్టీ ఒకటి వుందని, యీనాడు మనం గుర్తు మూసుకునివుంటే లాభంలేదు, ఆ పార్టీ పనిచేస్తున్న సంగతి అందరికీ తెలుసు. మన అసెంబ్లీ సభ్యులు ఒకరో ఎవరికీ తెలియకుండా రహస్యంగా వచ్చి చేబ్రాలు పెట్టే పోయారంటే – అట్లా ఎందుకు చేయవలసివచ్చింది? అండర్ గ్రౌండుకు ఎందుకు

పారిపోవలసివచ్చింది? ప్రజాస్వామిక హక్కులకోసం చట్టప్రకారం పనిచేసే పార్టీ వున్నట్లయితే రహస్యంగా పోవలసిన అవసరం ఏమి వచ్చింది? దేశంలో అన్ని పార్టీలకు చట్టసమ్మతంగా హక్కు వున్నదికదా? కాంగ్రెసు అంటే ఇష్టం లేకపోతే శక్తి వుంటే వచ్చే ఎలక్షన్సులో పడగొట్టడానికి వీలున్నది కదా? చట్టసమ్మతమైన హక్కు వున్న యీ రోజులలో యీ దేశంలో రహస్యంగా పోవలసిన అవసరం ఏమి వచ్చింది? వీటిని లజమామీ మాటలు అనుకోకుండా, ప్రమాదకరమైన పరిస్థితి వుంది, దీనిని ఆలోచించాలని కోరుతున్నాను. కాశ్మీరు సరిహద్దులలో రేడియో ట్రాన్స్ మీటర్స్ ద్వారా ఫలాన ఫలానచోట ఇండియన్ ఆర్మీ ఆయుధాలు పెట్టుకుంటున్నారు, మీరువచ్చి ఎటాక్ చేయండి అని చెప్పే దేశద్రోహులు యీ దేశంలో లేరనుకుంటే మనలను మనమే మోసం చేసుకుంటున్నామన్నమాట. ఈ దేశ రక్షణకు, జాతి రక్షణకు రాజకీయ పార్టీలు విశ్వసిస్తే ప్రభుత్వ బలహీనతలు ఎన్ని వున్నా-అసెంబ్లీలో పోట్లాడదాము, పార్లమెంటులో పోట్లాడదాము, ఇంకొక విధంగా పోట్లాడదాము కాని ఒకటి రెండు సంవత్సరాలలో దేశ ఉనికికే ప్రమాదం తెచ్చే పద్ధతిన చైనా కబంధహస్తాలు యీ దేశం చుట్టూవున్న యీ రోజుల్లో ఏమి చేద్దాము? ఎన్ని కష్టాలు వచ్చినా భరిస్తాముకాని యీ దేశంలో పుట్టిన మనమంతా - హిందువులమైనా, మహమ్మడీయులమైనా, ఏ రాజకీయ పార్టీ లైనా మొట్టమొదట భారతీయులము అయినట్లయితే ఎన్ని కష్టాలైనాసరే భరించి దేశాన్ని రక్షించుకుంటాననే స్పిరిట్ కావాలిగాని వాకడుపుకు ముందు తిండి పెట్టలేకపోతే చైనావారితో కలుస్తాను, పాకిస్తానుతో కలుస్తామ అనే తత్వం లేవడం అనేది కాశ్మీరు సరిహద్దులలో పోరాడుతున్న మన సైనికులమ వెనక నుంచి పొడవడమే అవుతుందని హెచ్చరిస్తున్నాను. ఈవాడు మన సైనికులు ఎవరు? వారిది వ్యక్తిగత జాతా? వారు మన సోదరులుగావో, పితంత్రులు గానో వుంటారే వారు ఆరుగురు మంది రాత్రింబగళ్లు సరిహద్దులలో ఆత్మార్పణ చేయడానికి సిద్ధంగా వుంటే వారి కుటుంబాలను యిక్కడ ప్రభుత్వం పోషించి తిండిపెట్టలేని ప్రభుత్వం పోవాలి అంటే ఏ ప్రభుత్వం వస్తుంది ఈవాడు? ఏ ప్రభుత్వాన్ని తీసేయడానికి ఈవేళ కాశ్మీరులో ఇన్‌ఫిల్ట్రేటర్స్ ప్రయత్నం చేస్తున్నారో, ఏ ప్రభుత్వాన్ని తలక్రిందులు చేయడానికి చైనావారు ఆలోచిస్తున్నారో వారికి సహాయం చేయడం కాదా అని ప్రశ్నిస్తున్నాను. ఇది అసాధారణంగా ఊహించేసే విషయం కాదు. వారికి ఈ దేశంలో రిఫిడ్‌గా కొన్ని లింక్స్ వున్నాయి, కొంతమంది అదేపనిగా పెట్టుకొని కూర్చున్నారు. అటువంటి వారికి ఎటువంటి అవకాశంకూడ చేయకూడదు వీలైనంత వేగవంతంగా ప్లేసుమీద హౌస్ టు హౌస్, స్ట్రీట్ టు స్ట్రీట్, విలేజ్ టు విలేజ్ వెళ్లి దేశంలోవున్న ప్రమాదపరిస్థితి ఎటువంటిదో ఎక్స్‌ప్లయిన్ చేసి ఏమైనాసరే కమ్యూనల్ టెన్షన్స్ వుద్ధ తయట్స్ తెచ్చి విద్వాంసాన్ని తెచ్చుకొట్టి. కాశ్మీరును ఇండియా చేయుంచి-ఏమైనాసరే పదిమంది దేశాన్ని వివక్షరపరిస్థితిలో విద్రోహంచేసి, శత్రువులు

సహాయంచేసే పరిస్థితికి పూనుకుంటే 70 మంచిమి మేము నిలబడి రక్షిస్తాము, అవసరమైతే ఈ పదిమందిని పిధిలో ఎదుర్కోవలసివుంటే ఈ దేశరక్షణకు ఎదుర్కుంటామనే స్థితి తీసుకురానిదే ఈదేశంలో ధైర్యంరాదు. దేశంలో అంతా ఏమీ చేసే గవర్నమెంటు కాదులే, ఇది చచ్చు గవర్నమెంటులే అని ఏమి బందు చేసినా సరిపోతుంది అనే తత్వం ఈనాడు దేశంలో ఎక్కువ అవుతోంది, అది జరగనియం, ఏవిధంగానైనా సమస్యను పరిష్కారం చేసుకుంటాము గాని, యీ పరీక్షా సమయంలో అల్లరి, అరాచకం ప్రేరేపింపజేసి దేశాన్ని శత్రువులపాలు చేసే చర్యలకు మాత్రం ఒప్పుకోము అని దేశంలో ప్రతివారూ దృఢమైన సంకల్పం చేసుకోవలసి వుంటుంది. అది ఈ తీర్మానంద్వారా ఆంధ్రప్రజలు అర్థం చేసుకోగలుగుతారని, యీ విధమైన కృషికి యీ తీర్మానం దోహదం చేస్తుందని ఆశిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. రామచంద్రరావు:—అధ్యక్షా, 15 రోజులక్రితం శ్రీనగర్ సమీపాన ఒక చిన్న గ్రామం పోలీసు అధికారులు వుండే స్థలానికి వ్యక్తి పరుగుతో రావడం, అయ్యా, ఎవరో వచ్చారు, మాపైన దౌర్జన్యచర్యలు చేస్తున్నారు. మీరు రక్షించడానికి రండి అని అభ్యర్థించడం, శ్రీనగర్ లో పోలీసు ముఖ్యాధికారి పోలీసు డి. ఐ జి నాయకత్వాన కొందరిని తీసుకొని ఆ గ్రామంపైపు పోవడం ఆ గ్రామాన్ని గాలించి గాలించి చూచినా ఎవరూ కనబడకపోవడం—ఒక వ్యక్తి ఫకీరు వేషం, నిండా బ్లాంకెట్స్ కప్పుకొన్నాడు, డి ఐ జి. గారు సొంతం ఎకాస్ట్ చేశారు ఎవరు నీవు అని. కాని జవాబు లేదు. అక్కడ నుంచి యింకొక స్థలానికి తరలిపోదామని ఆ పోలీసు ఫోర్స్ డి. ఐ జి నాయకత్వాన పోతుంటే, కాస్త వెనుకకు తిరగగానే వెనుకనుంచి స్టెన్ గన్ తీసుకొని వారిపైన ఆక్రమణ చేయడం—స్టెన్ గన్ శబ్దం వినగానే ఆ గ్రామ సరిహద్దు లలోనే కాచుకొనివున్న వందమంది వచ్చి ఆ చిన్న పోలీసులు మూకపై పడడం—చిన్న సంఘటన. కొంతమంది పోలీసు అధికారులు అక్కడ చనిపోవడం పంభవించింది. ఇందులో ఏదో అర్థం వుంది. 15 రోజుల క్రితం ఒక సంఘటన జరిగింది. ఆకస్మాత్తుగా జరిగింది. పాకిస్తాన్ వైపు నుంచి జరిగింది. పోలీసు దళాలకు సంబంధించిన కొంతమంది వ్యక్తులు చనిపోయారు. మన ప్రభుత్వం వారు ఆది ఒక జస్ట్ సర్ప్రయిజ్ అటాక్ అనుకున్నారు. It is surprising It was more a case of astonishing than anything else. అంటూ వచ్చారు గాని ఆ ఒక్క చిన్న సంఘటన పరంపరలో ఒక లంకెగా జరిగిన సంఘటన. మొన్న ఒక వారం, పది, పదిహేనురోజులక్రిందట జరిగిన సంఘటన వుంది. మనం 1947 లో స్వరాజ్యం సంపాదించుకున్నాము, ఆగస్టు నెలలో స్వరాజ్యం, అక్టోబరు నెలలో పాక్ దురాక్రమణ. ఆ దురాక్రమణ పాట్రన్‌కు, నేటి పాట్రన్‌కూ ఏమి మార్పు వుంది? అప్పుడుకూడ వారు శ్రీనగర్ ఎయిర్ స్ట్రిప్ ఆకస్మాత్తుగా ఆక్రమించుకుంటామని ప్రయత్నం చేశారు. అప్పట్లో మన

ఎయిర్ మార్షల్ ఇంగ్లీషువారు వుండేవారు. అయన మనకు ఏమి సలహా యిచ్చారు? మీ స్పిట్ ఫైర్స్ ఎయిర్ స్ట్రిప్ పైపోయి, ఫోర్టెస్‌ను లాండ్ చేయలేవు. కాబట్టి స్పిట్ ఫైర్స్‌ను పంపవద్దు, నేను పంపదలచుకోలేదు నేను ఎయిర్ మార్షల్‌గా యీ సలహా యిస్తున్నాను అని పండిత నెహ్రూగారికి చెప్పారు. ఆ తరువాతకూడ లేహ్ లో మన సైనికులు పోవడం అత్యవసరమైనప్పుడు యీ ఎయిర్ మార్షల్‌గారు సలహా యిచ్చారు ఇప్పుడు పోవడం సమంజసం కాదు. ఎయిర్ బోగస్ ట్రూప్స్ తీసుకు పోలేరు అని స్పష్టంగా సలహా చెప్పాడు. కాని అక్కడనే మన పైలట్, సర్దార్ అమర్ సింగ్ అనే అతను కూర్చుని వున్నాడు.

సర్దార్ అమరసింగు అనే పైలటు అక్కడ కూర్చున్నాడు. అయన ఏమి అన్నాడు? సవినయంగా నేను indiscipline కు లోను అయినాను, వాకు తెలియకుండా నిన్ననే జనరల్ తిమ్మయ్యను లెహేకు తీసుకువెళ్ళి వచ్చాను, మన planes పోగలుగుతాయి, మీరు ఇలాంటి సలహా ఎందుకు ఇచ్చారు అని చెప్పే దుస్సాహసం చేసాడు. అదుస్సాహసం చేసిన పరిణామానికే పండిట్ నెహ్రూగారు aeroplanes అక్కడకు పంపారు, ఈ రెండు instances నేను సహేతుకంగా తమ సమక్షంలోనికి తెస్తున్నాను, మనం దానికి అలవడ్డామంటే-ఎంతవరకు పైటవారు వచ్చిమనలను కొట్టరో, చంపరో, దురాక్రమణ చేయరో, South East Asia లో మనది పెద్దదేశం; మనకు సౌజన్యత తెద్దామనే మహాత్వాకాంక్షమనకు ఉన్నది. దానికిలోనై ప్రతిసారి ఇలాంటి సంఘటనలు ఎరుగు తూంటే ఎదుర్కోలేక పోతున్నాము, మనం ఎదో కామన్వెల్తులో మెంబరుగా ఉన్నాము కాబట్టి ఇతర కారణాలు కూడా ఉన్నాయని చెబుతున్నారు. ఇంగ్లీషువారిపైకాస్త విశ్వాసం ఉంచి మనం మోసపోతున్నాము, జనరల్ బూచెర్ మన forces కు commander-in-chief గా ఉండేవారు, Air Marshall గా కూడా ఇంగ్లీషువారే ఉండేవారు, మన సైనికులు ఆగక ఆజాద్ కాశ్మీరు కూడా వశపరచుకు వేందుకు ప్రయత్నం చేసి ఉంటే ఒక వారం రోజులలో వశపరచుకోగలిగేవారని జనరల్ తిమ్మయ్య, జనరల్ కోహన్‌సింగు చెప్పారు. General Bluscher did not like it The Air Marshall did not like it Mount batten did not like it దాని ఫలితంగా కాశ్మీరు సమస్య 18 సంవత్సరాలై స్వతంత్రం వచ్చినప్పటికి కూడా ఆదే ఉగ్ర రూపంలో మనలను కవ్వెడుతూ బాధపెడుతూ ఉన్నది వేడు కూడా మన కొండయ్యగారు అంటారు. ఇంగ్లీషువారు, అమెరికన్లు తప్పకుండా ఆలోచిస్తున్నారు, South East Asia లో వారి ప్రాబల్యం పెరిగిపోతోంది; దానిని ఎదుర్కోవాలంటే ఒక వైపు భారత దేశం, రెండవ వైపు పాకిస్థాను ఈ రెండు దేశాలు కలిసి వైపాను వ్యతిరేకంగా పోట్లాడితే బాగుంటుంది అనే ఉద్దేశంతో పాకిస్థాన్ రెండవ campలోనికి పోకుండా వారి campలోనే ఉంచే ఉద్దేశంతో పాకిస్థాన్‌కు అపుడప్పుడు సహాయపడుతున్నట్లు మనకు కనబడుతోందని కొండయ్యగారు అన్నారు, వారికి నేను ఒక చిన్న మనవి చేయదలచుకున్నాను. పాకే ఇంతసహాయం వారి సహాయంలేకుండా వచ్చాడు.

ఆ సహాయం చేయడంలో వారి ఉద్దేశం కేవలం చైనా ప్రాబల్యం పెరిగిపోతోంది, దానిని ఎదుర్కొనేందుకు ఒక వైపు పాకిస్థాన్ మరొక వైపు భారత దేశం రెండూ జంటగా వ్యతిరేకంగానో లేచడాలనే ఉద్దేశమయితే ఆ ఉద్దేశంలో వారు ఎంతవరకు సఫలీకృతులైనారని నా ప్రశ్న అమెరికా కనీసం 00 కోట్ల రూపాయల యుద్ధ సామగ్రిని మొన్న మొన్ననే పాకిస్థానుకు అప్పగించింది ఆ యుద్ధ సామగ్రిని ఎవరికి వ్యతిరేకంగా ఉపయోగపడుతుంది? చైనాకు వ్యతిరేకంగా కాదు ఉపయోగపడేది, చైనాతో పాకిస్థాన్ కలిసిపోయిందనే విషయం అమెరికన్లకు ఇంగ్లీషు వారికి తెలిసిపోయిందని వారు అంటున్నారు. తెలిస్తే దాని పరిణామం ఏమిటి? ఇంతవరకు intruders వచ్చారు. infiltration జరుగుతోంది. అమెరికన్ weapens మనకు వ్యతిరేకంగా ఉపయోగించబడుతున్నాయి. మొన్న మన బ్రిగేడియర్. 19 మంది ఆఫీసర్లు చచ్చి పోయారు మనసైనికులు చచ్చిపోయారు. అంతకు పూర్వం బ్రిగేడియర్ ఉస్మాన్ చచ్చిపోయారు కర్నల్ రాయ్ చచ్చిపోయాడు. మేజర్ సోమనాథ్ చచ్చిపోయాడు. ఎంతో పెద్ద యుద్ధ నిపుణులు ఈ కాశ్మీరులో జరుగుతుండే మహా హోమంలో ఆహుతిఅయి పోయారు. ఇప్పుడు కూడా మనం ఇంగ్లండు, అమెరికాలు చేసే తప్పుడు ప్రయత్నాలకు వాళ్ల ఆ ప్రబుద్ధతను అజ్ఞానాన్ని గుర్తించలేక వారి సైనేవిశ్వాసం పెట్టుకుని ఉంటే ఎట్లాగ? East పాకిస్థాన్‌కు చైనా తన వశంలో ఉంచుదలచుకున్నదని వారు అన్నారు ఇప్పుడు East పాకిస్థాన్ ఎవరి వశములో ఉన్నదని నేను అడుగుతున్నాను. East పాకిస్థాన్ పాకిస్థాన్ వశములో మున్నదా, జనరల్ అయూబ్ వశములో ఉన్నదా? జనరల్ అయూబ్ తన సైనికులను అక్కడకు పంపుతున్నాడు అదనంగా అక్కడ కొన్నిడివిజన్లు పంపడుతూన్నాయి. ఆ డివిజన్లు అన్నీ peking oriented and aligned వారి war-machinary మాదిరే ఇది తయారవుతోందని చెప్పడానికి సాహసిస్తున్నాను. ఆరు వేలమంచి గొరిల్లా యుద్ధానికి సంసిద్ధం చేస్తున్నారని కొండయ్యగారు అన్నారు. అయితే అంగ్లో అమెరికన్లు ఏమి చేస్తారు? అటువైపు energies ను వారు మరల్చక పాకిస్థానుకు అదుపులో ఉంచడానికి ప్రభుత్వం చేయక ఎంతవరకు భారత దేశాన్నే అదుపులో ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నారు. కచ్ ఎగ్రిమెంటు జరిగింది. విల్సన్ చేయించాడు. ఎందుకు చేయించాడని అడుగుతున్నాను. ఆ task జరగకుండా ఉంచే భారతీయ సైన్యాడు తప్పకుండా సంపూర్ణ కచ్ ప్రాంతాన్ని వశములో ఉంచుకొనేవారుకదా, P ct ప్రకారం 20 మైళ్ల strip లో patrol చేయవచ్చునే లజ్జాస్పదమైన నామోషికరమైన conditions pacts లో లేకుండేది కదా. ఇంతటి దురవస్థ పడి యుండేది కాదుకదా!

(Mr Speaker in the Chair)

ఎందుకు చేపారు? అప్పుడు ఆలోచించలేదు. ఇప్పటికీ ఆలోచిస్తున్నట్లు మనకు కనబడడం లేదు. భారతదేశానికి సంబంధించిన ఎల్. బి. శాస్త్రిగారు అమెరికాకు సంబంధించిన ఎల్.బి.జాన్సన్ వారిరువురు కూర్చుని pre-planned గా

లక్ష్యసాధనకై సరియైన ప్రయత్నం చేయడం లేదని స్పష్టంగా చెప్పగలను. ఒకవైపు వియత్నాంలో చైనాకు వ్యతిరేకంగా communist forces కు వ్యతిరేకంగా ఎల్. జాన్సన్ సైన్యాలు పోరాడుతున్నాయి కాశ్మీరులో అదేవరిస్థితిని మనం force చేస్తున్నాము. ఒక కర్నల్ను news week correspondent పోయి అడిగినాడట—అయ్యా. మీరు మొన్ననే కొంతమందిపై దౌర్జన్యం చేసారని గ్రామస్థులపై దౌర్జన్యంచేసారని కొన్ని huts కాల్చారని అన్నారు. అట్లా కాల్చడంవల్ల దుష్పరిణామం ఉండదా, south vietnam ప్రజలు మీకు వ్యతిరేకం అయిపోరా, స్థానికబలం, సహాయం లేకపోతే మీరుఎలాగు పోరాడగలుగుతారు, విజయం ఎట్లాహస్తగతం అవుతుంది అని ప్రశ్నించారు. కర్నల్ ఏమన్నాడంటే మీరుచెప్పే మాటలలో అర్థంలేక పోలేదు, మీవాదనలో బలం వున్నది: అయితే ఒక్కమాట తెలియజేయదలచుకొన్నాను; ఈ గుడిసెలను మేము కాల్చకపోతే వాటిలో ఎంతోమంది వియత్కాంగ్ వారున్నారు South vietnam వారికి వియత్ కాంగ్ వారికి భేదంలేదు. Physically they are one. Facial resemblences are aken. వారిలో చెడ్డవాడుఎవడు? సహకరించేవాడు ఎవడు? ఇది ఎట్లా తేల్చుకోవాలని ప్రశ్నించాడు. వీత్కాంగ్లో పోరాడే అమెరికన్ సైన్యాలు ఏదుస్థితిని ఏ బాధలను ఎదుర్కొంటున్నాయో కాశ్మీరులో కూడా మనం అదే దుస్థితిని ఎదుర్కొంటున్నామని చెప్పడానికి నేను సాహసిస్తున్నాను. ఒక వైపు ప్రభుత్వం తన ప్రజల సహాయం పొందాలని అంటున్నారు. స్థానిక ప్రజల సహాయం పొందేందుకు మనం ప్రయత్నం చేయాలి. కాని ఆ స్థానిక ప్రజలు మనకు తోడ్పడడానికి సంసిద్ధంగా ఉన్నారా అనేవిషయం తేల్చుకోవాలి. పాకిస్ తాన్ ప్రభుత్వం అక్కడ ఉన్నది. అక్కడ ఇంకోపురోభివృద్ధిఅయి పెరగనీయ వలసిందిగా మేము వరమాళ్ళుల్ని ప్రార్థిస్తున్నాను. పాకిస్ తాన్ పెనుక ఉండేవారు దానికి అనుగుణ్యంగా కాశ్మీరులు భారతదేశపు నివాసులు, కాశ్మీరు భారతదేశంలో అవిభాజ్యభాగం అండగా ఉంచేందుకు ప్రయత్నం చేసే పోరాటంలో వీరందరు తోడ్పడుతారా అనేది వారి ప్రశ్న, అట్లా తోడ్పడి ఉండినట్లయితే మారువేషములో వచ్చిన ఆ ఘాతుకుల అనుచరులు వందమంది అక్కడ దాగియున్న విషయం గ్రామస్థులకు తెలియదాని తెలిసేవారు దాచుకున్నారంటె అర్థం ఏమిటి? కాబట్టి మేము చెప్పేది ఏమిటంటే విషయాలు సక్రమంగా గ్రహించాలి. ఏదోఒకరు చెబుతున్నారు, వాగుతున్నారు అందులో సత్యం ఏమిఉన్నదో విచారించక తృణీకరించి త్రోసి పారవేయకూడదు కేవలం కాశ్మీరులోనేకాక యావద్భారతదేశంలో ఇలాంటివారు చాలా మంది ఉన్నారు. నోటితో ఎదోమాటలు చెప్పవచ్చును, హృదయ సైర్మల్యంఉన్నదా అని ప్రశ్నిస్తున్నాను, హృదయ సైర్మల్యం లేదు. హృదయంలో మరొక అభిప్రాయం ఉంటే దానిని దాచుకుంటూ దేశానికి వ్యతిరేకంగా విద్రోహంగా పాటుపడే శక్తులకు దేశద్రోహ శక్తులకు సహాయపడుతూ ఉన్నారు. అటువంటి వారు జాశ్మీరులోనే కాదు, భారత దేశంలో ఎంతో ఉన్నారని తెలుసుకొని వారి

సిస్తున్నాను నేను తురకకు వ్యతిరేకంగా ఏమీ చెప్పదలంచలేదు కాని ఒక విషయం మాత్రం నేను వారికి మనవి చేయదలంచాను నా మాటను వారు అపార్థం చేసుకోకూడదని నా విజ్ఞాపన అది ఏమిటంటే మనదేశంలో అయిదుకోట్లమంది ముస్లిములు ఉన్నారు అయిదుకోట్ల ముస్లిములను భారత దేశంనుంచి తొలగిపొమ్మని చెప్పడంకంటె మౌఢ్యమైన విషయం యింకొకటి ఉండదు నేను ఎప్పుడూ అలాచెప్పను. కాని ప్రభుత్వముతో నేను ప్రార్థన చేసేది, ముస్లిములతో నేను ప్రార్థించేది ఏమిటంటే Dont fo ge. that y u are from o e a·d t'ie ram st ck మీరందరు ఒకటే జాతికి సంబంధించినవారు అనే విషయం మరువవద్దు. ఇదే కాశ్మీరు విషయంలో చెప్పాలంటే కాశ్మీరు అనేది ఎవరివల్ల కలిగింది ఒకప్పుడు ఇది ఒక సరోవరంక్రింద వుండేవి ఆ సరోవరమును పూర్తిగా అక్కడ నీరులేకుండాచేయడానికి కశ్యప మహర్షి ప్రయత్నం చేశారు నేటి కాశ్మీరు భూలోకస్వర్గంగా మనదేశ ప్రజలు అనుభవించడానికి ప్రపంచ ప్రజలు లాభపడడానికి అస్తిత్వంలోకి వచ్చింది వారి అనంతరము మహర్షులు త్యాగాలు చేశారు తపస్సు చేశారు అలాంటి కాశ్మీరులో ఒకప్పుడు రామచాంద్ రాజుగా ఉండేవాడు. ఆరాజు కాస్త బలహీనుడు బలహీనుడు అయినందున ఏమి చేశాడు? సంతానం లేనందున టిబెట్టునుంచి రామచంద్రషా అనేవ్యక్తిని prince గా తెచ్చుకున్నారు అతనితోపాటు పామీర్ అనేవ్యక్తిని తెచ్చుకున్నాడు వీరిరువురి సహాయంచేత కాశ్మీరులో అతను రాజ్యం కొనసాగించడానికి ప్రయత్నం చేశారు. కాని అచిరకాలంలోనే చచ్చిపోయాడు. రామచంద్రషా అప్పటికి రాజుగా మారాడు. రాజ్యము హస్తగతంచేసుకుని రామచంద్రషా ఎంతోమంది పురోహితులను ప్రార్థించాడు నేను రామచంద్రషాను టిబెట్టునుంచి వచ్చిన రాకుమాడము మీ ధర్మం గ్రహించదలచాను. హిందువుగా మార్చండి అని ఎంత ప్రాదేయపడినా అప్పటి మూర్ఖులైన బ్రాహ్మణులు హిందువుగా మార్చడానికి సంసిద్ధము కాలేకపోయారు కాని అప్పుడు బుల్‌బుల్‌షా ఫకీరును అభ్యర్థించారు. ఆ అభ్యర్థన వినగానే తక్షణమే ఆతనిని తురకగా చేశారు ఇది కల్లబొల్లి కథలు చెప్పడంలేదు నేను చెప్పేది Lord Bedhood అనే పెద్ద కన్సర్వేటివ్ పార్టీయొక్క లీడరు వ్రాసిన గ్రంథం. "కాశ్మీర్" అనే గ్రంథంనుంచి కొన్ని విషయాలు చెబుతున్నామగాని సొంతంగా పుట్టించి యిక్కడ చెప్పడంలేదు. ఆయన తురక మతం గ్రహించగానే ఆ రాజ్యంలో ఉండే ఇతరులను అదే మతాన్ని గ్రహించాలని బాధించాడు రామచంద్‌షా అనేవాడు చచ్చిన తరువాత పామీర్ అనేవాడు రాజ్యం హస్తగతం చేసుకున్నాడు. రామచంద్‌షా అంత దౌర్జన్యం చేయలేకపోయినా పామీర్ చాలా దౌర్జన్యం చేసినాడు నేను చెప్పే ఉద్దేశం ఏమిటంటే మనం అందరము ఒకటే stock కి చెందినవారము హిందువులైనా, తురకలైనా, క్రైస్తవులైనా ఈ దేశంలో ఉండినవారము ప్రాచీనకాలంనుంచి ఉండినవారము మన రక్తనాళములలో ఒకే రక్తం ప్రవహిస్తున్నదనేమాట మరవకూడదు. We belong to one and the same race, we belong to one and the

same nation అనే మాట మరవకుండా ఉండాలి ప్రభుత్వాన్ని నేను ప్రార్థించేది మన దేశంలో ఉండే ఇతర మతాలకు సంబంధించినటువంటి వారిని మనకు అనుకూలముగాచేసి జాతికి సంబంధించిన విశ్వాసము వారిలో కలిగించే ప్రచారము చేసి ప్రబోధముచేసి ఒకే జాతిగా నిర్మించితే యిప్పుడు కాశ్మీరులో పాకిస్తాన్ నిలచిఉంటే పరవాలేదు. చైనా తరపునుంచి చైనీయులు వచ్చినా ఫరవాలేదు. యావత్ ప్రపంచాన్ని ఎదుర్కొనే బలపరాక్రమములు మనకున్నాయని నిరాటంకముగా చెప్పగలను. కొండయ్యగారు ఒక సంగతి చెప్పారు. ఒకవైపు పూర్తిగా కాశ్మీరును మన దేశంలో కలుపుకొనడానికి ప్రయత్నించేసి యావత్ శక్తిని అక్కడ కేంద్రీకరించినట్లతే ఇంకోవైపు చైనా దేశస్థులు దురాక్రమణ జరుపవచ్చు. ఎంతో యిబ్బంది వారు చేయవచ్చునన్నారు వాస్తవంగా కాశ్మీరులో కేవలం పాకిస్థానే పోరాడుతున్నాదా? కాశ్మీరులోకూడా చెనా పాకిస్థాన్ ఇరువురు కలసి పోరాడుతున్నారు. పాకిస్థాన్‌కంటె చైనాయే బాట్లాడుతున్నది అంటే యింకా చాల ఉపయుక్తంగా ఉంటుందేమో. ఇక్కడకూడా చైనానే ఎదుర్కొన వలసివస్తుంది. మన దేశాన్ని సమరశాశక్తివంతంగా చేసుకోవాలంటే కేవలం ఎనిమిది లక్షల సైనికులు సరిపోరు. పంచవర్ష ప్రణాళికలు వేయవలసివస్తుంది. మన war machinery బలీయముగా చేసుకోవాలి. ఒక్కమాట చెబుతాము విశేషముగా చెప్పదలచుకోలేదు. మన ప్రభుత్వం యిక్కడ ఉన్న ప్రజలందరితో సద్భావము create చేయడానికి రెండుమేషన్స్ థియరీరోజూ ప్రతిబోపాకిస్తాన్ రేడియోద్వారా యితర్రాజ్యాలకు గుత్తున్నదానిని తప్పకుండా అరికట్టాలి. అవిధంగా చేస్తేతప్ప కాశ్మీరు ప్రజలపట్ల సానుభూతి తెలిపినవాడు కాజాలరు. కాశ్మీరులో విజయంసాధించాలంటే యావద్భారతదేశంలో national solidarity ఉండాలి. దుష్ట సంఘటనలు జరగకుండా ఉండాలి అప్పుడే కాశ్మీరు ప్రజలకు అండగా విజయమని హామీ యివ్వడంలో అర్థం ఉంటుంది. లేకుంటే అర్థం ఉండదని స్పష్టపరచదలచుకున్నాను. కాంగ్రెసు బెంచెస్ తరపునుంచి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. కాని ఒక విషయం మాత్రం చెప్పదలచాము. మేము మీతో ఉన్నాము. మీకంటే ముందుకూడ ఉంటాము. కాని మీరు మమ్ములను తీసుకొని వెళ్లడానికి ప్రయత్నం చేయండి. మీరు ఒకవేళ చైనా దురాక్రమణ మంచి మన దేశాన్ని రక్షించ లేరని గ్రహించండి. అనిమనవి చేస్తున్నాము. నాకు అవకాశం యిచ్చినందుకు కృతజ్ఞత చెబుతూ ముగిస్తున్నాను.

Mr. Speaker :—There are still a number of members who want to participate, I do not know how I will be able to adjust the time. I think we will go on with this motion till 1.30 P. M. and take up Government motions in the evening. I would like to give an opportunity to every member who would like to participate. So far as time is concerned, I am not able to spare as much time as each member wants. I request hon. members to co-operate with me in trying to finish this resolution at least by 1.30. It is a very important resolution

and st is better every member is given an opportunity Tnough Ramachander Rao has taken 20 minutes, we do not regret it,

Now I request Sri Chowdari to speak.

న్యాయశాఖా మంత్రి(శ్రీ పి. వి. నరసింహారావు) -అధ్యక్ష మహోదయా, మన దేశరక్షణకు సంబంధించిన తీర్మానాలు సాధారణంగా రాష్ట్రవిధానసభలో చర్చకురావు. కాని దేశం ఒక అసాధారణమైన పరిస్థితిని ఎదుర్కొనవలసి వచ్చినప్పుడు యిటువంటి తీర్మానాలు మనం చర్చించడం, మన యొక్క సమైక్యమైనటువంటి అభిమానాన్ని ప్రదర్శించడం అవసరం అవుతుంది. ఈ తీర్మానాన్ని మిత్రులు శ్రీరామమూర్తిగారు ప్రవేశపెట్టినప్పుడు మనకు పరస్పరంగా అనేక విషయాలలో ఎన్ని అభిప్రాయభేదాలు ఉన్నప్పటికీ దేశ రక్షణకు సంబంధించి, మన దేశంలో ఉన్నటువంటి సమైక్యతమ ఏకాభిప్రాయాన్ని వ్యక్తపరచడానికి గౌరవసభ్యులందరు తమ తమ దృక్పథాలకు అనుగుణంగా చాలా చక్కని ఉపన్యాసాలు చేయడం ముదావహం. దృక్పథ భేదాలు ఉండవే ఉన్నాయి. అసలు దేశంలో ఉన్న గొప్పతనమేయిది. మనలో ఎంతో భిన్నత్వం ఉన్నది. ఆ భిన్నత్వం మామూలుగా చాలా ఎక్కువగా కన్పిస్తూ ఉంటుంది గాని దేశానికి ఒక ప్రమాదం ఆసన్నమైనప్పుడు ఈ భిన్నత్వంలో అంతర్వాహినిగా ఉంటున్నటువంటి ఏకత్వం పైకి వస్తుంది. మామూలు సమయాలలో యీ ఏకత్వం అంతర్వాహినిగా వుండిపోయి పైకి కనిపించదు. దానిని అర్థంచేసుకోలేని వారేమో దేశంలో చాలా అనైక్యత ఉన్నది. దెబ్బలాడుకుంటున్నారు. సమైక్యత లేదు అనే ఒక భ్రమకు లోనవుతారు మనదేశంయొక్క చరిత్ర యిది. జీనియస్ యిది చైనాదురాక్రమణ సందర్భంలో అంతర్వాహినిగావున్న ఏకత్వం ఎట్లాఅయితే పైకి ఉబికి వచ్చిందో, అట్లాగే మళ్లీ యిప్పుడు దేశం అసాధారణ పరిస్థితిని ఎదుర్కొంటున్న సమయంలో సమైక్యత పైకి రావడం అనేది మనం చూస్తున్నాం. ఇది భారతదేశం యొక్క చరిత్రలో జరుగుతూ వచ్చింది. ఇప్పుడుకూడా మళ్ళీ జరుగుతూ వుండడం చాలా ముదావహం. అధ్యక్షా, ఇందులో అందరూవున్నారు. ఇంగ్లండువారూ వున్నారు, అమెరికన్లూ

వున్నారు రష్యావారూ వున్నారు అన్ని దేశాలకూ ఏదో విధంగా ఒకానొక పాత్ర వుంటూవచ్చింది. కాబట్టి, ఆ ఉపన్యాసాలలోకూడా ఆయాదేశాలకు, వారికున్న ఒత్తిమానాలూ, వారికిగల భావాలు, యివన్నీ అందులో ప్రతిఫలించక తప్పదు అంతేకాని, యీనాటి యీ పరిస్థితులలో మేము అంటే మేము అని ముందుకువచ్చి, ఎంత త్యాగానికైనా సిద్ధపడి దేశ స్వాతంత్ర్య పరిరక్షణకు, తమ తమ పార్టీలకు సంబంధించి యిక్కడ ప్రాతినిధ్యం వహిస్తూ గట్టిగా మాట్లాడడం అనేది మరింత ముదావహమైన విషయం. అయితే, యిప్పుడు అంతర్జాతీయ రంగంలో పది, పదిహేను, ఇరవై సంవత్సరాలుగా జరుగుతూ వచ్చినని అన్ని పరిణామాలను సమీక్షించడానికి సమయంలేదు. అవసరంకూడా లేదు ఈ అసాధారణమైన పరిస్థితిలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ యొక్క ఏకగ్రీవ మోదం యిది అని తెలియజేసేవిధంగా దీనిని భేదాభిప్రాయం లేకుండా ఆమోదించడం చాలా ముదావహం. ఇటువంటి ప్రతిధ్వని దేశం మారుమూలలనుండికూడా రావాలని కోరుతూ యీ తీర్మానాన్ని ఏకగ్రీవంగా, సంపూర్ణంగా బలపరచినవారందరికీ మరొకసారి అభినందనలు తెలుపుతూ, కాశ్మీర్ రంగంలో యీ పరిస్థితి ఎదుర్కొంటున్న కాశ్మీర్ ప్రజలకు, కాశ్మీర్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి సాదిక్ గారికి, వారందరికీ సంపూర్ణమైన, ప్రోత్సాహపూరితమైన యీ బలాన్ని నేను వారికి సమర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. Speaker —The question is

"This House notes with indignation the deliberate, treacherous and organised intrusion of Pakistan raiders into Kashmir on the eve of Kutch Agreement, threatening the integrity and security of this Country. In this hour of grave national danger, this House pledges its full support to the Government of India and calls upon the people to stand firmly united behind the Government and be prepared to make any sacrifice we are called upon to make, for the preservation of territorial integrity and National Honour"

Further this House notes with particular pride the courage and valour exhibited by the Indian Armed forces in combing out the intruders and repelling the attack.

The motion as adopted unanimously.

MOTION

re: Amendments to the first and second schedules to the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963

Mr. Speaker —The Minister for Labour will now move his motion

శ్రీ తెన్నేటి విశ్వనాధం:—అధ్యక్షా, దీనిని గూర్చి ఇందాక మనం అనుకున్నాంగదా ....

Mr. Speaker :—If it is in accordance with the rules, I have already used my discretion and it has been included in the agenda. There is no question of postponement unless the Government agrees.

(శ్రీ తెన్నేటి విశ్వనాధం — నేను చెప్పేదేమంటే —టాక్సేషన్ మెజర్స్‌కు సంబంధించి సరియైన టైము యివ్వకుండా హౌసులోకి తీసుకువచ్చే సంప్రదాయాన్ని తాము అడ్డుకోకపోతే యింక ఎవరు అడ్డుతారు ? వారికి ఎప్పుడూ మెజారిటీ వుంటుంది వారి యిష్టం వచ్చినట్లుగా తీసుకువస్తామంటే ఎట్లా ? దానిని తాము అడ్డుకోకపోతే యింకెవరు అడ్డుతారు ?

Mr. Speaker —Apart from that, I did not know that this was a taxation measure In fact, to be plain I did not know it was a taxation measure ; if it was known that it was a taxation measure, certainly I would have given more time I was not aware of it

(శ్రీ తెన్నేటి విశ్వనాధం — టాక్సేషన్ మెజర్స్ మూర్తి వచ్చినప్పుడు మూడు రోజులైనా టైము యివ్వడం తాము సంప్రదాయంగా పెట్టుంది. ఇప్పుడేదో అయిపోయింది ....

Sri B V Gurumurthy —Sir, I beg to move:

"That the following draft order which it is proposed to make in exercise of the powers conferred by section 17 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 (Andhra Pradesh Act 5 of 1963), for the purpose of amending the First and Second Schedules to the Act be approved

DRAFT ORDER

In exercise of the powers conferred by section 17 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 (Andhra Pradesh Act 5 of 1963), the Governor of Andhra Pradesh hereby makes the following amendments to the First and Second Schedules to the said Act.

AMENDMENTS

(1) In the said Act—

(1) in the First Schedule for items 3 and 4 and the entries relating thereto, the following shall be substituted, namely :—

(1)	(2)
	Rs nP.
3 GOODS VEHICLES :	
(a) Dot motor cycle trucks not exceeding 900 kgs , in laden weight	170.00
(b) Vehicles not exceeding 1,000 Kgs., in laden weight ..	200.00
(c) Vehicles exceeding 1,000 Kgs. but not exceeding 1,500 Kgs., in laden weight	270.00

(1)	(2)
(*d*) Vehicles exceeding 1,500 Kgs. but not exceeding 2,300 Kgs. in laden weight	300 00
(*e*) Vehicles exceeding 2,300 Kgs. but not exceeding 3,000 Kgs., in laden weight .	340 00
(*f*) Vehicles exceeding 3,000 Kgs., but not exceeding 4,300 Kgs., in laden weight .	380 00
(*g*) Vehicles exceeding 4,300 Kgs. but not exceeding 5,600 Kgs., in laden weight .. .	510 00
(*h*) Vehicles exceeding 5,600 Kgs., but not exceeding 7,600 Kgs., in laden weight .	590 00
(*i*) Vehicles exceeding 7,600 Kgs. but not exceeding 9,100 Kgs., in laden weight . . .	670 00
(*j*) Vehicles exceeding 9,100 Kgs., but not exceeding 10,700 Kgs., in laden weight	720 00
(*k*) Vehicles exceeding 10,700 Kgs., but not exceeding 12,700 Kgs. in laden weight .	760 00
(*l*) Vehicles exceeding 12,700 Kgs., but not exceeding 14,700 Kgs in laden weight .	820 00
(*m*) Vehicles exceeding 14,700 Kgs., but not exceeding 15,500 Kgs. in laden weight .	880 00
(*n*) Vehicles exceeding 15,500 Kgs., in laden weight .	The rate specified in item (*m*) plus Rs 25 for every 250kg. or part thereof in excess of 15,500 Kgs. in laden weight.

(*o*) ***Additional tax payable in respect of goods vehicles used for drawing trailers:***

(*i*) for each trailer not exceeding 1,000 Kgs. in laden weight	190 00
(*ii*) for each trailer exceeding 1,000 Kgs. but not exceeding 3,000 Kgs. in laden weight ..	280 00
(*iii*) for each trailer exceeding 3,000 Kgs. in laden weight	400 00

Provided that two or more goods vehicles shall not be chargeable under this clause in respect of the same trailer.

4. ***Motor Vehicles plying for hire and used for transport of passengers:***

(*i*) Vehicles permitted to carry in all not more than 5 persons	75.00

(1)	(2)
(*ii*) Vehicles permitted to carry more than 5 persons in all but not more than 7 persons in all, for every person other than the driver which the vehicle is permitted to carry	30 00
(*iii*) Vehicles permitted to carry more than 6 passengers and plying exclusively in the cities of Hyderabad and Secunderabad or within the limits of municipalities constituted under the relevant Acts relating to the municipalities in force in the State :	
(*a*) for every seated passenger (other than the driver and the conductor) which the vehicle is permitted to carry	60 50
(*b*) for every passenger (other than a seated passenger, the driver or the conductor) which the vehicle is permitted to carry .	18 00
(*iv*) Vehicles permitted to carry more than 6 passengers and not plying exclusively in the cities of Hyderabad and Secunderabad or in the municipalities aforesaid :	
(*a*) for every seated passenger (other than the driver and the conductor) which the vehicle is permitted to carry	67.50
(*b*) for every passenger (other than a seated passenger the driver or the conductor) which the vehicle is permitted to carry	22.50

Explanation :

The number of persons or passengers which a vehicle is permitted to carry shall,—

(*i*) in the case of a motor vehicle in respect of which a permit is granted under the Motor Vehicles Act, 1939, be the number of persons or passengers which the Motor Vehicle is authorised to carry by the permit ; and

(*ii*) in the case of a motor vehicle plying for hire or for reward without a permit granted under the Motor Vehicles Act 1939, be the maximum number of persons or passengers which the vehicle may be permitted to carry if a permit were granted under the aforesaid Act.

(3) in the Second Schedule, for item 8 and the entries relating thereto, the following shall be substituted, namely :

(1)	(2)	(3)
3. GOODS VEHICLES :	Rs nP	Rs nP
(a) Vehicles not exceeding 1,000 Kgs in laden weight. .. .	22 00	81 00
(b) Vehicles exceeding 1,000Kgs but not exceeding 1,500 Kgs , in laden weight	30 00	111 00
(c) Vehicles exceeding 1,500 Kgs but not exceeding 2,300 Kgs in laden weight	38 00	122 0
(d) Vehicles exceeding 2,300 Kgs but not exceeding 3,000 Kgs in laden weight	38 00	141 00
(e) Vehicles exceeding 3,000 Kgs. but not exceeding 4,300 Kgs , in laden weight .	42 00	155 00
(f) Vehicles exceeding 4,300 Kgs but not exceeding 5,600 Kgs in laden weight	57 00	211 00
(g) Vehicles exceeding 5,600 Kgs but not exceeding 7,600 Kgs in laden weight	66 00	214 00
(h) Vehicles exceeding 7,600 Kgs but not exceeding 9,100 Kgs in laden weight	74 00	274.00
(i) Vehicles exceeding 9,100 Kgs but not exceeding 10,700 Kgs in laden weight .	80 00	296 00
(j) Vehicles exceeding 10,700 Kgs. but not exceeding 12,700 Kgs in laden weight	84 00	311.00
(k) Vehicles exceeding 12,700 Kgs but not exceeding 14,700 Kgs in laden weight .	91 00	327 00
(l) Vehicles exceeding 14,700 Kgs but not exceeding 15,500 Kgs in laden weight	98 00	368 00
(m) Vehicles exceeding 15500, Kgs. in laden weight .	. The rate specified in item (1) plus Rs 3 for every 250 Kgs. or part there of in excess of 15,500 Kgs in laden weight.	The rate specified in item (1) plus Rs.10 for every 250 Kgs. or part thereof in excess of 15,500 Kgs. in laden weight.

(1)	(2)	(3)	
(n) *Additional tax payable in respect of vehicles used for drawing trailers* —			
(*i*) for each trailer not exceeding 1,000 Kgs. in laden weight	..	21.00	78.00
(*ii*) for each trailer exceeding 1,000 Kgs. but not exceeding 3,000 Kgs. in laden weight.		31.00	115.00
(*iii*) for each trailer exceeding 3,000 Kgs. in laden weight	..	44 00	168.00

Provided that two or more vehicles shall not be chargeable under this clause in respect of the same trailer.

Mr Speaker:—Motion moved.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:— ఇక్కడ ఒక సమస్య వుంది ఒరిజనల్ ఆమెండుమెంట్ను తీసుకురావలయు నమకున్నప్పుడు ...

Mr. Speaker.— The House will take up discussion in the evening on this matter

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఇది అంత తేలికయిన దేమీకాదు. చిన్నగా చెబితే చెప్పవచ్చుగాని, యిది అంత తేలిక అయినది కాదు. షెడ్యూల్డు చూడండి. ఎనిమిది పేజీలు యిచ్చారు. అందులో ఏ విధంగా వుంటే వరసగా తమకు మనవిజేస్తున్నాను. మొదటి పేజీలో ఒకచోట 90 రూపాయలు పెంచారు. 490 నుంచి 590 వరకు పెంచారు, 520 నుంచి 620 వరకు పెంచారు.

Mr. Speaker :—He can raise that point afterwards. Now let us adjourn for Lunch.

The House then adjourned for Lunch till Four of the clock.

(The House reassembled after lunch at Four of the clock)

(Mr. Deputy Speaker in the Chair)

Bussiness of the House

Mr. Deputy Speaker :—Sri Vavilala Gopalakrishnayya may speak

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—మంత్రిగారు లేక పోతే ఎట్లా మాట్లాడడం ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఇక్కడ యిద్దరు మంత్రులు ఉన్నారు.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—మనం discuss చేస్తున్నది గోవుల రేమేళాను. Law మాత్రం కాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —వారు నోటుచేసుకుని concerned Minister వారికి చెబుతారు. మంత్రిగారు సమాధానం చెబుతారు.

Sri Tenneti Viswanadham.—What is written in the Agenda, Sir.

Mr. Deputy Speaker—Business left over అని ఉంది.

Sri Tenneti Viswanadham—This morning a business was taken up and the Hon Speaker announced that we will continue

Mr Deputy Speaker.—The Minister has introduced the Bill and that will come up after this is over.

(శ్రీ తెన్నేటి విశ్వనాధం :— ప్రొద్దున్న మొదలు పెట్టినది ఎలా ఆపుదల చేస్తారు, except by a motion ?

(శ్రీ పి. వి. నరసింహారావు :— నిన్న కూడ అదే జరిగింది. yesterday's spill over and today's spill-over are coming up now so naturelly the arlier spill over will come earlier

(శ్రీ తెన్నేటి విశ్వనాధం — అయ్యా there is two much of spilling

(శ్రీ వంకా సత్యనారాయణ — హెచ్చు spilling అయితే building పడి పోతుంది. ఒక spill over అయిన తరువాత రెండవది ప్రారంభిస్తే బాగుంటుంది

(శ్రీ ఎ సర్వేశ్వరరావు :— ఉదయం spill over ఉదయానికి రావాలి. మధ్యాహ్నం spill over మధ్యాహ్నానికి వస్తుంది ఇవ్వాళ ఉదయం spill over రేపు ఉదయానికి నిన్నటి మధ్యాహ్నం spill over ఇవ్వాళ మధ్యాహ్నానికి వస్తుందా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — అట్లా ఏమీ కాదు

Sri Tenneti Vishwanatham :—There is a specific Rule on the point ఒక subject ఏదయినా తీసుకుంటే దానికీ ఏదో ఒక అంతం చూపించాలి. Adjourn చేయడమో, finish చేయటమో pass over చేయడమో చేయాలి.

(శ్రీ పి. వి. నరసింహారావు —అది నిన్నటిదానికికూడా apply కావాలి.

(శ్రీ తెన్నేటి విశ్వనాధం .—మనకున్న రూల్సు ప్రకారంసభ యెదుట ఉన్న అంశాన్ని పూర్తి చేయడమో వాయిదావేయడమో ఏదో ఒకటి చేయాలి. ఒక motion ద్వారా చేయాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ .— అట్లా కాదు

(శ్రీ తెన్నేటి విశ్వనాధం .—మీ యిష్టం. After all I can only show the light. If people do not follow . .. .

Sri P V. Narasimha Rao —The same light may be applied to yesterday's proceedings.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — Religious Endowments Bill ప్రొద్దున మధ్యాహ్నం తీసుకోనేలేదు. మధ్యాహ్నం ఎజెండాలో ఏది ఉంటే అది తీసుకున్నాము.

(శ్రీ) తెన్నేటి విశ్వనాధం :— ప్రొద్దున ఏమి జరిగింది ? Is this a different meeting?

Mr Deputy Speaker —It is continuous.

(శ్రీ) తెన్నేటి విశ్వనాధం :— Continuous కాబట్టి ప్రొద్దున మన ఎదుట నున్న business పూర్తి చేయనిదే ఇంకొకటి తీసుకొనడానికి వీలులేదు. నిన్న పొరపాటువల్ల జరిగితే ఒక పొరపాటుని precedent గా తీసుకోడానికి వీలులేదు.

Mr Deputy Speaker.— Whatever was left in the morning we take it up in the evening.

Sri Tenneti Viswanatham — There is nothing wrong in doing it. To do otherwise, the rule must be amended A motion may be tabled to amend the Rule. We are the masters of our procedure. We can afford to be irregular

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, తమరు చెప్పినది correct. నిన్న ఉదయం వచ్చింది ఇవ్వాళ ఉదయం వచ్చింది. నిన్న సాయంత్రానిది ఇవ్వాళ సాయంత్రం వస్తుంది ఇవ్వాళ ఉదయానిది రేపు ఉదయానికి వస్తుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — ఆదికాదు. This motion will continue in the business of this afternoon

(శ్రీ) పి.వి. నరసింహారావు:— ఒక వేళ taxation తీసుకోరలచుకుంటే I am prepared to take notes. It cannot be insisted that the concerned Minister should be here I will take notes and the concerned Minister will reply. Convenience కొరకు అవ్వాము. If the House is pleased to take up this matter I will reply. If it is insisted that the light shown by hon. Sri Viswanadham should be followed let us take a decision. I will take notes and the concerned Minister will reply

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— ఎజెండాలో ఎట్లా ఉందో అట్లా జరుగుతుంది. ఈ అంశం అయ్యేలోపల (శ్రీ) గురుమూర్తిగారు వస్తారు.

Sri Tenneti Viswanatham.—I am in complete agreement. All that I want is that a motion be passed to take up the next subject

మిస్టర్ డిప్యూటీస్పీకర్:— అవసరం లేదనుకుంటాము.

(శ్రీ) తెన్నేటి విశ్వనాథం:— Business Rules ఎందుకండి, మార్చేద్దాం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— ఎజెండాలో ఉన్నప్రకారం చేద్దాము.

Sri Tenneti Viswanatham.—A subject must be disposed of before another is taken up.

మిష్టర్ డిప్యూటి స్పీకర్:— రూలు చూపించండి.

Sri Tenni Viswanadham — There is always a definite Rule that the House cannot have two subjects before at the same time One subject has been taken. What is the disposal we have given to it?

(శ్రీ బి (శ్రీరామమూర్తి — Business Advisory Committee వారు business ను dce de చేసేటప్పుడు ప్రొద్దున మాత్రమే సెషను ఉంటుందని వారు ఊహించి ఆ ప్రకారం subjects నిర్ణయం చేయడంజరిగింది. తదనంతరము మరికొన్ని subjects మీద discussion కావాలనుకొన్నప్పుడు కేవలం దాన్ని గురించి మధ్యాహ్నం sitting అవసరమని నిర్ణయం చేసుకొన్నారు. ఆ రకంగా నిర్ణయం చేసుకున్న subjects నిన్న మధ్యాహ్నం discuss అయినవి. అందుచేత ముందునుంచి నిర్ణయం చేసిన అంశాలు ప్రొద్దున్న మాత్రం discuss అవుతున్నాయి. మధ్యాహ్నం అని నిర్ణయించినవి మధ్యాహ్నం discuss అవుతున్నాయి. ఇది మధ్యాహ్నం సెషను పెట్టడంలో ఉద్దేశ్యం. ఇదీ ఇందులో ఉన్న వరుస. ఇదీ ఇందులో ఉన్న క్రమము అందుచేత నిన్న మధ్యాహ్నం మిగిలిన అంశాలు యిప్పుడు రావడం క్రమమైనదని మనవిచేస్తున్నాను.

మిష్టర్ డిప్యూటి స్పీకర్.— సరే దీనిలో uregularity ఏమీలేదు. Let us take the Public Service Commission Report first, Sri Vavilala Gopalakrishnayya will please continue

DISCUSSON ON THE REPORT OF THE ANDHRA PRADESH PUBLIC SERVICE COMMISSION FOR 1962-63.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.—అధ్యక్షా, నిన్న మాట్లాడుతూ చాలావు సగం పూర్తి చేశానుకొంటాను. మిగిలింది లాంగ్వేజ్ విషయం ఒకటి వచ్చిందనుకొంటాను. పబ్లిక్ సర్వీస్ కమీషన్ రిపోర్టులో పేజి 112 లో ఒక విషయం చెప్పారు. అందులో "Some candidates have written in 'Vyavaharika' language. This is not permitted in an examination. అని వుంది. వ్యవహారిక భాష వద్దని ఎవరు చెప్పారు? ఇది పి. ఎస్. సి లోకి లిటరరీ టెస్ట్ తీసుకువస్తున్నారా? ఇది చాలా రోజుల నుండి జరుగుతున్న వివాదం. తెలుగుభాషలో వ్యవహారికం వుండాలా, శుద్ధ గ్రాంధికం వుండాలా శిష్ట గ్రాంధికం వుండాలా అనే వివాదాలు చాలా వున్నాయి ఇప్పుడు మనం ఎంతవరకు వచ్చామంటే జనరల్‌గా వున్నది మరీ ఎవరికీ అర్థం కాకుండా వున్నది కాని తెలుగు కాకుండా సామాన్య తెలుగు వుండవచ్చునన్నారు. గవర్నమెంటు ఇంతవరకు ఒక లాంగ్వేజ్ శిష్ట వ్యవహారికమో, గ్రాంధికమో డిసైడ్ చేయలేదు. ఆ డిసైడ్ చేయని పరిస్థితిలో ఇప్పుడు పి. ఎస్. సి. లో వున్న స్టూడెంట్స్‌ను ఈ కారణంతో డిస్‌క్వాలిఫై చేయటం గవర్నమెంటు ఎక్కడయినా జి. వో. ఇచ్చిందా? జి. వో. ఇవ్వకపోతే పి ఎస్. సి వారు మళ్లీ పునరాలోచిస్తారు. జి. వో. ఇస్తే అది తప్పు అవుతుంది, అది మార్చాలి. మనకు తెలుగు లాంగ్వేజ్ డెవలప్ కావాలి. పాత పద్ధతిలో వుండటం కాదు

లేకపోతే అర్థం కాని భాష మాట్లాడటానికి కాని వీలులేదు. ఇదివరకు కాంట్రవర్సీస్ వచ్చాయి. కొక్కొండ వెంకటరత్నం పంతులుగారు, గురజాడ రామమూర్తిగారు వారంతా వివాద పడటం, చివరకు శిష్ట వ్యవహారిక మో, జనరల్‌గా వుండే వ్యవహారిక మో ఒప్పుకోవాలని అనుకోవటం జరిగింది. దానిని ప్రొహిబిట్ చేస్తూ ఏ ఆర్డరు లేదు. అందువల్ల నేను మనవిచేసేది దాన్నిగురించి కాస్త సీరియస్‌గా ఆలోచించి వ్యవహారికం కూడా ఎలా చేస్తామని చెప్పకపోతే మనకు వ్యవహారికం వుండి, గ్రాంథికం పుస్తకాలలో గ్రాయమంటే అసంభం అవుతుంది. తెలుగును అఫిషియల్ లాంగ్వేజ్‌గా గవర్నమెంటు జనరల్ పాలసిగా అంగీకరించింది. ఇంకా శాసనం రాలేదు కాని ఎనౌన్స్‌మెంట్స్, నోటిఫికేషన్స్ అన్నీ అయ్యాయి. కనుక ఇది కాన్‌స్టిట్యూషనల్‌గా ఇబ్బంది తప్పితే ఇంప్లిమెంటేషన్‌లో ఇబ్బంది లేదు. ఈ విషయంలో చిక్కు లేకుండా వ్యవహారికం అనేది సంపూర్ణంగా అమలుచేయాలి. వ్యవహారికం అంటే ఏమిటంటే అర్థం అయినంత వరకు వ్యవహారికం అవుతుంది. డిపైన్ చేసి వ్యవహారికం మాత్రం ఒప్పుకోటానికి లేదు. Hence, item (4) under the Note in the question paper may be added— "Answers should be in chaste Telugu". ఛేస్ట్ తెలుగు వుండాలని ఒప్పుకొన్నాము. వ్యవహారికం కూడా వుండాలి. వ్యవహారికం వుంటే చేడి తెలుగుకూడా వుంటుంది. ఛేస్ట్ తెలుగు అంటే శుభ్రమైన, స్వచ్ఛమైన, వినగల్గిన, సొంపైన తెలుగు. అది లేకపోతే అచ్చంగా గ్రాంథికం వాడినా, వ్యవహారికం వాడినా బూతులు తిట్టుకుంటున్నట్లుగా వుంటుంది. ఛేస్ట్ తెలుగు అవటంలో అభ్యంతరం లేదు కాని ఈ ప్రొహిబిషన్ అభ్యంతరమైనది. ప్రభుత్వ జి ఓ కాన్సిల్ చేయాలి. పి. ఎస్. సి. వారికి మనకు అభ్యంతరంలేదు. మేము చెప్పలేదని ప్రభుత్వం వెంటనే వారికి చెప్పాలి. కోపరేటివ్ ఇన్స్‌పెక్టర్స్, హెల్త్ ఇన్స్‌పెక్టర్స్ వున్నారు. పి. ఎస్. సి. సెలక్షన్‌లో హెల్త్ ఇన్స్‌పెక్టర్స్‌ను ఎప్పాయింట్ చేశారు. కొత్తగా వచ్చినవ్వుడు రూరల్ హెల్త్ సెంటర్స్ పెట్టారు. అక్కడ హెల్త్ ఎసిస్టెంట్స్‌ను పెట్టారు. హెల్త్ ఎసిస్టెంట్సును హైయ్యస్ట్ పోస్ట్‌గా వుంచి ఇదివరకే కాలూకా కొకరు చొప్పున పి. ఎస్. సి. ద్వారా ఫిక్సప్ అయినవారిని మీరు పనిచేశారు. కనుక యు మస్ట్ బి సజార్డినేట్ టు ది హెల్త్ ఎసిస్టెంట్స్ అని పాపిటరీ ఇన్స్‌పెక్టర్స్ క్రింద చేశారు. బట్ హిజ్ పోస్ట్ ఈజ్ హయ్యర్ దాన్ పాపిటరీ ఇన్స్‌పెక్టర్. పాపిటరీ ఇన్స్‌పెక్టర్స్‌కు ప్రమోషన్ వస్తే వీరు అవుతారు. ప్రమోటీ అయిన వాడిని ఇప్పుడు ప్రమోట్ కానివాడిక్రింద వేస్తున్నారు. వారు పి. యస్. సి. ద్వారా ఎప్పాయింట్ అయ్యారు. వారిని రెగ్యులరైజ్ చేశారు. 10, 15 సంవత్సరాలనుండి పనిచేస్తున్నారు వారికి ఈవాడు హెల్త్ డిపార్టుమెంటు ఒక ఆర్డర్ ఇచ్చింది, హెల్త్ ఇన్స్‌పెక్టర్స్ కేడరును ఎక్టివేస్తున్నామని. ఎక్టివేస్తే అభ్యంతరంలేదు. కాని పర్మిషన్ కమిషన్ ఆ ఉద్యోగాలు ఇచ్చినప్పుడు దానిలో రిజర్వు వుండాలి. అలా కాక అతనికి పకార్డినేట్‌గా వున్నవాడిక్రింద మీరు ఇతడే పోస్ట్ అంటే అది తప్పు అవుతుంది. అందువల్ల మనం వారితో ఉన్నాసం కలుగజేసుకుని నిర్ణయిస్తాం కలుగజేస్తున్నామని మనవిచేస్తున్నాము. మేము

నిన్న మనవిచేశాను. మునిసిపల్ కమీషనర్స్, లోకల్ బోర్డ్స్ ఎడ్మినిస్ట్రేటర్‌కు కొన్ని క్వాలిఫికేషన్స్ కావాలి, అవి లేవన్నారు, మళ్ళీ అవన్నీ ప్రెయారిటీ క్రింద వుంచుతామన్నారు. మళ్ళీ రెగ్యులర్ ఎప్పాయింట్‌మెంట్స్ అన్నారు ఇదివరకు వున్నవారిని రెగ్యులరైజ్ చేయండి అంటే వారు వుండటానికి వీలు లేదు అని చెప్పి వారిని తీసేసి reguwlar appointments పెట్టమంటే ప్రమాద పరిస్థితికి దారితీస్తుంది. 7 వ పేజీలో వున్నది చదువుతాను Under the caption "ndustries Department", the report says; "The Commission while according its concurrence for the continuance of these temporary appointments up to the end of June 1962 requested the Government to take immediate steps to make regulai appointments before the expiry of the aforesaid date." ఒక తేదీ పెట్టారు. ఆ తేదీలోగా రెగ్యులర్ ఎప్పాయింట్‌మెంట్స్ ఇవ్వమంటున్నారు వాటిని రెగ్యులరైజ్ చేయటమా లేక ప్రెష్‌గా ఉద్యోగాలు ఇవ్వటమా? రెండు విధాలా అర్థంచేసుకోటానికి అవకాశం వుంది. రెగ్యులర్ ఎప్పాయింట్‌మెంట్ ప్రెష్‌గా ఇస్తే మరి సీనియారిటీ ఏమౌతుంది? ఇదివరకునుండి పనిచేస్తున్నవారికి ప్రెష్‌గా ఎప్పాయింట్‌మెంట్స్ ఇస్తే సీనియారిటి పోతుంది, సర్వీసు లెక్కలోకి తీసుకుని ఆ రోజు నుండి ఎప్పాయింట్‌మెంట్ ఇస్తామని సర్వీస్ కౌంట్ చేస్తూ ఈరోజు ఇస్తే ఇంకో చిక్కు వుంది. సెంట్రల్ గవర్నమెంటు ఉద్యోగాలలో వారు చేరే రోజు లెక్కలోకి రాదు. వారికి ఎప్పాయింట్‌మెంట్ ఇచ్చిన రోజు లెక్క. 55రి గురికి ఎప్పాయింట్‌మెంట్స్ ఇస్తే వారు చేరకపోయినా ఎప్పాయింట్‌మెంట్ ఆర్డర్ ప్రకారం సీనియారిటీ ఇస్తారు ఇక్కడ కొత్త ఎప్పాయింట్‌మెంట్ ఇచ్చి రెగ్యులరైజ్ చేస్తే యాక్చ్యువల్‌గా ఉద్యోగంలో వున్నా లేటస్ట్‌గా ఉద్యోగం ఇచ్చారు. కనుక కొన్ని చిక్కులు రాలో తున్నవి కనుక ప్రభుత్వం వారికి అన్యాయం జరుగకుండా చూడవలసిన అవసరం వుంది.

Appointments made under Regulation 16 (*b*) of the Madras Public Service Commission Regulations, 1960, as adpated : In the following cases, the concurrence of the Commission was sought and given under the latter part of Regulation 16 (*b*) of the Madras Public Service Commission's Regulations, 1950 as adpated for making appointments without the ordinary statutory references to the Commission required under Article 320 (3) of the Constitution ofIndia ఇది నాకు అర్థం కాలేదు. 320 (3) ఆర్టికల్ క్రింద రాకుండానే ఎప్పాయింట్‌మెంట్స్ ఇవ్వడానికి మేము ఒప్పుకొంటున్నామని చెప్పారు. దీని క్రిందకు చాలాలేబొస్ట్‌గా పబ్లిక్ సర్వీస్ కమీషన్ క్రింద ఏ ఏ ఉద్యోగాలు వారికి రిఫర్ చేస్తున్నామో ఏ ఏ resolutions క్రింద వారు వ్యవహరిస్తున్నారు. ఏ resolutions క్రింద announcements చేస్తున్నామో లేకుండావుంది. అది కాపవసభకు అందచేస్తే కృతజ్ఞులుగా వుంటాం దినిలో

Name of the eparDtment	*Name of the post*	*No. of cases*
Health, Housing and Municipal Administration Department	Municipal Engineers, III Grade ..	
Education Department	Principal, Lecturers in English, in Mathematics, in Chemistry, in History, Economics and Politics, Lecturers in Philosophy and Psychology, Lecturer in Zoology, Lectuer in Physics, Lecturer in Botany etc etc.	

అని ఒక లిస్ట్ ఇచ్చారు. ఈ లేబీలు కాదు - అందువల్ల యిది మళ్ళీ దానిక్రింద లేకపోయినప్పటికి చేశామంటు వారు - ఈ రెంటికి adjustment ఎందుకు జరిగిందో తెలియడములేదు. తరువాత 'New posts brought under the purview of the Commission' అన్నారు During the period under a post the temporary posts of Supervisors and Overseers in the Andhra Pradesh Panchayat Engineering Subordinate service were brought within the purview of the Commission. దీనితో వచ్చేచిక్కు ఏమంటే, చేసింది బాగానేవుంది గాని purview కు తీసుకుని వచ్చినప్పుడు వెనుకవున్న వారందరి service count చేసి వారిని regularise చేస్తావా లేదా అనేది - మొట్టమొదలు appointment యిచ్చారు. మీరు permanent అని చెప్పారు. ఉండడానికి ఒప్పుకున్నారు. ఆ service rules అన్ని వేరే పెట్టారు-కొన్నాళ్ళ తరువాత మళ్ళీ మార్చి వేరే service rules implement చేస్తున్నారు-కాని వారికి మొట్ట మొదట agreement మీద వున్న service rules ఉంటాయా? లేకపోతే కొత్తగావచ్చిన service rules apply అవుతాయా? కొత్త service rules apply అవుతే క్రిందివి రద్దు చేసినట్లు అవుతుంది. Then they will go under the perview of the Public Service Commission. అప్పుడు మీరుకూడా apply చేయవచ్చునని fresh గా పిలుస్తారు. కొత్తవారికి test పెట్టేవరకు వీరి service count గాక ఉద్యోగములోనుండి వెళ్ళిపోవడం జరుగుతుంది ఈ విధంగా అనేక డిపార్టుమెంటులలో ఉద్యోగాలు announce చేయడము, కొన్నాళ్లుండడము, గవర్నమెంటు service regularise చేశారంటారు లేకపోతే లేదంటారు. Library service వుంది. Local Library Act క్రింద authority తీసుకవచ్చాము. దీనిని యిదివరకు recognise చేయలేదు. అది వరకు వున్నవారిని regularise చేయలేదు. కాని రేపు ప్రొద్దున్న Public Service కమిషన్‌కు పంపి మళ్ళీ fresh గా తీసుకుంటామంటే వారి service అంతా count కాకుండాపోతే ఏమౌతుంది? ఒకవేపు మూడు నాలుగు సంవత్సరాలనుండి ఉద్యోగము చేస్తున్నారు. Public Service Commission examination కుచెల్లదు. Pass అవ్వాలి. Pass అవ్వకపోతే

ఆ మూడు సంవత్సరాల service ను recognise చేశామంటున్నారు. అంతవరకు సంతోషమే. కాని ఒకతను అయిదు సంవత్సరాల నుండి పని చేస్తున్నాడు, Public Service Commission Examination కు వెళ్లాడు. అతను fail అయినాడు. ఈ అయిదు సంవత్సరాల service పోతుంది. అతనికి age bar అయి మళ్లీ ఉద్యోగము రాకుండా పోతోంది. దీనిని సమన్వయము చేసుకోకపోతే అసలు employment question serious గా తీసుకొని చాల వారమవుతామని చెబుతున్నాను తరువాత యింకొకటి memorials and petitions మీద The Government accepted the advice of the Commission in one case and in other two cases their decission was not Communicated to the Commission up to the close of the year. ఈ రెండు ఎట్లా సమన్వయము అవుతాయో తెలియదు. The Government accepted the advice of the Commission in one case and in other two cases their decision was not communicated to the Commission upto the close of the year under report. ఉద్యోగము ఏమైపోతోంది? ఎందువల్ల delay చేశారు? గవర్నమెంటు ఒప్పుకున్నట్లయితే వెంటనే తెలియపరచడము మంచిది లేకపోతే Concurence లేదంటే సరిపోతోంది. Concurrence లేకపోయినప్పుడు last minute లో యితనికి ఉద్యోగము పోతుంది. The Government accepted the advice of the Commission in four cases and their decision in the other to cases was not communicated to the Commission. తరువాత యింకొకటి చెబుతున్నారు As noted in the previous report the Government Departments do not send all the relevant records while referring a case to the Commission for its advice, thereby causing delay in the disposal of the case, Public service Commission మీద చాలామందికి కోపమువుంది. ఎందుకంటే పీరిదగ్గరకుపోయిన కాగితాలు రావని. వారి delay అలా వుంచండి. కావలసిన relevant papers పంపక పోతే వారేమి decision తీసుకుంటారు? Delay చేయవద్దని Commission ను అడుగవచ్చు- వారు మన మాట వినవచ్చు. కాని delay కు కారణమైన కాగితాలు పోకుంటే వారేమి చేస్తారు? Delay ఎక్కడ జరుగుతుంది? Delay ఎవరి దగ్గర అయినప్పటికీ తప్పే. వారిని advice అడుగగలము. గవర్నమెంటును విమర్శించగలము. అందువల్ల యీ delays లేకుండా పంపించాలని మనవి చేస్తున్నాను. Pensions రాబోయే సమయములో ఏమి జరుగుతుందంటే యీ కాగితాలన్ని పంపకపోతే regularisation సమస్య. పాత record Public Service Commissionలో కొంత, Departmentsలో కొంత G. A. D. క్రింద కొంత, A. G. క్రింద కొంత వుండి అది వచ్చేటప్పటికల్లా కొందరు చనిపోతున్నారు. 5 సంవత్సరాలు, 6 సంవత్సరాలు, 8 సంవత్సరాలు pension regularise కాకుండా వారి emotion ento fixup కాకుండా ఏ జీతం తీసుకోవాలో తెలియకుండా వున్న పరిస్థితులున్నాయి, కొందరికి ఏ జీతాలు రావడములేదు. Regularisationలో ఆలస్యం లేకుండా చేయకపోతే serviceలో వున్న వారందరికి యిబ్బంది అవుతుంది, service దెబ్బ తినకుండా వుండే పద్ధతులు వుండాలి. ఉద్యోగాలు create చేసేప్పుడు Public Service Commission కు

యివ్వండి అభ్యంతరములేదు. కాని ఉద్యోగాలు యిచ్చిన తరువాత వారి service count చేసి తీసుకునే పద్ధతులు పెట్టకపోతే employmentలో వానికి నిరుత్సాహము వస్తుంది. Employment ఎక్కువ చేయడానికి ఉద్దేశించిన 4th plan కు బోతుంది. ఉద్యోగులలో నిరుత్సాహము రాకుండా, కొన్నాళ్లు ఉద్యోగము చేసిన తరువాత disqualified అంటే ఉద్యోగము ఎక్కడా దొరక్క బజారులో దిక్కులేకుండా తిరిగే పరిస్థితి ఉద్యోగస్తులకు create చేయవద్దని, security యివ్వాలని మనవి చేస్తున్నాను Employment యిచ్చినప్పుడు దాని security కూడా వుండేట్లు ప్రభుత్వము Public Service Commission చూడాలని కోరుతున్నాను

(శ్రీ ఎ సర్వేశ్వరరావు:—అధ్యక్షా, దీనిలో కొన్ని points యిదివరకే వచ్చాయి ముఖ్యంగా Public Service Commission ఆందజేస్తున్న reports లో ప్రతిసంవత్సరము వారు వ్రాస్తూనే వున్నారు. ప్రభుత్వము వింటూనే వుంది. బాధ తప్పకుండా జరుగుతూనేవుంది. ఎంతకాలము వారు వింటూవుంటారు వారు ఎంతకాలము సంతబజారుల్లో వుండాలో ప్రభుత్వమే నిశ్చయించవలసివస్తుందన్నమాట. మా పరిసరాలు బాగుండడములేదు. మా ఆఫీసు records పెట్టుకోడానికి జాగలేదు. సిబ్బంది కూర్చుండానికి కూడులేదు. నానా అవస్థలు పడుతున్నామని ప్రతి సంవత్సరము వారిచ్చే రిపోర్టులలో వ్రాస్తున్నారు ఏదోకాస్త కొంతకాకపోయినా కొంత అయినా ప్రమీవములో వారెక్కడనోకాస్త accommodation చూపించాలనే కాస్త విజ్ఞత అయినా కాకుండా అలా అట్టిపెట్టడం ప్రమిబాగాలేదు-అది ఆఫీసుకు సంబంధించిన వ్యవహారము-Public Service Commission లో దగ్గఅదగ్గఅ permanent వారు 130 మంది పనిచేస్తున్నారు-8౮ మంది temporary గా పనిచేస్తున్నారు. ఈ temporary ఉద్యోగస్తుల సంగతి చూచినట్లయితే — మీకు తెలుసు సంతకు వస్తారు, సంత అంటే shandy అన్నమాట— సంతమార్కెట్టుకు వచ్చినట్లువుంది వీరి ఉద్యోగాలుచూస్తే. సంతకువచ్చి ఒకచోటకూర్చుని వాళ్లు తెచ్చినవి అమ్ముకుని వెళ్లిపోతారు. కొన్నిచోట్ల weekly, కొన్నిచోట్ల monthly కొన్నిచోట్ల seasonal shandies వుంటాయి. ఇప్పుడు Public Service Commission వ్యవహారంకూడా ఒక seasonal shandy గా కన్పిస్తున్నది. వచ్చిన 88 మందిని పరీక్షలున్నప్పుడు వదన్న అవసరమున్నప్పుడు పిలువడం తరువాత బొమ్మనడం జరుగుతుంది. ఇది చాలా యిబ్బందిగా వుంది. ఎప్పటికప్పుడు తీసుకోవడం, పంపించడం జరుగుతుంది. Regular గా వున్నవారిని పరీక్షలు మొదలైన ముఖ్యమైనవాటిని చూచుకొమ్మనడము, వారి స్థానాలలో యీ temporary వారిని వేయడం జరుగుతుంది. దీనివల్ల work suffer అవడమే కాకుండా inefficiency పెరుగుతుంది. ఈ విషయములో Public Service Commission అనేకసారులు చెప్పినప్పటికి ఖాతరు చేసినట్లు కనబడదు. ఇకముందైన ఖాతరుచేస్తారని ఆశపడక తప్పడములేదు. కమీషనరుగాని పంచాయతి ఆఫీవరుగాని నియమించేప్పుడు, ముఖ్యంగా స్థానిక స్వపరిపాలన విషయాలకు సంబంధించిన వారినిగాని, ఆ విద్యలోకన్న ఉన్నతమైన స్థానమున్న వారినిగాని, లేకపోతే ఒక qualification వున్నట్లయితే ఆ qualification ను గుర్తించి, వారిని ఎన్నికచేసినప్పుడు కొంత preference యిచ్చేవారన్నమాట-

Local Self-Government Institute అని బొంబాయిలో వుంది, వారు కొన్ని మాసాలు చదువుచెప్పడము, పరీక్షలు పెట్టడము, pass అయిన తరువాత certificates యివ్వడం జరుగుతుంది Hyderabad లో కూడా ఒక centre వుంది. మామూలుగా ఏ B A. చదివినవాడినో ఎవరినో recruit చేసుకొన్నప్పుడు ఆ qualification వుంటే స్వపరిపాలనకు ఉపయోగపడుతుంది. ఒక B A. అయినంతమాత్రాన administration side చూడగలుగుతాడు లేకపోతే municipality చట్టాలను చదువుకొని కొన్ని విషయాలకు ఉపయోగపడుతాడు. municipality అంటే దానిలో Town Planning, Health యింకా వివిధ sections వున్నాయి. వాటికి సంబంధించిన సమగ్రమైన విద్య Local Self Government Institute వారు ఏర్పాటుచేస్తున్నారు. అక్కడ qualify అయినవారిని ప్రభుత్వము—ఆ విద్యను అదనంగా గుర్తించి—ఎన్నికచేస్తూ వచ్చింది. కాని యీ మధ్యకాలములో దానిని తీసివేశారు. దానికి విచిత్రమైన కారణాలు చెబుతున్నారు. అటువంటి సంస్థలలో చదువుకోవడం చాలా కష్టంగా వుందని, ఆ పరీక్షాకేంద్రము హైదరాబాదులోవుంది, అందరు హైదరాబాదుకు వచ్చి చదువుకోవడం చాలా కష్టము గనుక ఆ యోగ్యతలు సంపాదించడము చాలా యిబ్బంది గనుక అసలు ఆ యోగ్యతలే అక్కరలేదని, వాటిని గుర్తింపుగా తీసుకోనక్కరలేదని చెబుతున్నారు. అలా అనడములో అర్థము లేదు—ఒకవేళ ఎవరైన చదువుకోదలచుకొంటే ఆయా సంస్థలవారు—మున్సిపాలిటీలు కావచ్చు, పంచాయతి కావచ్చు, లేకపోతే యింకేవిధమైనా కావచ్చు—ఆ చదువుకోసము వెళ్లినవారు సదుపాయాలు కలుగజేసి వారు వచ్చిన తరువాత వారిచేత ఆ పని చేయించుకొని ఆయా సంస్థలు లాభం పొందడము మంచిది. ఈ విద్య హైదరాబాదులో వున్నది గనుక లభ్యంకాదనే అభిప్రాయముతో ఆ qualification గుర్తింపును తీసివేయడము మంచిదికాదు. అయినప్పటికి పబ్లిక్ సర్వీస్ కమిషన్ వయామీడియాగా యింకో మార్గం చూపించింది. అప్పుడప్పుడు కమిషన్ డైరక్ట్ సెలక్షన్ చేస్తుంది. కనీసం ఎవరికైనా యీ క్వాలిఫికేషన్ వుంటే బాగుంటుందని అటువంటి వారిని తీసుకోవలసినదని వారు ఒక మధ్య మార్గాన్ని సూచించారు. ఆ మార్గాన్ని ప్రభుత్వం వదలిపెట్టించి అలా చేసినట్లయితే నిజంగా స్థానిక సంస్థలకు కావలసిన సరైన యోగ్యత అన్నటువంటివారు అవి తెలిసిన వారికి స్థానం లేకుండా పోతున్నది. కనుక దానిని గుర్తించి ఒక ఎఫిషియన్సి ఆ పరిపాలనకు యివ్వడానికి ప్రయత్నం చేయాలని వారు చేసిన నిర్ణయాలను పునర్విచారణ, పునరాలోచన మరొకసారి చేయమని యీ సందర్భంలో కోరుతున్నాను. కొంపొరరి వుద్యోగాలు కొన్ని వస్తున్నాయి. అవి 1950 నుంచి కూడా వున్నవి వున్నాయి. 1960 నుంచి వున్నవారిలో డిప్యూటి చీఫ్ అకౌంటెంట్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, అగ్రికల్చరల్ ఆఫీసర్స్, లెక్చరర్స్ వున్నారు. ఎప్పటికప్పుడు వారి ఉద్యోగాలు కొంపొరరీగానే వుంటున్నాయి. అయితే పబ్లిక్ కమిషన్ వారికి రెగ్యులర్ అపాయింట్ మెంట్ యివ్వమని చెపుతున్నది. అయితే వున్నవాళ్లను తీసివేసి రెగ్యులర్ అపాయింట్ మెంట్ కు గవర్నమెంటు వాళ్లను తీసుకువచ్చి ఆలా

కొనసాగించినట్లయితే మరల నష్టం వస్తుంది. అలా కాకుండా పది సంవత్సరముల నుండి వున్నవాళ్లను రెగ్యులరైజ్ చేస్తే బాగుంటుంది. లేకపోతే వారు యిబ్బంది పడడానికి అవకాశం యేర్పడుతున్నది. రెగ్యులరైజ్ కాదు, రెగ్యులర్ అపాయింట్ మెంట్ కాదు, అటుఇటుకాకుండా వుంటున్నారు. కాని ట్రెఫరబుల్ యేమంటే కెంపొరరీ డిప్యూటి ఆకౌంటెంట్స్‌ను, అసిస్టెంట్ యింజనీర్లను, అసిస్టెంట్ డైరక్టర్లను (ఇండస్ట్రీస్‌లో) వీళ్లను రెగ్యులరైజ్ చేసి కంటిన్యూచేస్తే బాగుంటుంది ఈ కమిషన్ కూడా సర్వీస్ కమీషన్ చేస్తున్నది. దానిమీద శ్రద్ధ వహించి చేయవలసివుంటుందని మరొకసారి మీ దృష్టికి తీసుకు వస్తున్నాను అదీకాకుండా యీ కమిషన్ వారు కొంత మంచి పేర్లను అప్రూవ్డ్ లిస్టునుండి తీసివేసినారట. అలా చేయడానికి చాలా ప్రమాదమైన కారణాలున్నాయని చెప్పారు. ఏమి అన్నట్లయితే ఫిజికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ వారు దాఖలుచేయలేదట ఫిజికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇన్‌స్పక్టర్స్‌గా వెళ్లే వారికి అవసరమా అని, కాకపోతే కుస్తీ పోటీలకు వెళ్లే వారికి, రెజలర్స్‌కు యీ సర్టిఫికెట్ లేకపోతే అతను యోగ్యుడు కాదు. అలా కాకుండా, ఇంజనీర్స్‌ను జూనియర్ యింజనీర్స్‌ను, సూపర్‌వైజర్స్‌ను, అసిస్టెంట్ సర్వేయర్లను యీ ఫిజికల్ ఫిట్‌నెస్ సర్టిఫికేట్ ఇవ్వని కారణంగా వారిని లిస్టునుండి పేర్లు తొలగించేశారట. అయితే వాళ్ల ఉద్యోగం యిచ్చిన తరువాత ఆలిస్టులో వుంచుకొన్న తరువాత అవసరము వచ్చినప్పుడు, ముందు ఛైన్ యిచ్చి వాళ్లను యీ సర్టిఫికెట్ అడగవచ్చు దాఖలు చేయనంతమాత్రాన లిస్టునుండి డ్రాప్ చేయడం బాగుండలేదు. ఇది ఆలోచించాలి. కమిషన్‌వారు ప్రభుత్వానికి కొన్ని పేర్లు సూచించిన తరువాత వెంటనే అపాయింట్ మెంట్ ఆర్డర్సు ఇవ్వడం లేదు. ఒక్కొక్కపారి ఆరు నెలలు, యింకాదాటిపోతోంది. కమిషన్ వాళ్లు సెలక్ట్‌చేసి ప్రభుత్వం యొక్క వివిధ బ్రాంచెస్‌కు తెలియపరచిన వెంటనే వాళ్లను అప్పాయింట్ చేయవలసివస్తోంది. కాని ఆలాచేయకుండా చాలా కాలం జరుగుతోంది, దానికి కారణం ఏమంటే వారి యాంటిసిడెంట్సు కావాలట వీరికి. దానికి ఆరు నెలలు కాలం అవసరం ఎంతమాత్రం ఉండదు. అయినా వారికి వీరు తెచ్చే యాంటిసిడెంట్స్ యేమిటో ఆలోచించుకోవాలి. వాళ్లకు ఆస్తి ఎంత వుంది, కుటుంబం యెంత, వారిలో సంపాదించే వారు ఎంత మంది, కుటుంబానికి ఆ డబ్బు సరిపోతుందా లేదా, వాళ్లు బాధపడుతున్నారా లేదా, ఏ వాతావరణంలో పెరిగాడు, వుద్యోగానికి పనికి వస్తాడా పనికిరాడా, అది వీరాటంది. వాళ్లు యెక్కడ పనిచేస్తున్నారు, ఎవరితో తిరుగుతున్నారు. ఏ పార్టీని అభిమానిస్తున్నారు, ఏ పుస్తకాలు చదువుతున్నారు ? యివి కావలసిన యాంటిసిడెంట్సు ఈ వివరాలకోసం వారు ఆరునెలలు అపాయింట్ మెంటు ఆర్డర్స్ యివ్వకుండా జరుపుతున్నారు. ముఖ్యంగా యివి రాజకీయ దృష్టితో చూడడం అనేది ప్రధమ తప్పు. అందుచేత యీ సందర్భంలో అదికూడా దృష్టిలో పెట్టుకొని కాలయాపన లేకుండా కమిషన్ వారు సూచించిన వెంటనే అపాయింట్ మెంట్ ఆర్డర్ యిప్పారని, యివ్వవలసిన అవసరం వుందని ఈ సందర్భంలో సూచిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ కెన్నేటి విశ్వనాథం —అధ్యక్షా, పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారి రిపోర్టులో మొదటి పేజీలో "The office of the Commission continued to be housed in a rented building, situated at Jambagh, Mozamjahi Market. As noted in the previous report, apart from its location in a crowded commercial area the office accommodation for the staff and records is inadequate. There is no proper examination hall, and the Commission has to hold many examinations conducted by it, elsewhere." అని వ్రాసివుంది. కమిటీవారికి ఎకామొడేషన్ కావాలని యిదివరకు చెప్పారు. ఇప్పుడు అలాగేవుంది. దానిని ప్రభుత్వంవారు త్వరగా ఏర్పాటు చేయించాలని, ఎగ్జామినేషన్స్ చేయడమే చాలా కష్టంగావుందని కూడా యీ మధ్యన ఆ ప్రెసిడెంట్ గారూ, నేనూ మాట్లాడిన సందర్భంలో చెప్పారు. ప్రాపర్ గా హాల్సు లేవనికూడా చెప్పారు. ప్రభుత్వంవారుకూడా దృష్టిలో పెట్టుకోవలసిన దని మనవి చేస్తున్నాను. రెండవది, రీజినల్ గా మేము చాలా స్టాఫ్ ను తీసుకో వలసివస్తున్నది. మరలా సీజన్ కాగానే వాళ్లను తీసివేస్తున్నాం. ఇవిమాకు వెూల్డీ ప్రాక్టిస్ కాదు. మాకు స్టాఫ్ ను శాంక్షన్ చేయవలసినదని ప్రభుత్వాన్ని చాలా రోజులనుంచి అడుగుతున్నాం, శాంక్షన్ చేయలేదు అని అందులోవుంది. "The Commission considers it necessary to stop this unhealthy practice of employing seasonal temporary staff, and trusts that the Government would be kind enough to sanction staff for its office on permanent basis according to its assessed requirements." అని ఉంది. మామూలుగా గవర్నమెంటుకే యిబ్బందులు వస్తూవుంటాయి. మనందరికి చాలా ముఖ్యమైన పబ్లిక్ సర్వీస్ కమిషన్ కే యీ డిఫికల్టి వచ్చిందని స్టాఫ్ ను అడిగితే యివ్వలేదని యివ్వాలని, యెప్పుడూ కూడా సీజనల్ గా nearly half of the full complement of the Commission's staff is temporary. The reason for this is that the Commission is to employ staff on temporary basis to cope with the seasonal work relating to the conduct of various examinations .. ఇది చాలా అన్ వెూల్డీ ప్రాక్టిస్ మాకు, కాబట్టి ప్రభుత్వం శాంక్షన్ చేయవలయును. కమిషన్ వారు కోరుతున్నటువంటి అకామొడేషన్, స్టూడెంట్స్‌కు ఎగ్జామినేషన్ కండక్ట్‌చేయడానికి యాడిక్వేట్ బిల్డింగ్ యివ్వాలి. ఆ స్థలం కూడా బాగా లేదని అందులోవుంది ఎందుచేతనంటే అది చాలా క్రౌడెడ్, కమర్షియల్ యేరియాలోవుంది. దానిని మార్పించవలసినదని యిది వరలో కూడా కోరాం. మళ్లీ యిందులో వ్రాశారు, పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారిమీద గవర్నమెంటుకు దృష్టికొంచెం కోపంగావుంటె యిది చాలా కష్టం. కమీషన్ వారికి వెంటనే యేర్పాట్లు చేయవలసిందని, ముఖ్యంగా యీ రెండు మాటలు చెప్పడానికే నేను నుంచున్నాను. Relaxation విషయంలో చాలా note చేశారు. గవర్నమెంటు relaxation చాలా చేస్తున్నారని, temporary appointments చాలా చేస్తున్నారని, పీలైన చోటల్లా కమీషన్ యొక్క purview లోకి రాకుండా తప్పిస్తున్నారని వారు కూడా remark చేశారు. మనకు కూడా Assembly లో తెలుసును. ప్రతి session లోనూ 4, 5 రోజులు వాళ్లను తప్పించాం, వాళ్లను తప్పించాం అనేటటువంటి చిన్న చిన్న notifications పావుటాపుల మీద వెడుతూవుంటారు. వారా మోస్తరుగా చేసినటువంటి

amendments శాసనసభలో discuss చేయాలి ఇప్పుడు మీకు ఆ అవకాశం రాకుండా వుంది. మూడు సంవత్సరాల నుండి వారు చేసినటువంటి amendments యేవైతే వున్నాయో Public Service Commission regulations, అవి కూడా మాకు discussion కు రాకుండా ఉన్నాయి. మీరు అవికూడా point out చేశారు. Regulations, exemptions చాలా వున్నవని చెప్పారు. దాని తరువాత Electricity Department విషయమై యిరకేదో చెప్పారనుకుంటాను. అందులో The Commission was therefore compelled to refuse to accord its concurrence for the continuance of the temporary appointments in question beyond 30th September, 1962 అని ఉంది. ఆరునెలలు యిచ్చారు. తరువాత యేవైతే permanent arrangements చేసుకోవాలో వారు orders pass చేసుకోవాలన్నట్లయితే ఎక్కడా కూడ ప్రభుత్వం దాని దృష్టిలోకి తేలేదనికూడా వారు వ్రాశారు. Public Service Commission వారికి తగినటువంటి accommodation staff ను యివ్వవలసింది. వారిని convenient position లో పెడితే మంచి staff వారు యేర్పాటు చేసికొని standards అన్ని సరిగ్గా పెట్టిస్తారు అన్న ఉద్దేశంతో రెండు మాటలు చెప్పదలంచుకొన్నాను. గవర్నమెంటు మాత్రం నేను తక్కువగా, మెల్లిగా మాట్లాడానని వ్యవహరించక Public Service Commission వారికి మంచి ఏర్పాటు చేయవలసిందని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

(శ్రీ) పి. వి. నరసింహారావు:—అధ్యక్షా! అసలు ఈ చర్చ యొక్క ప్రత్యేకత ఏమిటో పూజ్యులు విశ్వనాధంగారు రెండే రెండు మాటలు చెప్పారు, వారు మాట్లాడకముందే అమలు అయిపోవడం accomodation చేయడం జరిగింది. ఈ నెలాఖరుకు Public Service Commission office ను Badruka College Building లో (గద్వాల మహారాణి building) లో పెడుతున్నారు, కాబట్టి office accomodation కు సంబంధించిన యిబ్బంది వుండదు. ఈ నెలాఖరుకు occupy చేయబోతున్నారని తెలిసింది.

ఒక గౌరవ సభ్యుడు:—అధ్యక్షా, బద్రుక కాలేజి Building పడిపోయిన దని బాగాలేదని, Repair చేయలేదని చెప్పారు.

(శ్రీ) పి. వి నరసింహారావు:—అది ఏమిలేదు, Repair చేశామన్నారు. తరువాత Staff విషయంలో కొంత staff ను అదనంగా మంజూరు చేయడం జరిగింది యింకా కొంత staff ను వేయడానికి ఆటంకం ఏమిటి అంటే Group 4-examination ఎవరు చేయాలనేది యింతవరకు నిర్ణయం జరగలేదని తెలుస్తున్నది. S. S L. C. కి సంబంధించిన అన్ని examination Public Service Commission వారు చేయడమా లేకపోతే యింక ఎవరయినా చేయడమా అనేదాన్ని గురించి Administrative Committee యొక్క నిర్ణయం కొరకు ఎదురుచూస్తున్నారని తెలిసింది. ఒకవేళ దాన్నికూడా Public Service Commission వారినే నిర్ణయం చేయమని నిర్ణయం అయినట్లయితే దానికి కూడ

కావలసినటువంటి staff ను యివ్వడం జరుగుతుంది. కాబట్టి ఈ రెండు విషయాల్లో యిక ముందు ఈ యిబ్బంది వుండబోదని మనవి చేస్తున్నాను.

(శ్రీ) తెన్నేటి విశ్వనాధం.—Public Service Commissionకు మంచి building కట్టాలి గాని ఒక పాత building లోంచి మరో పాత building లోకి వెడుతున్నారు అంటే ఏమిటండి ఆ జవాబు రెండు పాతవే Badruka Collegeకి నేను రెండు మూడు సార్లు వెళ్లాను, అది Public Service Commissionకు కావలసిన building కాదు.

(శ్రీ) పి వి నరసింహారావు — Accommodation చాలేట్టు లేదన్నారు. అందుచేత దాన్ని మరో buildingలోకి మార్చుతున్నారు. వెంటనే క్రొత్త building కట్టాలంటే సాధ్యంకాదు? ఈ క్రొత్త buildingలోకి వెళ్ళిన తరువాత వారికి madequacy అనే యిబ్బంది వుండబోదు building పాతదే అయినా ఎక్కడైన repairs వుంటే చేయడం జరిగింది. ఈ నెలాఖరుకు అందులోకి పోబోతున్నారు కాబట్టి accommodation insufficient అనేమాట మాత్రం వుండదు. పాత building లోను అద్దె buildingsలోను చాలా offices వున్నాయి. కాకపోతే inadequate అనే మాట మాత్రం వుండదని చెపుతున్నాను.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య —ఆ building లోకి వెళ్ళేప్పుడు Life insurance అక్కర్లేదండి.

(శ్రీ) పి. వి నరసింహారావు.— Life Insurance అనేవి ఏ building లో వున్నా అవసరమేనండి.

(శ్రీ) తెన్నేటి విశ్వనాధం.—Badruka College పెడితే దానికి ఎదురుగా open space వుంది. అందులో expansion ఏమైనా చేస్తారా?

(శ్రీ) పి.వి. నరసింహారావు —అది private building. Private space లో building కట్టడం అనేది నిర్ణయం అయితే అది జరుగుతుంది. అక్కడికి వెళ్ళిన తరువాత ఏ యిబ్బందులు వస్తాయో ఆ యిబ్బందులను తొలగించడానికి ప్రయత్నం చేస్తారు తరువాత వ్యవహారిక భాషను గురించి మిత్రులు (శ్రీ) గోపాలకృష్ణయ్య గారు మాట్లాడినప్పుడు నేనుకూడా ఆశ్చర్యపడ్డాను. 112 పేజీలో చెప్పింది ప్రభుత్వ opinion కాదు, Service Commission opinion కాదు. ఎవరో కొందరు examiners చెప్పిన opinion అందులో చెప్పినారు. దాన్నిబట్టి accept చేసినట్టుగాని, వ్యవహారిక భాషలో వ్రాయకూడదని నిషేధించినట్టుగాని ఏమీలేదు. అందుకని examiner item 4 under the note in the question paper may be added అని వ్రాయవలసిందని సూచించారు. అట్లా వ్రాయడం జరుగదని అభిప్రాయం ఏమీ లేదని మాత్రం మనవిచేస్తున్నాము. మొత్తానికి పెట్టు తెలుగు అంటే గ్రాంధిక భాషగు అని అయన అనుకుని వుంటాడు. పెట్టు తెలు అంటే, శుద్ధమైన భాషగాని గ్రాంధిక భాష అని ఏమీ లేదు. అంటే వ్యవహారికంలో

కూడా పరిశుద్ధమైన భాషవుండటానికి అవకాశంవుంది. సరిగ్గా అర్థం అయ్యేది యింపుగావున్నటువంటి భాషను మనం చేస్టు అని అంటాం. కాబట్టి దీన్ని ప్రభుత్వం యొక్క అభిప్రాయంగా భావించనవసరంలేదని మనవి చేస్తున్నాను.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అది నిజమే ప్రభుత్వం యొక్క అభిప్రాయంకాదు examiners యొక్క అభిప్రాయం కాదు వాళ్ళు అసలు తేల్చింది ఏదైనా యివ్వకపోయినట్లయితే మనం చేసేవన్నీ నిరుపయోగమే. అందుచేత guidance యిచ్చే పద్ధతి ప్రభుత్వం examiners కలిసి గ్రాంధికంలోనే కాదు వ్యవహారికంలో కూడా మాట్లాడవచ్చును అని చెప్పాలి.

(శ్రీ పి. వి. నరసింహారావు — భాషను గురించి ఒక అభిప్రాయం వుంది. అది మా అభిప్రాయం కాదని చెప్పడంలో అభ్యంతరం ఏమీలేదు. వారు మార్కులు వేయడంలో పూచీ ఎవరిది లేదని మనవి చేస్తున్నాను.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — వారికి పూచీ లేకపోతే ఎట్లాఅండి, పేచీ, పూచీ లేని రాజ్యం ఎక్కడదండి.

(శ్రీ పి. వి. నరసింహారావు — అదికాదండి. గ్రాంధిక భాష అవసరం లేదు. వ్యవహారికం మీరు చేస్టు అని చెప్పవలసిన అవసరంలేదని ప్రాస్తారనుకోండి వారికి కొంతమంది examiners prejudice వుండవచ్చు, అప్పుడు examiners ను గురించి ఆలోచించవచ్చు, మొత్తానికి ఈ భాషను గురించి ప్రభుత్వానికి పట్టింపులేదని మాత్రం వారికి చెప్పడానికి అభ్యంతరంలేదు. తరువాత temporary appointments గురించి చెప్పారు. ఈ temporary appointment లో వచ్చినవారు చాలా కాలంవరకు regularize కాకపోవడం తరువాత ఒక్కసారిగా తొలగించబడడం అనేది మంచిదికాదు కాని అత్యవసరమైన పరిస్థితులలో కావలసిన కొన్ని temporary appointments చేయడం జరుగుతుంది, అయితే నేను యిదికూడా అంగీకరిస్తున్నాను. ఎంత తొందర అయినప్పటికి వీటిని minimise చేసి temporary అనే పేరుతో ఏండ్ల తరబడి వుంచి తరువాత ఒక్కసారి తొలగించడం అనేది మంచిది. కాదు. Public Service Commission యొక్క Concurrence కి నెలలకు పైగా తీసుకోవడం జరుగుతుంది కాని అవసరమే temporary appointments చేయకూడదంటే అప్పుడప్పుడు కొన్ని యిబ్బందులు వస్తాయి. కాని ఈ temporary appointments ఎంతో అవసరం అని తోస్తే తప్ప ఎక్కువగా చేయకూడదు వీలైనంతవరకు regular చేయడం మంచిదని గౌరవ సభ్యులు చెప్పినదానితో ఏకీభవిస్తున్నాను. ఏదో exceptional cases లో తప్ప అత్యవసరంగా చేయవలసిందే తప్ప వీలైనంతవరకు తగ్గించడం మంచిదని చెప్పి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అట్లా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. యిక ఈ results announce చేయడంలో చాలా ఆలస్యం అవుతోందని తిరిగి examinations వచ్చే వరకు కూడా వేయడం లేదని చెప్పారు. అప్పుడప్పుడు యిది జరిగిన మాట వాస్తవమే. దాన్ని గురించి కూడా Public Service Commission కు చెప్పడం

జరిగింది. వారు కూడా యిక ముందు తొందరగా వేస్తామని చెప్పడం జరిగింది. group services examinations యొక్క rules లో కొంత suitable changes చేసి చాలా శీఘ్రంగానే యివి announce చేయడానికి మేము ప్రయత్నం చేస్తున్నామని చెప్పివారు అంగీకరించారని చెప్పి మనవి చేస్తున్నాను. యిక Age limit 25 సంవత్సరాలు వుండాలని శ్రీగోపాల కృష్ణయ్యగారు చెప్పారు గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారు వేసినటువంటి committee వారు S.S.L C కి 21 సంవత్సరములు. P U C కి 23 సంవత్సరాలు age limit వుండాలని చెప్పారు. ఈ చిన్న posts కు graduates రాకుండా చేయాలనే ఉద్దేశంతో S.S L.Cకి 21 సంవత్సరములు చేయడం జరిగించి. 24, 25 చేస్తే S S L C వాళ్లు వచ్చే posts కు graduates కు రావడం దానివల్ల అది సరియైన పద్ధతి కాదని భావించడం జరిగింది. అందుకని 21, 23, 25 ఈ విధంగా age restriction పెట్టడం మంచిదేమోనని అనుకుంటున్నాం. కాని మాకు మీ notice అందలేదు కాబట్టి వచ్చే రెండు సంవత్సరాల వరకు యిదివరకు వున్నట్లుగానే 25 సంవత్సరాలు వుంచవలసిందని ఒక representation వచ్చింది. అదికూడా అంగీకరించడం జరిగింది. కాబట్టి ఈ సంవత్సరం వచ్చే సంవత్సరం age limit 25 సంవత్సరాలు వుంటుంది. ఆ తరువాత 21, 23, 25 సంవత్సరాలు అమలులోకి వస్తుందని మనవి జేస్తున్నాను.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య .— ఇప్పుడు 21 సంవత్సరాలు లోపు వుండడానికి వీలులేదని చెప్పివచ్చిన తరువాత నిరుడు అనగా 1964 సెప్టెంబరు, July, February లో appoint చేసినవాళ్లనుకూడా తీసివేశారు. Secretariat లోను నాగార్జునసాగర్ లోను తీసివేశారు. ఆ సంఖ్య చాలా ఎక్కువగా వుంటుందేమోనని అనుమానం. వాళ్ళను reinstate చేయమని general circular పంపిస్తే మంచిదేమోనని అనుకుంటున్నాము.

(శ్రీ పి. వి. నరసింహారావు :—అది తెలుసుకుందాం. 2 సంవత్సరాలవరకు దీన్ని post-pone చేశారని తెలుస్తోంది. ఈ లోపున ఎవరికైనా నష్టం జరిగిందా అది తెలుసుకుని దాన్నిగురించి equitable గా ఏమి చేయాలో దాన్నిగురించి ఆలోచించమని చెపుతాను. We have noted it down, Sir.

ఇక తక్కిన సూచనల గురించి- అవి మళ్లీ పబ్లిక్ సర్వీసుకమిషనుకు పంపించడం జరుగుతుంది. వీలైనంతవరకూ అందులో అమలు చేయడానికి యోగ్యమైన సూచనలన్నీ అమలుచేయడానికి ప్రయత్నిస్తాము. నాదగ్గర వున్న భోగట్టానుబట్టి నిన్న raise చేసిన points కు నేను జవాబు ఇచ్చాను. ఇంతకన్నా ప్రస్తుతం చెప్పేది ఏమీలేదని మనవిచేస్తున్నాను

(శ్రీ వి. విశ్వేశ్వరరావు :— ఒక పాయింట్. Public Service Commission Examination అయిన తరువాత antecedent enquiry అని జరుగుతుంది. Antecedents అంటే ఏమిటి? Subversive activities లో పాల్గొన్నారు అని వ్రాయడం జరుగుతుంది. Subversive activities అంటే

ఏమిటి? వాటిని ఎవరు enquiry చేస్తున్నారు? ఎటువంటి enquiry జరుగుతోంది? antecedents అంటే ఆ ఉద్యోగానికి వెళ్లేవారి జీవితం గురించే ఆలోచిస్తారా? లేక అతని తండ్రి, తాత- యివన్నీ కూడా ఆలోచించాలా? అసలు Subversive activities అంటే దానికి definition ఏమైనా వుందా? వాటినిగురించి కూడా చెప్పవలసిన అవసరం వుంది ఎందుచేతనంటే యిందులో కొంతమందికి ఉద్యోగాలు యిచ్చినప్పుడు, తరువాత కూడా 'they have not joined because their antecedents are not satisfactory' అని వ్రాస్తూ వుంటారు. అసలు antecedents అంటే ప్రభుత్వం ఏమని వూహిస్తోంది? anticidents ను ఎవరు enquiry చేస్తున్నారు. ఎలా చేస్తున్నారు? ఒక ఉదాహరణ చెప్పాలంటే—నా surname వెల్లంకి. ఒకసారి ఉద్యోగానికి వెళ్లిన ఒకతని ఇంటిపేరుకూడా వెల్లంకి. మాకూ వాళ్లకూ కొండవీటి చాంతాడంతదూరం వుంది అయినా దురదృష్టంకొద్దీ అతని surname వెల్లంకి కావడంవల్ల అతను ప్రభుత్వ ఉద్యోగానికి పనికిరాడన్నారు. Is it correct ?

(శ్రీ) పి. వి. నరసింహారావు — అట్లా జరిగివుంటే అది correct కాదంటి. వెల్లంకి వంశంలో ఉద్భవించినంతమాత్రాన ప్రతివ్యక్తి suffer అవుతున్నాడంటే— I do not think it is correct Sir Every person's antecedents will have to be related to himself and not to any person belonging to the same family or to the same race How can it be ?

(శ్రీ) వి. విశ్వేశ్వరరావు— మీరేదో చిన్న point తీసుకుని సమాధానం చెప్పారు. అసలు ఈ subversive activities అంటే ఏమిటి? ఎప్పుడైనా గవర్నమెంటు definition యిచ్చిందా అదేదికూడా ఆలోచించవలసివుంది. enquiry చేస్తే కుర్రవాడి జీవితం ఒక్కటేనా, లేకపోతే అతని వెనకవున్నవారి జీవితాలు గురించికూడా enquiry చేయడం జరుగుతుందా? ఇవన్నీకూడా ఆలోచించడం అవసరం. దానివిషయంలో ప్రభుత్వంయొక్క దృక్పథం ఏమిటోకూడా చెప్పాలి.

(శ్రీ) పి బి నరసింహారావు — Antecedents అంటే దీంట్లో ఏమేమి include అయి వున్నాయో నేను చెప్పేస్థితిలో లేను కాని నాకు తెలిసినంత వరకూ antecedents అంటే— ఒక వంశంలో పుట్టిన ఏ మనిషైనా ఏ పనైనా చేస్తే అతని ప్రభావం ఆ వంశంలో పుట్టిన యితరులమీద పడుతుందనేది మాత్రం antecedents కాదు. That I can say. ఇంకొక విషయం ఏమిటంటే— అతని తండ్రి, తాత, ముత్తాత వరకూ చూస్తారా, లేక అతనివరకే చూస్తారా అంటే antecedents అనేవరకూ—I think it is wide enough which has to be interpreted according to the merits of each case, Sir. ఎందుకంటే 18 ఏళ్ళ పిల్లవాడు వుంటాడు. అతని antecedents ఏమి వుంటాయో, మళ్ళీ చదువుకుంటాడు, తరువాత ఉద్యోగానికి వస్తాడు. వాడి antecedents తెలుసుకోవాలన్నపుడు necessarily we have to go to his parents to his surroundings ఎక్కడ, ఏమిటవేది కొంతవరకు ఆలోచించవలసివస్తుంది తేలా

అంతేగాని ఎన్నో తరాలవరకూ పోతారని నేననుకోను. ఏమైనా antecedents అంటే ఖచ్చితంగా define చేయడం కష్టం. కాబట్టి ప్రస్తుతం నాదగ్గర ఆ వివరాలు ఏమీ లేవుగాని percentage వరకూ చూసినా ఆశ్చర్యం ఏమీలేదు. చూస్తారని నేననుకుంటున్నాను తరువాత subversive activities అంటే ఏమి చెప్పాలి? Subversive activities అంటే చేసినవాళ్లకు తెలుసు, దాన్ని అరికట్టడానికి ప్రయత్నం చేసినవాళ్లకు తెలుసు; మనకందరకూ తెలుసు అది ఏమిటో! Subversive activities అంటే ఈ రాజ్యానికి వ్యతిరేకంగా, ఈ సంఘానికి వ్యతిరేకంగా కుట్రలుచేయడం subversive activities క్రిందకు వస్తుంది. అంతేకాదు, violent activities యే కారణంతో చేసినప్పటికీ subversive క్రిందకే వస్తుంది. ఎవడైనా అలవాటుగా హత్యలు చెయ్యడంగాని, కుప్పలు తగులబెట్టడంగాని చేస్తే అదికూడా unsocial activity క్రిందకే వస్తుంది. ఇలాంటివన్నీ unsocial activity క్రిందకు undesirable activities క్రిందకు subversive activities క్రిందకు వస్తాయి కనుక subversive activities అంటే యిద మిద్ధమని చెప్పడానికి లేదు. దాన్ని నిర్వచించినట్లయితే ఆ నిర్వచనానికి బయట తండ్రి కమ్యూనిస్టు అయితే కొడుకుకూడా తప్పకుండా కమ్యూనిస్టు కావాలని ఎక్కడుంది? He is suspected to be a communist అన్నప్పుడు refers to the person himself. If he is suspected to be a communist we do not want a person who is in a political party And he can as well be suspected to b a congress-man and he may be removed. ఏ political party లో వున్నప్పటికీ Government service లో వుండడానికి వీలులేదని అన్నప్పుడు అతను ఏ పార్టీలోవున్నా—it is equally objectionable

(శ్రీ) పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— మంత్రిగారు కొంచెం ఆలోచించివుంటే ఈ సమాధానం చెప్పేవారుకాదు ఎవ్వరూకూడా suspected to be a congressman అని వ్రాయకపోవడంవల్ల ఎవ్వరికీ కాంగ్రెసుపార్టీ అంటే అభిమానంగానీ, సానుభూతిగాని, ఉద్యోగాలు చేసేవాళ్ళకుగాని, వాళ్ళ చుట్టాలకుగాని లేవని చెప్పడానికికాదు. ఆ రకంగా చెప్పాలంటే ఏ పార్టీకైనా చెప్పొచ్చు. అంటే suspected to be a communist అని తీసేసే పద్ధతిమాత్రం సరికాదు. అసలు ఏ political party లోనూ వుండకూడదు. Suspected to be a Communist not a member of the Communist party You make a distinction between those two. ఒక ideology అంటే అతనికి నమ్మకం వుంది అని మేము అనుకుంటున్నాం కనుక యితను ఉద్యోగంలో వుండడానికి వీలులేదనా?

(శ్రీ) పి. వి. నరసింహారావు:— అదేమీలేదండి. వున్నటువంటి ఒకటి రెండు పనులుచేస్తే అది subversive కాదు అనే పరిస్థితి వస్తుంది. కాబట్టి దాన్ని ఖచ్చితంగా define చేయడానికి వీలులేదు. కాని ఎటువంటి activities ఇందులోకి వస్తాయో మనకందరకూ తెలుసు. కాబట్టి దాన్నిగురించి వేరే వివరించాల్సిన అవసరం లేదు.

(శ్రీ) పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— Antecedents అంటే వాళ్ళ తల్లి తండ్రులు ఏ పార్టీయో చూసి, ఒకవేళ వాళ్లు కాంగ్రెసు పార్టీకి వ్యతిరేకంగా వుంటే వాళ్లు ప్రభుత్వోద్యోగాలలో వుండరాదు అనేటటువంటిదా? లేకపోతే ఆ కుర్రవాడికి రాజకీయ పార్టీలతో సంబంధం వుందా లేదా అని చూస్తారా? ఎందువల్లనంటే he is suspected to be a communist అనిచెప్పి ఉద్యోగాలు చేస్తున్నవాళ్ళను తీసిపారేసిన ఘటనలు కూడా వున్నాయి. Subversive activities గురించి వదిలేయండి వాటిని గురించి ఏమీ explain చెయ్యనక్కరలేదు అది మనందరకూ తెలిసిన విషయమే. దేశానికి హానికరమైన పనులు ఎవరుచేసినా వారు ఉద్యోగాల్లో ఉండకూడదు, కాంగ్రెసు వారితోసహా. దొంగమార్కెటు చేసేవాళ్ళను ఉద్యోగాల్లోకి రాకుండాచేసి, లంచాలు తీసుకునే వాళ్ళను ఉద్యోగాల్లోంచి తీసేస్తే యింకా మంచిది. అది మీరు చెయ్యరు. కాని ఒక political party కి affiliate అయినారనే కారణం చూపించి ఉద్యోగానికి రాకుండాచేసే పద్ధతి మాన్పించేస్తారా? తండ్రి కమ్యూనిస్టు కనుక కొడుకుకూడా కమ్యూనిస్టు అయివుండవచ్చు గనుక అతనికి ఉద్యోగం యివ్వకూడదు .. .

(శ్రీ) పి వి. నరసింహారావు — అదేమీ లేదండి మనదగ్గర వున్నారు కదా బావా, మరదలు కమ్యూనిస్టు కాంగ్రెసు, తండ్రి కొడుకులు కమ్యూనిస్టు కాంగ్రెసు, భార్యాభర్తలు కమ్యూనిస్టు కాంగ్రెసులు. వారికీ మాకూ యిక్కడ సంబంధాలు ఎలావున్నా బయటమాత్రం యింతకన్నా ఘనమైన, కౌటుంబికమైన సంబంధాలు లేకపోలేదు

(శ్రీ) వి. విశ్వేశ్వరరావు:—Enquiry చేసేటప్పుడుకూడా ఎవరిని enquiry చేస్తున్నారు అనేదికూడా ఆలోచించాలి.

(శ్రీ) పి. వి. నరసింహారావు —Antecedents అంటే it is a confidential investigation, confidential ascertainment How can we say who is going to be asked? ఎవరిని అడుగుతాం. ఎవరెవరి దగ్గర statement తీసుకుంటాం, ఎవరెవరిని Cross examine చేస్తాం అనేది ఎట్లాచెప్పడానికి వీలౌతుంది.

(శ్రీ) వి. విశ్వేశ్వరరావు:—ఒక కుర్రవాణ్ణి గురించి enquiry చేసినప్పుడు ఆ enquiry, ఆ కుర్రవాడికి సంబంధించి వుండాలికాని మొత్తం అతని కుటుంబాన్ని గురించి ఆలోచించడం అనేది కాని, లేకపోతే ఇతన్ని గురించి ఆలోచించేది ఎవరు? అటువంటివి అన్నీ కూడా ఆలోచించవలసిన అవసరం వస్తుంది. కాబట్టి ఇటువంటివి ఆలోచించాల్సిన అవసరం వస్తుంది. suspected communist అని, లేకపోతే suspected to be a communist అని, లేక he is the son of a communist అని ఈ విధంగా వ్రాస్తే న్యాయంజరగాల్సిన చోటకూడ అన్యాయం జరుగుతోంది. మంత్రిగారు చెబుతూ కమ్యూనిస్టుపార్టీ సభ్యుడేకాదు, కాంగ్రెసుపార్టీ సభ్యుడైనాకూడ ఉద్యోగానికి రాకూడదన్నారు. కాని దానికి వ్యతిరేకంగా జరుగుతోంది.

Sri P V Narasimha Rao —I am telling about the rules.

(శ్రీ) వి. విశ్వేశ్వరరావు —రూల్సుకు విరుద్ధంగా జరుగుతోంది. ఉద్యోగం చేసేవాని జీవితానికి సంబంధించి ఎంక్వయిరీ చేయాలి, అంతకంటే ఎక్కువగా పోకూడదని మనవిచేస్తున్నాను.

Sri P V Narasimha Rao -I personally know several cases where people have been proceeded against on the charge that they were in league with the Congress Party, or some Members of the Congress Party and they interfere in political affairs and have generally behaved in a way in which they should not behave. వారిమీద చార్జెస్ పెట్టి ఎంక్వయిరీ చేసి శిక్షించడానికి జరిగింది పర్సనల్‌గా నాకు తెలుసు. కాంగ్రెస్‌లో ఉంటే ప్రమోషన్ ఇస్తారనేగాని, కమ్యూనిస్టులో ఉంటే డిమోట్ చేసి డిస్‌మిస్ చేసి తీసేస్తారని కాదు. రూల్సు పొజిషన్ చెప్పాను. కాంగ్రెసు పార్టీ సానుభూతి ఉన్న వాడిని కళ్ళుమూసుకొని చూచిచూడనట్లు చూచి, కమ్యూనిస్టును ఏమైనా చేశారు అంటే అది It is a matter of merit of that particular case—దానిని గురించి నేను ఇప్పుడుచెప్పలేను. అటువంటిది ఉంటే దానిని గురించి ఫోగట్టాఇస్తే చూస్తాము. అది పొరపాటే, ఎటువంటి పొలిటికల్ పార్టీస్‌తో సంబంధం ఉన్నప్పటికీ సరైనది కాదని రూల్సు స్పష్టంగా ఉన్నది కమ్యూనిస్టు పార్టీగాని, కాంగ్రెసుగాని, జనసంఘ్ గాని ఏ పార్టీకి సంబంధించిన activities లో పాల్గొంటున్నాడని తెలిసినా తీసివేయకతప్పదు అయితే వారి antecedents గురించి ఎవరిని అడుగుతారనిఅన్నారు. It is a question of evidence. ఒక మనిషిని గురించి తెలుసుకొనుటకు ఎవరినిగురించి అడిగితే తెలుస్తుందో వారిని అడుగుతారు ఒక కేసులో ఒక M. L A. ను అడిగితే తెలియవచ్చును. ఒక కేసులో మంత్రిని అడిగితే తెలియవచ్చును. ఒక కేసులో యీ ఇద్దరిని అడిగినప్పటికీ తెలియదని ఇంకొకరివద్దకు వెళ్ళి అడగవచ్చును. ఇంకొక కేసులో ఎక్కడో పాన్‌పాపు వానికి అడిగితే తెలుస్తుందని—reliable information—అక్కడ అడిగి తెలుసుకోవచ్చును.

Because his information may be more disinterested Who knows?

So it all depends on the person making the ascertainment, making the enquiry So it has to be left to him and we cannot enumerate who are the persons who are to be asked while getting antecedents of a person. కనుక అది సరైన పద్ధతి కాదని మనవిచేస్తున్నాను

(శ్రీ) పి నారాయణరెడ్డి —కాంగ్రెసు యమ్. యల్. ఏ గా ఉన్నవారికి ఒక తెలెఫోన్ రెండువేల జీతమోగల ఉద్యోగం యిస్తే అది పార్టీకి సంబంధమా లేక పార్టీకి సంబంధం లేకుండ ఇచ్చినట్లా?

(శ్రీ) పి. వి. నరసింహారావు —ఇంకొక పార్టీకి సంబంధం ఉన్నవారికి ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్‌మన్ పదవి ఇచ్చాను. మరి అది ఏమిటి? దానికి సంబంధం?

(శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అది సరైనది కాదు.

Sri P.V. Narsimha Rao.—That is what I am saying Sir There is no question of taking into account to what party he belongs. When we want that a person's talents are to be used elsewere, we use him Whether he has been in poltics or not, whether he has been defeated at the polls or not. whether he has won the polls or not, even some times a person who has won and who is sitting in the Assembly may have to resign his seat and go for something else for which his services are required. అందుకని ఇట్లా insinuate చేస్తూ ఇలాచేశారు, అలాచేశారు అంటే ప్రభుత్వమునకు కావాలనుకున్నప్పుడు ఏ పార్టీలో ఉన్నప్పటికీ తీసుకొంటారు.

(శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు .—Insinuation కాదు. పొలిటికల్ పార్టీస్‌తో సంబంధం ఉన్నట్లయితే ప్రభుత్వ ఉద్యోగాలలో ఉండే వీలులేదన్నారు. దానిమీద ఒక సభ్యునికి అనుమానంవచ్చి జడ్జీగా నియమింపబడిన ఒకరు అప్పటి వరకు కాంగ్రెసు యం. యల్. ఏ గా ఉండటంవల్ల ఆయన కాంగ్రెసు సభ్యుడు; అలాంటి వారిని జడ్జీగావేశారు—knowing fully well that he belonged to a political party అది inconsistency గా ఉన్నది కూడా, రూలింగ్ పార్టీని follow చేసే విధంగా ఉన్నది కదా అని చెప్పారు. దానికి మంత్రిగారు రిప్లయి చెప్పాల్సినదిపోయి, insinuation అంటే ఎలా కరెక్ట్ ? Can you deny that it is not the fact that an M.L.A. who is the member of the Congress Party was appointed as a Judge? Just now you have said that no member of a political party can be taken into Government service.

Sri P V. Narasimha Rao.—Unfortunately that is exactly where the misunderstanding lies సర్వీసులో ఉన్నప్పుడు ఏ పార్టీతో సంబంధం పెట్టుకొనకూడదు. అది objectionable అతను politics లో ఉంటే, resign చేసిన తరువాతనే గవర్నమెంటు సర్వీసులోకి తీసుకొనడం జరుగుతుంది నేను చెప్పింది antecedent తెలుసుకొనే పద్ధతి గురించి. He is suspected to be a communist అన్నప్పుడు—one who is already in the service if he is suspected to be a communist or a congressman or suspected to have relations with political parties which should not be the case in the Government service, naturally it is అది objectionable అని చెప్పాను. అంతేగాని ఒక పార్టీలో ఉన్నవాడు for all times he is condemned— అని కాదు. If his talents are required for something else and if we find him otherwise fit for some other post and naturally that post will be much bigger than this post because naturaly then only he will go otherwise he will not go అందుకన్న ఇంతకన్న మరీ useful work లో utilise చేయాలనుకొన్నప్పుడు—he will leave the congress and go there.

(శ్రీ వంశా సత్యనారాయణ :—మంత్రిగారికి తెలుసు. Antecedents enquiry విషయంలో ఎంతో అక్రమం జరుగుతోంది. ఆ ఎంక్వైరీ చేసేది పోడ్ కానిస్టేబుల్, కాన్‌స్టేబుల్ ఒక candidate—Students Federation meet-

ing కు వెళ్ళినా అతనిని లిస్టులోవ్రాస్తాడు, కిసాన్‌సభకు వెళ్లినా లిస్టులో వ్రాస్తాడు; కమ్యూనిస్టు పార్టీ పబ్లిక్ మీటింగ్‌కు వెళ్ళితే వ్రాస్తాడు. కామ్రేడ్ సుందరయ్యగారు 1955 లో ఎన్నికలప్పుడు భీమవరంలో బహిరంగ సభ జరిపినప్పుడు ఒక పోస్టల్ క్లార్క్ వెళ్లి అక్కడ నిలుచున్నాడని అతనిని ఉద్యోగంనుంచి తీసేశారు అతని అప్పీలు చివరకు హైకోర్టు, సుప్రీంకోర్టు వరుకు వెళ్ళితే వారు యిది అన్యాయం, బహిరంగ సభకు వెళ్ళితే తీసివేయడము సరైనది కాదు అని డిసిషన్ ఇచ్చి తిరిగి ఉద్యోగం యిప్పించారు. Constables చేసే ఎంక్వైరీలో కాంగ్రెసు వారికికూడ కమ్యూనిస్టులు వ్రాసిన సంఘటన బయట పడింది. పెంటపాడులో పిచ్చా వెంకటరత్నం అనే ఆయన కాంగ్రెసు. ఆయనకు 5 ఎకరాలు భూమి వచ్చిందికూడ. ఏజ్ వున్నవాడయినా, కాంగ్రెసువారే ఒకసమితిలో ఆయన political sufferer అని ఉద్యోగం ఇచ్చారు. కాని కాన్‌ఫేబుల్ ఎంక్వైరీచేయడంలో ఆయన కమ్యూనిస్టని వ్రాశాడు. Immediate గా ఆయనను సర్వీసునుంచి తీసేశారు అప్పుడుఆయన— నేను కాంగ్రెసువాడిని, 42 లో జైలుకు వెళ్ళాను, 5 ఎకరాల భూమికూడ ఇచ్చారు మొర్రో అన్నప్పటికీ జిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటు లెటరు తాలూకా కాంగ్రెసు ప్రెసిడెంటు లెటరు ఉన్నప్పటికీ ఆ కేసు I.G. వద్ద పెండింగ్‌గా ఉన్నది ఆయన రెండు మూడు సంవత్సరాలలో రిటైరు అవుతాడు కనీసం హృదయం ఉంటే ఆ కాంగ్రెసువారికి ఉద్యోగం యిస్తారా? He is a Congress man. He went to jail in 1942. His antecedents are good but a police constable wrongly reported the matter ఆ సందర్భంలో అతనికి అధర్మం జరుగుతోంది. టీచర్సునుకూడ అనేకమందికి ఇలా చేస్తున్నారు. ఈ antecedents గురించి వచ్చినప్పుడు ఆ local constable ఎట్లా వ్రాస్తే అట్లా చేస్తున్నారు. అతను కమ్యూనిస్టు అని వ్రాస్తే తీసేస్తున్నారు

(శ్రీ పి. వి. నరసింహారావు —సత్యనారాయణగారియొక్క కాంగ్రెసు అభిమానాన్ని నేను అప్రిషియేట్ చేస్తున్నాను,

(శ్రీ వంకా సత్యనారాయణ.—మీకంటె ముందు నేను కాంగ్రెసు.

(శ్రీ పి. పి. నర్సింహారావు —నేను రూల్సు గురించి చెప్పాను—whether he is in the congress party or Communist party Jansangh or other party ఏదైనప్పటికీ ఫలానా పార్టీకి చెందినవాడు, సంబంధించినవాడు, అనివస్తే అది objectionable అని చెప్పాను. అంతేగాని wrong report చేయడం, ఇదంతా presumptions మీద జరుగుతోందని అనుకుంటున్నారేమో, Constable's report మీదనే ఇది జరుగుతోందని అనుకుంటున్నారేమో, కాని నేనైతే అట్లా అనుకోవడంలేదు. నేను మనవిచేశాను—ఎవరుపోతారు, ఎవరిని అడుగుతారు, ఏ కేసులో ఏమనిషినిగురించి ఎవరిని అడగాలో వారినే అడుగుతారు. ఆరకంగా antecedents తెలుసుకోబడతాయి.

(శ్రీ వంకా సత్యనారాయణ.—ఇప్పుడు నేనుచెప్పిన కాంగ్రెసు వర్కరు పేరు—పిచ్చా వెంకటరత్నం, పెంటపాడు; కమ్యూనిస్టుపార్టీకాదు; ఆయనను

తీసేశారు. రెండేళ్లలో రిటైర్ అవుతాడు ఆయన చీఫ్ మినిస్టరుకు అప్పీలు చేశాడు, I. G వద్ద పెండింగ్‌లో ఉన్నది ఆయన బజార్లలో తిరుగుతున్నాడు దయచేసి ఆయన కేస్ కన్సిడర్ చేయండి మంత్రిగారు చెబుతూ నాకు కాంగ్రెసుమీద అభిమానం ఉన్నదని అంటున్నారు. నేను వారికంటే ముందే కాంగ్రెసువాడిని. 1942 లో జైలుకువెళ్లాను; కాంగ్రెసును వ్యతిరేకించిన వారిని ఇప్పుడు మీప్రక్కన కూర్చోపెట్టుకున్నారు నేను స్వతంత్రపోరాటములో పాల్గొని జైలుకువెళ్లాను. అనాడు బ్రిటిష్ గవర్నమెంటును ధిక్కరించాము. ఒకదశలో కాంగ్రెసుమీద ద్వేషం ఉన్నమాట నిజం—బ్రిటిష్ గవర్నమెంటుపోయే లోపల.

(శ్రీ) కాకాని వెంకటరత్నం —అధ్యక్షా, సత్యనారాయణగారు చెప్పిన కేసులో ఆయన ఎవరో కాంగ్రెసువారే అన్నారు, కాంగ్రెసు అయితే కావచ్చును. కాని ఇవాళ కమ్యూనిస్టులలో చాలమంది కాంగ్రెసువారున్నారు; పూర్వపు రోజుల్లో జైలుకు వెళ్ళినవారు చాలమంది ఉన్నారు. వారంతా ఈనాడు కమ్యూనిస్టులు కాలేదా? ఇవాళ ఆయన ఎవరో ఒకాయన అట్లా అయ్యాడని అంటే, పూర్వం కాంగ్రెసువాడుగా జైలుకు వెళ్ళియుండవచ్చును. కాని ఇవాళ అభిప్రాయాలు మార్చుకొనియుండవచ్చును. అంతేకాదు; గవర్నమెంటుకు వ్యతిరేకంగా ఉండి ప్రభుత్వాన్ని పడగొట్టాలని ప్రయత్నించేవారు ప్రభుత్వంలో ఉంటే అవిధంగా సత్యనారాయణగారు చెప్పేదానిలో న్యాయం లేదు. అయినా నేను Law Minister గారికి మనవిచేస్తున్నాను—గవర్నమెంటులో ఉండి గవర్నమెంటుకు వ్యతిరేకంగా వ్యవహారం చేస్తున్నవారికి ఆవిధంగా ఉద్యోగాలు యిస్తారా? ఇస్తే గవర్నమెంటు ఎట్లా నడుస్తుందని అడుగుతున్నాను.

(శ్రీ) పి. వి. నరసింహారావు.—లేదనిచెప్పాను.

(శ్రీ) పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—అప్పుడు వారంతా లంచాలు తీసుకోరు; లంచాలు తీసుకోరు, న్యాయంగా ఉంటారు! సవ్యంగా పరిపాలన చేస్తారు! లేకపోతే లంచాలు తీసుకొంటారు, స్వార్థాలకు ఉపయోగిస్తారు, కాంగ్రెసు పార్టీకి ఉపయోగిస్తారు!

Sri P. V. Narasimha Rao — Sir, we are going to be off the problem.

Mr, Deputy Speaker — I think, he has already said that no political party affiliation should be there.

(శ్రీ) పి. వి. నరసింహారావు:— ఇప్పుడు వారొకమాట చెప్పారు అతను కాంగ్రెసువాడయినా కమ్యూనిస్టు అని రిపోర్టు వచ్చిందని చెప్పారు. అయితే కమ్యూనిస్టు అని రిపోర్టు అక్కడ నుంచి వచ్చింది, కాంగ్రెసు అని రిపోర్టు ఇక్కడ నుంచి వస్తోంది. అది చాల కష్టం - అతను ఎన్నడో వెనక కాంగ్రెసులో ఉండి పశ్చాత్తాపం చేసియుండవచ్చును. తరువాత కాంగ్రెసు నుంచి రిజైన్ చేసి

సర్వీసులోకి వచ్చి ఇప్పుడు ఏ పార్టీకి సంబంధం లేకపోతే ఇబ్బంది లేదు. కాని సర్వీసుకి వచ్చిన తరువాత కాంగ్రెసుతో సంబంధం ఉన్నా, కమ్యూనిస్టుతో సంబంధం ఉన్నా,- it makes no difference so far as the merits of the case are concerned

శ్రీ పిల్లల మర్రి వెంకటేశ్వర్లు — 1942 movement లో పాల్గొని జైలు పట్టాలు లాగేశారని రిపోర్టు వస్తుంది - antecedants గురించి అతనిని ఉంచుతారా, తీసేస్తారా ?

శ్రీ పి వి. నరసింహారావు — హైపోథెటికల్‌గా అడిగితే ఎట్లాగండి ? నీను ఏమీ ఎంక్వయిరీ చేసేవాడినికాదు ఆ పోలీసు కానిస్టేబుల్ వెంట పోయే వాడిని కాదు. అవి వస్తాయి. వారు చేస్తారు. There are certain considrations, broad considerations to be kept in view అంతేగాని మనం ఖచ్చితంగా ఏమి చేశాము ? మనం ఏమైనా యాక్టు పాస్ చేశామా ? రూల్సు పాస్ చేశామా ? యాంటిసిండెంట్స్ అన్నవి జనరల్‌గా తెలుసుకొంటారండి అంత కన్నా వేరే ఏమీ లేదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—ఇదంతా ఇంగ్లీషువారు పెట్టారు. మనసుంతా జైళ్లకువెళ్లి ఇంగ్లీషు ప్రభుత్వాన్ని పడగొట్టాలనే రోజుల్లో మనలనెవ్వరిని పైకి రానివ్వకూడదని ఇంగ్లీషువారు మన నెత్తిమీద కూర్చునప్పుడు వారు పెట్టినది ఇది ఇప్పుడు మన ప్రభుత్వం వచ్చినతర్వాత, మన పరిపాలన వచ్చినతర్వాత, ఇది నెరవేర్చటం న్యాయమేనా అన్నది యీనాడు మనం ఆలోచించవలసిన అవసరం ఉన్నది ఇంగ్లీషువారు పెట్టిన ఆ వరవడిలోనే మనం ఎందుకు నడవాలి ? ఆ నడవడి నుండి ఎందుకు మనం మార్పు తీసుకురాకూడదు ? తీసుకురావటానికి యీ ప్రభుత్వం చేసే ప్రయత్నం ఏమిటి అన్నది నా ప్రశ్న. వారు చేశారు—దానికి ఏదో పద్ధతి ఉంది అంటున్నారు ఏమిటి ఆ పద్ధతి అంటే—ఆ పద్ధతి మాకందరికి తెలిసినదే. ఆర్డర్లీ పోలీసు కాన్‌స్టేబుల్ యే చేస్తున్నారు. కాదని మినిష్టర్ గారిని చెప్పమనండి. కాడని వారు చెప్పలేరు. చేసేది అతనే, రిపోర్టు అతనిద్వారానే ఐ. జి వరకు వస్తుంది. కాబట్టి ఇంగ్లీషువారు మన నెత్తిమీద కూర్చున్నప్పుడు చేపినటువంటి రూల్సునుమార్చటానికి యీ ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి ? అది ఏమైనా ఆలోచిస్తారా ? ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ సి బాలిరెడ్డి — యాంటిసిడెంట్స్‌అంటే—పల్లెటూళ్లోలో హెడ్ కాన్‌స్టేబుల్స్ వస్తారు. ఆ ఊళ్లో ఉన్న విలేజ్ మున్సిఫ్, పంచాయతీ ప్రసిడెంట్, పెద్దమనుష్యులను విచారిస్తారు ఈయన యాంటిసిడెంట్స్ ఏమిటి, ఇంతకుముందు వెళ్రూపటాలు గాంధీపటాలు కాల్చారా అటువంటివి విచారించి రిపోర్టు పంపిస్తారు. యాంటిసిడెంట్స్ అంటే నేను అదే అనుకొంటున్నాను

Mr. Deputy Speaker — Now we go to the other motion

Sri P. V. Narasimha Rao .— Sir, I wish to move that the business left over from the evening meeting of the 19th August 1965 may be taken up after the Government motion, which was moved by the Minister for Labour and Taansport today.

(శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— అధ్యక్షా, మనం బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో కూర్చుని కొన్ని నిర్ణయాలు చేశాము. ఇప్పుడు దీనిని సడెన్‌గా తీసుకు వస్తే ఎట్లా ? ఇది పాస్ కాదన్న విషయంకాదు. ఇప్పుడు ఇది తీసుకువచ్చి పెట్టారు దీనిని మేము స్టడీ చేయాలి. 20 పర్సెంట్ టాక్స్ ఇంక్రీజ్ చేయబోతున్నారు సదరన్ స్టేట్స్‌లోకన్నా, ఇక్కడ తక్కువ ఉంది కనుక. సదరన్ స్టేట్స్‌లో ఒకేరకంగా ఉండాలికనుక, ఆ మేరకు మన టాక్స్ పెంచాలని దీనిలో సూచిస్తూ పెట్టారు. దానినంతా మేము ఏమీ స్టడీ చేయలేదు. దీనిని మేము ఎవరము స్టడీ చేయటానికి వీల్లేకుండా—బిజినెస్ ఎడ్వజరీకమిటీలో కూడ, ఇది ఏ రోజు వస్తుందో, ఏ రోజు రాదో తెలియకుండా ఇక్కడ ఇప్పుడు తీసుకువచ్చి పెట్టి పాస్ చేయండి అంటే మనం ఇక్కడ సమావేశం కావటం ఎందుకు ? ఇది ఎట్లా ఉపయోగపడుతుంది ? అమెండ్‌మెంట్స్ ఇవ్వాలికదా. అమెండ్‌మెంట్స్ ఇవ్వటానికి మేము ఇది స్టడీ చేసి ప్రిపేర్ కావాలి కదా. అదేమీ లేకుండా మీరు పాస్‌చేయండి అంటే ఇది కరెక్ట్ ప్రొసీజర్ అని నేను అనుకోను. ఎక్కడైనా స్లయిట్ ఆల్టరేషన్ ఉంటే, అందరము ఎగ్రీడ్ అయి పెట్టటం పొంపవ దాయము.

Mr Deputy Speaker.— This objection was raised this morning before the Motion was allowed to be moved, by Mr. Tenneti Viswanatham. The Speaker has already said that he has kept this in the Agenda and he has allowed this Amendments also have been received. Now that it has been there on the Agenda స్పీకర్ గారు ఒకపాటి ఎలా చేసిన తర్వాత, మళ్లీ అదే అబ్‌జక్షన్ మీరు రెయిజ్ చేస్తున్నారు,

(శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— చదవకుండా దీనిలో అమెండ్‌మెంట్స్ ఎట్లా తీసుకురావటం జరుగుతుంది ? There must be some time to give some amendments

Mr. Deputy Speaker.— That has been discussed and allowed.

(శ్రీ వి. విశ్వేశ్వరరావు :— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ అర్డర్ సర్, ఇది టాక్సేషన్, రేట్స్ పెంచటం అన్నది జరుగుతున్నది. దీనిని మూవ్ చేసేటప్పుడు గవర్నర్‌కన్సెంట్ కావాలి. అది వచ్చిందా, లేదా, అన్నది ఇంతవరకు చెప్పలేదు. టాక్సేషన్ వచ్చినప్పుడు ఇది మనీబిల్లుఅవుతుంది.

మిస్టర్ డిప్యూటీస్పీకర్ :— షెడ్యూల్‌లో వదో మార్పు వస్తున్నది అంతే.

(శ్రీ వి. విశ్వేశ్వరరావు:— షెడ్యూల్ మార్పు అంటే — షెడ్యూలు ఫైనాన్స్ చేస్తున్నామకదండీ ?

Mr. Deputy Speaker: The Government may, by order, amend the schedule.

(శ్రీ) వి. విశ్వేశ్వరరావు — By order చేస్తే —ఇక ఇది మా దగ్గరకు రావటం ఎందుకండి? When it has come to us, we are discussing it.

Mr. Deputy Speaker· "A draft of any order proposed to be made under sub-section (1) shall be laid on the Table of the Legislative Assembly of the State and the order shall not be made unless the Assembly approves the draft either without any modification or addition or with any modification or addition and upon such approval, the order may be made in the from in which it has been so approved."

(శ్రీ) వి. విశ్వేశ్వరరావు — దానికి ఎన్నిరోజులు టైమ్ ఇవ్వాలని ఉన్నది?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— ఇన్నిరోజులు టైమ్ ఇవ్వాలనిలేదు, టైమ్ ఇవ్వకూడదు అనిలేదు.

(శ్రీ) పిల్లలమర్రి వెంకటేశ్వర్లు·—ఉదయం దీంట్లో తీసుకోవాలని మన స్పీకరు గారు ఎడ్మిట్ చేశారు గనుక—That point we cannot raise I agree. మీరు ఇప్పుడు ఒకటి చదివారు. నేను ఇప్పుడు మిమ్ములను ఫర్దర్ క్లారిఫికేషన్ అడుగుతున్నాను. ఇప్పుడు మనం దీనిని తీసుకువచ్చినపుడు, దీనికి కూడ నోటీసు ఇవ్వాలి అన్నది ఏదైనా ఉన్నదా? లేకపోతే can they bring it? At any time, or at any moment.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్.— నోటీసు వచ్చిందికదా?

(శ్రీ) పిల్లలమర్రి వెంకటేశ్వర్లు.— ఎప్పుడు నోటీసు వచ్చింది? ఎన్నాళ్ల క్రిందట వచ్చింది? ఎన్నాళ్లక్రిందట నోటీసు ఇవ్వాలని ఉన్నది?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— నిన్న ఉదయం 11 గంటలకు ఎజండా సర్క్యులేట్ అయినది.

(శ్రీ) పిల్లలమర్రి వెంకటేశ్వర్లు·— ఉదయం ఇచ్చారంటే, నోటీసు అక్కర లేదనేకదా. ఉదయం ఇచ్చారు. ఇప్పుడు డిస్కస్ చేయమంటున్నారు. దీనిని స్టడీ చేయటానికిగాని, యీ కాగితాలు రిఫర్ చేయటానికిగాని, ఎక్కడైనా అవకాశం ఉన్నదా? Kindly refer the file and let us know.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్.—దీనిని గురించి వారు చెప్పారు—టాక్సేషన్ మెజర్ అని నేను అనుకోలేదు, నేను ఎట్లానో దీనిని ఎలౌచేశాను.

(శ్రీ) పిల్లలమర్రి వెంకటేశ్వర్లు — ఇక్కడ ముఖ్యమంత్రిగారు ఉన్నారు. కన్‌ఫర్డ్ మంత్రిగారు ఉన్నారు. దీనికి నోటీసు సరిగా ఇవ్వలేదు. ఇవాళ ఉదయం ఇచ్చారు. అట్లా చేయటం సక్రమం కాదు. ఇవాళ ఉదయం ఇచ్చి, మీరు మాట్లాడండి, దీనిని పాస్ చేయండి అంటే, అది ఏ ప్రొపోసిజర్‌క్రింద వస్తుందో కూడ నాకు అర్థం కావటంలేదు. ప్రొద్దున ఇచ్చి ఇప్పుడు పాస్ చేయమంటే ఎట్లా కుదుర్తుంది? These are the objections. Let it be taken up after some time. Atleast there must be some time. How can we do it, Sir?

(శ్రీ) బి. (శ్రీ)రామమూర్తి.— అధ్యక్షా, అదంతా వారి ఉపన్యాసంలో భాగంక్రింద మీరు పరిగణించి, వారిని కంటిన్యూ చేయమనండి.

Mr. Deputy Speaker That objection may not stand now. The Motion is moved because this was raised this morning and it was allowed.

(శ్రీ) వి. విశ్వేశ్వరరావు — ఇక్కడ ముఖ్యమంత్రిగారు ఉన్నారు, కన్సరన్డ్ మంత్రిగారు ఉన్నారు. ఇది మనీ మెజర్. ఈ విధంగా రషవ్ చేయటం సరైనది అవుతుందని వారు అభిప్రాయపడుతున్నారా? ఈ పూట దీనిని తీసుకొని, ఆరుగంటలలో, పదిగంటలలో యీ మనీ మెజర్ పాస్‌చేయాలి, టాక్సేషన్ పెంచాలి అని ముఖ్యమంత్రిగారు, కన్‌సరన్డ్ మినిస్టర్‌గారు అభిప్రాయపడుతున్నారా? ఈ విధంగా జరుపుకొంటూపోతే, ఇలా మనం ఎంతకాలం పోతాము?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — అభిప్రాయపడినాకనే move చేయమని స్పీకరుగారు చెపితే Labour Minister move చేశారు.

(శ్రీ) వి. విశ్వేశ్వరరావు — ఇంత త్వరగా చేయకపోతే వచ్చే ప్రమాదం ఏమిటి? అయినప్పటికీ time యివ్వకుండా, discussions లేకుండా రాష్ట్రంలో యింత పన్నులు పెంచడానికి,—గత సంవత్సరం పెంచాము. ఈ సంవత్సరం మీరు అసెంబ్లియొక్క ఆమోదం అంటున్నారు. అసెంబ్లి ముందుకు రావాలంటే మా అభిప్రాయం ఒకటి ఉన్నది. ఇవన్నీ లేకుండా చేసుకుపోతే ఎలా జరుగుతుంది?

Mr. Deputy Speaker — The Motion is moved.

Sri Pillalamarri Venkateswarlu:— No, no, Sir. Let it be answered, Sir. Agenda లో యిప్పుడు తీసుకువచ్చి యిప్పుడే తీసుకోవడం ఎట్లా? మాకు ఈ విషయం చెప్పండి అసలు వీటికి notice యివ్వాలా, అక్కరలేదా? Should they give notice or not?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ —నిన్ననే యిది circulate అయింది. ఇవ్వాళ ప్రొద్దున objections raise చేశారు. Objections raise చేసిన తరువాత స్పీకరుగారు allow చేసిన తరువాత motion కూడా move అయింది. ఇప్పుడు agenda లో కొంచెం మార్పుచేసి దీనిని discussion కు తీసుకోవడంకోసం Law Minister ఒక motion పెట్టారు. I am going to put it to the vote of the House. The question is ...

(శ్రీ) పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —No, Sir. ఇది చదవకుండా పాల్గొనడం కష్టం. We have not gone through it. There is no time to move amendments. Amendment move చేయడానికి time ఎప్పుడు యిచ్చారు. Can we move any amendment?. ఇవ్వాళ agenda లోకి వచ్చినది. What is the time given to move amendments. Mr. Speaker, Sir, I would like to know when are we to move amendments? When was it announced?

Sri B. V. Gurumurthy ;—Sri Vavilala Gopalakrishnayya has already tabled an amendment, Sir.

Sri Pillalamarri Venkateswarlu - I do not know how he has tabled it. Previous intimation ఆయనకు వచ్చినదో ఏమో ! నిన్న మాకు యిచ్చి, House లో ఫలానా time లో amendment move చేయాలని ఉన్నప్పుడు అది లేకుండా యిది చేయమంటే ఎవరు చేస్తారు ? That is very difficult, Sir.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అ resolution చూచి subject చూడకుండా యిచ్చినటువంటి amendment చూడండి అర్థం అవుతుంది.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ .—అది move చేయకుంటే withdraw చేయండి.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —నా point అది కాదు. Amendment యిచ్చారంటే అలా చెప్పాను. స్పీకర్ గా మీరు ఆమాట అనకూడదు."

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— నేను చదవలేదు. చదవకుండానే amendment యిచ్చాను అంటే if he wants he can withdraw అని చెప్పాను.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య .—మీరే అట్లా conclude చేస్తే ఎలా ? మీరు మంత్రుల తరపున మాట్లాడుతే ఎట్లా మా తరపునకూడ మాట్లాడాలి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ .—అదే చెపుతున్నాను. మీరు చదవకుండా యిచ్చినాను అంటే if he wants I will give opportunity to him to withdraw it.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ,—చదవకుండా అని కాదు. చెప్పేది పూర్తిగా వినండి. అసలు notice ఎప్పుడు యిచ్చారు ? నిన్న సాయంత్రం అసెంబ్లినుంచి వెళ్ళేటప్పుడు రేపు వస్తుందని యిచ్చారు. అదీ అరుగురికి యిచ్చారు. ఆ notice, ఆ కాగితాలు తెక్కిన members ఎవరికీ యివ్వలేదు. ముందు మేము చదువుతాముగదా అని యిచ్చారు. అంత వరకు thanks. కాదని చెప్పడంలేదు. కాని తక్కిన వాళ్ళకు ఎవరికీ అక్కరలేదా? ఒక్క ఆరుగురు ఎక్స్‌ట్రాడినరీ? వాళ్ళు amendments యివ్వడానికి వీలులేదు Rules ప్రకారంగా చూస్తే యింకోచిక్కు ఉన్నది. మొన్న మాకు యిస్తే నిన్న మేము Notice యివ్వాలి ఇవాళ్ళయిచ్చినది. రేపుపొద్దున వీమి అంటారు? Amendments యివ్వని వాళ్ళు మాట్లాడవద్దు అంటారు. అందుకోసం వీదో amendments యిచ్చాను. అంతేగాని substantial గా అది చేదవడానికి అవకాశం యివ్వలేదు. చాల వివరాలు ఉన్నాయి. అందులో యింత late hour లో తీసుకొని last minute లో త్వరగా నెట్టాలని ప్రయత్నించడం యిది మాత్రం fair కాదని ప్రభుత్వానికి చెపుతున్నాను. తమరు కూడా మా protection కు రావాలి. ఇంత complicated గా యింత

పెద్దదిగా ఉన్నదని మేము అనుకోలేదని స్పీకరుగారు ఒప్పుకొన్నారని యిందాక తమరుకూడ చెప్పారు. అందువల్ల మా మనవి ఒకటి తీసుకువస్తున్నాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—స్పీకర్‌గారు allow చేసిన తరువాత వేను disallow చేసుకుంటూ ఉండాలనా ?

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—Disallow చేయవద్దు. ఇది బాగా లేదు ఆలోచించండి అని ప్రభుత్వానికి చెప్పండి. ఈ పూటకు adjourn చేయండి. అంతకన్న యింకేమి ఉన్నది.

Mr Deputy Speaker —This morning itself it was raised when the hon. Speaker felt when it has come, it is for the Government to with draw. కాని స్పీకరుగారు చెప్పి యిది withdraw చేసుకోండి.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—మీ ద్వారా వాళ్ళనుకూడ అడుగుతున్నాను. Sense of proportion కోసం వాళ్ళను అడుగుతున్నాను—కాదంటారా? వాళ్ళకు బలం ఉన్నదని దానికి మేము జవాబు చెప్పేది చెప్పుకాము. Let us not lead to that crisis.

(శ్రీ) పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు :—అసెంబ్లిముందు కొన్ని rules పెట్టినప్పుడు 15 రోజులలోపల amendments యివ్వాలనే విధంగా ఉంటుంది. అంతేగాని యివ్వాళ యిచ్చి యివ్వాళే pass చేసే order లేదు. Original Act చూస్తే (interruption) అన్ని legislations అసెంబ్లిముందు పెట్టిన తరువాత 15 రోజులు ఉండాలని, 15 రోజులలో ఏమి amendments రాకపోయినట్లయితే It is taken for granted that no amendments are given. It is being passed. అని ఉన్నది. లేకపోతే amendment యిచ్చివప్పుడు discuss చేయాలని ఉన్నది ఇక్కడ అదేమిలేదు. ఎన్ని రోజులు Table మీద పెట్టాలి. Act అంతా చూస్తే అవకాశం ఉంటుంది. Act అంతా చూసేటందుకు అవకాశం లేకుండా యిక్కడ పెట్టి amendments ఎప్పుడు యివ్వాలి. 15 రోజుల పైలంలో మేము యివ్వవచ్చు. Even if you pass how can I give amendment? It is a fundamental question, Sir. It is a point of order. The bill cannot be taken up. As such I am raising this point of order, Sir. Act ప్రకారం 15 రోజుల notice. టేబుల్ మీద పెట్టినతరువాత 15 రోజులలోపు amendments move చేయాలి. 15 రోజులలోపల amendments move చేయాలని దీనిలో పెట్టకుండా మీరు తీసుకువచ్చి వెంటనే pass చేయమంటున్నారు. Table మీద rules పెట్టారు. We have to pass it. దానికి 15 రోజులలోపల amendments move చేయాలి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—ఎక్కడ ఉన్నది.

(శ్రీ) పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు :—మాని చెపుతాను. Section 17: Power to amend the Schedule ;—

"(1) The Government may, by order, amend the Schedule;

(2) A draft of any order proposed to be made under sub-section (1) shall be laid on the Table of the Legislative Assembly of the State and the order shall not be made, unless the Assembly approves the draft either without any modification or addition or with any modification or addition, and upon such approval. the order may be made in the form in which it has been so approved, and such order, on being so made, shall be published in the Andhra Pradesh Gazette,

(3) When a Schedule is so amended, any reference to that Schedule in this Act, shall be construed as a reference to such Schedule as so amended "

Rules చేయడానికి 15 రోజులు పెట్టాలని దీనిలో ఉన్నది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—లేదు. ఎందుకు బాధపడతారు!

(శ్రీ పిల్లలమట్టి వెంకటేశ్వర్లు :—ఇప్పుడు వచ్చి amendment చేయడానికి common sense, convenience యివి రెండు మనకు దృష్టియందు ఉన్నాయా? ఎట్లా pass చేయడం? ఇంత serious అయిన విషయం. దీనివల్ల ఎంత లాభం వస్తుందో, ఎన్ని లక్షలు రాబోతున్నాయో, దీనివల్ల ఎన్ని కోట్లు వస్తున్నాయో?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—అది వాళ్ళు చెబుతారు.

(శ్రీ పిల్లలమట్టి వెంకటేశ్వర్లు :—అసలు amendment move చేయాలి అంటారా అక్కరలేదు అంటారా? Do you want us to move amendments? They say it has to be amended. If you can carefully go through this it has to be amended. Whether to amend it or not, అనేదికూడ దానిలో తేల్చాలి. Amendment చేయాల్సి వచ్చినప్పుడు మాకు అవకాశం ఉండాలిగదా? మన అసెంబ్లీ rules లో కూడ Rule 97 లో introduction and publication of Bills కు సంబంధించి Without any discussion, there is no need to place it on the Table, Sir. (interruption) Schedule ను amend చేస్తున్నారు దానికి notice అక్కర లేకుండా ఉండేటటువంటిది ఎక్కడైనా ఉంటుందా? కొన్ని లక్షల రూపాయలు దీనిమీద ఉండేటటువంటి పన్ను. అటువంటిది notice కూడ యివ్వకుండా తీసుకువచ్చారు. మామూలు rules ను కూడ 15 రోజులు అసెంబ్లిముందు పెట్టి pass చేయడానికి మనం అవకాశం కల్పించుకున్నాము. ఈ సెక్షన్‌లో గవర్న మెంటు order ను amend చేస్తున్నాము. అటువంటప్పుడు దీనిని Table మీద పెట్టి pass చేయండి—without any discussion—అంటే—there is no need to place it on the Table, Sir.

Sri K. Brahmananda Reddy:—Sir, with due respect to the hon. Leader of the opposition, he is repeating so many times. This is an amendment to the Schedule. It is not a Bill. Therefore, whatever is proposed has to be considered on the merits you have a right to object; you have a right to suggest amendment, you have a right to do any thing.

Sri Pillalamarri Venkateswarlu.— Can we give amendments now?

Sri K. Brahmananda Reddy:— If the hon. Speaker permits he can give amendments.

Sri Pillalamarri Venkataswarlu.—If the hon. Speaker won't permit?

Sri K Brahmananda Reddy —We cannot help it. Therefore, all these things have been submitted in the morning and it has been ruled out. So there is no need for further discussion. Therefore Sir, without spending further time, let us consider. There may be difference of opinion. Let them express it It is very good and we will also know. Even the taxation proposed would be much shorter or lesser than what is contained in Madras today.

(శ్రీ) వి. విశ్వేశ్వరరావు — అధ్యక్షా, మన అసెంబ్లీ రూల్సుప్రకారంగా మనకొక సంప్రదాయం వుంది. గవర్నమెంటు యిటువంటి బిల్సు తీసుకువచ్చే ముందు అనౌన్స్ చేయడం, ఫలానా తేదీలోపల అమెండుమెంట్సు యివ్వాలని చెప్పడం సంప్రదాయంగా వస్తున్నది. ఆ విధంగా సభ్యులకు టైము యిస్తూ వుండేవారు. అదేమీ లేకుండా, మద్రాసు కంటే తక్కువగా వుంటుంది, అని ప్రొద్దున్న మూవ్ చేసి, సాయంత్రం అమోదించండి అని ముఖ్యమంత్రిగారు అంటే ఎలా ?

మిస్టర్ డిప్యూటీస్పీకర్:— అమెండుమెంట్సు యివ్వడానికి టైము యివ్వవలయునా, లేదా అనేది ....

(శ్రీ) వి. విశ్వేశ్వరరావు — వారు ఆ విషయాన్ని గమనించనప్పుడు, శాసనసభ్యులయొక్క హక్కులను శాసించాలి. ఇది పాసయి సంవత్సరం సంవత్సరంన్నర అయిందో లేదో.....అప్పుడు మద్రాసుతో యీక్వల్ చేయడానికి చేస్తున్నామన్నారు, యిప్పుడు మద్రాసుకంటే తక్కువ వుంది కాబట్టి తీసుకువస్తున్నాం అంటున్నారు. ఎక్కువ వుందో, తక్కువ వుందో ఆ వివరాలు పరిశీలించడానికి కూడా మాకు అవకాశం యివ్వడంలేదు. ఇంత హఠాత్తుగా తీసుకువచ్చి పాస్ చేయండి అనవలసిన అవసరమేమి వచ్చింది యిప్పుడు? 21 రోజులు మనమిక్కడ కూర్చున్నాం. ఇంతకుముందే తీసుకురావడానికి ఎందుకని ప్రయత్నించలేదు . ....Why have we not taken up that issue previously?

Mr. Deputy Speaker:— This thing has been discussed in the morning. Government is now proposing to move a motion. The motion has been allowed by the Hon. Speaker. స్పీకర్ గారు ఆ విధంగా చెప్పిన తరువాత, మీరుదే వాదనను తిరిగి తీసుకువచ్చినందువలన లాభంలేదు. టూక్సేషన్ బిల్లు అనుకోలేదు అని.....

(శ్రీ) వి. విశ్వేశ్వరరావు:— ఇది టూక్సేషన్ బిల్లు అని స్పీకర్ గారు చెప్పారా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— చెప్పారు, వావిలాల గోపాలకృష్ణయ్యగారు షెడ్యూల్సులో మార్పులు చేస్తున్నారని చెబుతున్నప్పుడు. That point of order

was already met, viz., Whether it is a money bill or not అందువలన యిప్పుడు యిం కేవో చిక్కులు పెట్టి లాభం లేదు. Government is now proposing to move a motion and the motion has been allowed by the Hon'ble Speaker మూవ్ చేసేముందే స్పీకర్ గారు ఆ విషయాలన్నీ ఆలోచిస్తారు. When it is allowed and it has been circulated to you and when Tenneti Viswanatham and others raised an objection, he made a submission to the House that somehow or other "I have allowed this; the discussion may continue" and then he permitted the Hon Minister to move the motion; it has been moved, now you take your own time, you give your suggestions during your speech..

(శ్రీ వి. విశ్వేశ్వరరావు:— వారు అంతా తయారు చేసుకుని వచ్చారు. మరి, మాకు టైము యివ్వకపోతే ఎట్లా ?

Sri Pillalamari Venkateswarlu—I want to propose amendments. When can I sit and write ?

Mr. Deputy Speaker:—That I cannot help.

Sri D. Seetharamiah—While the hon. Speaker was telling this morning that the Bill can be taken up, he has also stated that it is unknowingly done; he has done it unknowingly. Therefore there is some loop-hole in what he said Therefore we wanted time. To give amendments there is no time This morning this draft is given. We have to go through it carefully and suggest amendments to that. Therefore I request the Deputy Speaker to adjourn the House for certain time so that we can prepare amendments and place them before the House.

Mr Deputy Speaker:—How is it possible to adjourn, then circulate, and then move the amendments- all these things will take their own course. As Mr. Gopalakrishnayya has already sent an amendment whether with study or without study–any other Member could have done it.

Sri D. Seetharamiah:—But without study, it is blind; we do not want to be blind in this Assembly.

(శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— అమెండుమెంట్సు యివ్వడానికి మాకు సమయం యివ్వాలిగదా. ఇందులో ఏమన్నారు ? అమెండుమెంటు యివ్వవచ్చునన్నారు. టైము ఎక్కడ యిచ్చారు ? దీనిలో ఏమి వుంది ? "The draft of any order proposed to be made under sub-section (1) shall be laid on the Table of the Assembly of the State and the Order shall not be made unless the Assembly approves the draft with or without any modification.. ."
మేము అమెండుమెంట్సు యివ్వమనమనుకుంటున్నాం. అందుకు సమయం ఉంచాలి గదా. అందులన

My only request is this. The Government by itself cannot do it. Only after a motion is being passed it will be said that it is being included in the agenda రూల్ 17 క్రింద మాకు రైట్ వుంది. మేము అమెండుమెంట్సు మూవ్ చేయాలి. మోడిఫై చేయాలంటే అమెండుమెంట్సు మూవ్ చేయాలిగా. Where is the time for me to move an amendment? That is why you adjourn the House for sometime and we will discuss and move amendments. We are prepared to sit upto 12 o'clock in the night, if the Congress party is prepared to sit. If they are so anxious to pass it through, give us time, we will move amendments, we will discuss threadbare and let it be passed. కొన్ని లక్షల రూపాయిలకు సంబంధించి పన్ను వేసేప్పుడు దానిని గూర్చి చదివి, సంపూర్ణంగా తెలుసుకుని, అవసరమైన చోట అమెండుమెంట్సు యివ్వడానికి మాకు సమయం యివ్వకపోతే ఎట్లా? గుడుమూర్తిగారు కూడా యిట్లా తీసువస్తే ఎట్లా? అందువలన తమరు మాకు ఛాన్సు యిచ్చేట్లుగా చూడాలి.

As you are in the Chair, you have got the opportunity to decide a very important crucial point whether to pass an amendment to a Schedule without giving an opportunity to move an amendment. 'వావిలాల గోపాలకృష్ణయ్యగారు యిచ్చారు' అన్నారు. ఇస్తే యివ్వవచ్చు. ఎజెండాలో ఎప్పుడు రావాలి? Naturally after a motion is being made in the House to amend the business, then only it will be included. It is done in the morning. How can I move an amendment? I am very anxious.

Sri K. Brahmananda Reddy:—Yesterday it was given. They had ample time. Anyway, shall I suggest one thing. Tomorrow is non-official business day. Let us have no non-official day and continue thus.

Sri Pillalamarri Venkateswarlu:—No; no.

Sri K. Brdhmananda Reddy:—Excuse me; this obstructionist attitude will not help.

Sri Pillalamarri Venkateswarlu—You must also excuse me; we are not obstructionists; we have never been so.

Sri K. Brahmananda Reddy—In any case, my submission is that all these things have been discussed and the only course open to us now is to discuss it. Let us go along with the discussions.

Mr. Deputy Speaker—While it is being discussed, they can give amendments.

Sri Pillalamarri Venkateswarlu :—Yes, Sir, you have accepted amendments on the spot; of course there are occasions like that. అంతా డిస్కస్ చేసిన తరువాత అమెండుమెంట్సుకు యింత పైము యిచ్చాము అని చెబితే బాగుంటుంది. మేము అర్థంచేసుకోగలము. కాని, అసలుపైము ఎమీ ఇవ్వకుండా పాస్ చేయండి అంటే ఎట్లా ? You must give me some time to sit and draft an amendment and move it

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఒకరు మాట్లాడుతూవుంటే, యీలోగా తమకు పైము వుంటుంది, అమెండుమెంట్సు ప్రాసి యివ్వవచ్చును.

(శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అప్పుడే దీనిమీద చర్చిస్తూవుంటే పది నిమిషాలకుపైగా దాటిపోయింది మీద్వారా ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను. మేము తయారుగా వున్నాం—రేపు నానఫీషియల్ బిజినెస్ అయిన వెంటనే దీనిపై కూర్చుందాము కావాలంటే ఎల్లుండి కూడా పెట్టమనండి, కూర్చుందాము ; వారికి అంత అదుర్దాగావుంటే. we are prepared to sit till dead of night. We do not stand in the way.

Mr Deputy Speaker —Shall we sit after non-official bussiness tomorrow?

Sri K. Brahmananda Reddy:—No, Sir, if the non-official business can be given up there is nothing like 'important' and we can go along with this. I will agree if they agree ; I have no objection.

(శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—ఒక సబ్‌మిషన్ నానఫీషియల్ బిజినెస్ తరువాత కూర్చుందాము రేపు. ముఖ్యమంత్రిగారిని అంగీకరించమనండి. We are prepared to sit and work any number of hours provided they are prepared for it. ఇవాళ పన్నెండు గంటలవరకూ కూర్చున్నాసరే. రేపు సాయంత్రంకూడా కూర్చున్నాసరే మాకు అభ్యంతరంలేదు. ఎల్లుండి కూడా కూర్చుందామంటే కూర్చుందాము. దానికి తయారుగావున్నాము. మాకు ప్రాప్తిచేయడానికి కూడా పైము లేకపోతే ఎట్లాగండీ. 'మాకు మెజారిటీవుంది' అంటే అది వేరేవిషయం. మెజారిటీ ఎంతవుందో కూడా కనబడుతూనే వున్నది. మీకు న్యాయం చేయడానికి యిదేసమయం ఈ సమయం జారిపోతే మళ్ళీ మీకు అవకాశం రాదు.

Sri K. Brahmananda Reddy:—I will suggest another thing. Tomorrow morning we will take up this first and then go to non-official bussness.

Sri Pillalamarri Venkateswarlu —Or the other way; he is coming near us ; tomorrow morning we will finish non-official business and then go to this.

Mr. Deputy Speaker:—That is, out of 5 hours, one hour will go for question hour.....

(శ్రీ) పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—ఇది పెద్దబిల్లు, చాలా ముఖ్యమైన అమెండుమెంట్సు వస్తాయి. మేము కూర్చుని, సంప్రదించుకొని ప్రాయవలసి వుంటుంది. ఇవివరకు ఎప్పుడూ బ్రహ్మానంద రెడ్డిగారు యిట్లా హ్యారియవ్ చెయ్య లేదు. అంతగా అవసరమైతే యింకొకరోజు అదనంగా కూర్చుందాము. ఇన్ని లక్షల రూపాయలుకు పన్ను వేసేప్పుడు కొన్ని వందలు శాసనసభ్యుల కొరకు ఖర్చు పెట్టడంలో బాధపడవలసిన అవసరం లేదు. కావాలంటే 22న కూడా కూర్చుందాము. We will sit for another day.

Mr Deputy Speaker —First we will take up this matter and next the non-official business tomorrow.

Sri Pillamarri Venkateswarlu —Even for that we are prepared provided we sit on 22nd or 23rd.

Sri K. Brahmananda Reddy :—22nd is Sunday, Sir.

(శ్రీ) పిల్లమర్రి వెంకటేశ్వర్లు —లేకపోతే ఎట్లాగా ? మనం 20-25 రోజులు కూర్చున్నాము. దీనిని ముందుగానే ఎందుకు తేలేదు ? ముందు చెబితే మేము ఏది కాదన్నాము? We are prepared for it; we will discuss thread-bare.

Sri K Brahmananda Reddy :—We will take this up in the morning and we will finish it; we will go on with non-official business in the evening.

(శ్రీ) పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— అందులో ఒక చిన్న చిక్కు వుంది. ఇప్పుడు అఫీషియల్ బిజినెస్ కనుక ఇంతమంది కూర్చున్నారు. మేము తెచ్చే వాటికి అయితే ఇంతమంది రారు. అందువల్ల యీ అఫీషియల్ బిజినెస్ సాయంత్రం తీసుకుందాము. వారి పక్షం వారినికూడ రమ్మనండి. మేము 30-35 మందిమీ ఇక్కడే వుంటాము. డేడ్ ఆఫ్ ది నైట్ అయినాసరే కూర్చుని సాకల్యంగా చర్చించితే బాగుంటుంది.

